తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
31-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 273 పేజీలు: 14 వెల: 6.50





బుధవారం అయోధ్యలో 'దీపోత్సవ్' సందర్భంగా సీతారాములు వేషంలో ఉన్న పాత్రధారులతో మాట్లాడుతున్న యుపి సిఎం ఆదిత్యనాథ్

# డి.సిఎంతో హోంమంత్రి భేటీ

>> మండలం ఏడిద గ్రామం తరహా దీపావళి టపాకాయలు పేలుడు ఘటనలు జరగకుండా మరింత అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశించినట్లు తెలిపారు. వాయు కాలుష్యం దేశవ్యాప్తంగా పెరుగుతున్న నేపథ్యంలో ఏపిలో దీపావళిలో గ్రీన్ క్రాకర్స్ వినియోగించేలా అవగాహన కల్పించాలని ఉపముఖ్యమంత్రి సమావేశంలో సూచించారని వర్గీంచారు. కేంద్ర పర్యావరణమంత్రి ప్రకటించిన దియాబాలావ్ కార్యక్రమం తరహాలో ఏపిలోనూ ప్రజలను చైతన్యపరచాలని చెప్పినట్లు హోంమంత్రి తెలిపారు. విజయనగరం జిల్లా గుర్లలో డయేరియాకు సంబంధించి తాజా పరిస్థితులపై ఉపముఖ్యమంత్రి ఆరా తీశారన్నారు. ప్రస్తుతం డయేరియాకేసులు నమోదు తగ్గిందని పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు హోంమంత్రి ఆయనకు వివరించారు. ఇటీవల రాష్ట్రంలో తిరుపతి, విశాఖ విమానాశ్రయాలలో బాంబు బెదిరింపుల నేపథ్యంలో పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం ఆదేశించినట్లు తెలిపారు. హోంమంత్రి సొంత నియోజకవర్గం పాయకరావుపేట అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి హోంమంత్రి వంగలపూడి అనిత తీసుకెళ్లారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలో లింగాపురం నుంచి కొడవటి పూడి కట్ట వరకు సుమారు 5.కి.మీ మేర నిర్మించనున్న ఆర్ అండ్ బీ రోడ్డుకు అటవీ శాఖ అనుమతులు ఇప్పించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. పాయకరావుపేటలోని వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పూర్తికి చొరవ చూపాలని డిప్యూటీ సీఎంకు వినతి పత్రం సమర్పించారు. తన నియోజకవర్గంలోని పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం సహా ముఖ్యమైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రాధాన్యతను పవన్ కళ్యాణ్‌కు వివరించి వాటి సత్వర పూర్తికి సహకరించాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

## సల్మాన్‌ఖాన్‌కు మళ్లీ బెదిరింపు కాల్స్!

**ముంబయి, అక్టోబరు 30:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు వరుస బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా గుర్తుతెలియని ఓ వ్యక్తి నుంచి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు సందేశం వచ్చింది. రూ.రెండుకోట్లు చెల్లించకపోతే నటుడిని చంపేస్తామని బెదిరించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించి గుర్తుతెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఇదిలా ఉంటే ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఇటీవల ఓ ఆగంతకుడి నుంచి సందేశం వచ్చిన విషయం తెలిసిందే. ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా, లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్దిఖీ కంటే దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని అందులో ఉంది. అనంతరం అతడు మరో సందేశం పంపించాడు. నేను కావాలని బెదిరించలేదు పొరపాటున జరిగిపోయింది. క్షమించండి అని పేర్కొన్నాడు. అయినప్పటికీ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఝార్ఖండ్ పోలీసులు సాయంతో జంషెడ్‌పూర్ చెందిన ఓ కూరగాయల వ్యాపారి ఇదంతా చేసినట్లు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ నుంచి సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపులు ఎదురయ్యాయి. ఆయన స్నేహితుడు, ఎన్సీపి నేత బాబా సిద్దిఖీ ఇటీవల దారుణ హత్యకు గురయ్యారు. దీంతో మరోసారి బిష్ణోయ్ గ్యాంగ్ పేరు తెరపైకి వచ్చింది. ఆ హత్యకు బాధ్యత వహించింది. అలాగే సల్మాన్‌ఖాన్‌కు సంబంధించిన వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ పలువురికి బెదిరింపుల సందేశాలు పంపించింది.

# సరికొత్త ఆర్థిక శక్తిగా ఏపి

>> చేలా ఈ ప్రణాళికలు రూపొందాయని వీటిని సమర్థంగా అమలు చేసేలా కార్యాచరణ చేసినట్లు సిఎం తెలిపారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా సమర్థవంతంగా తీర్చిదిద్దే క్రమంలో తమ ఆలోచనా విధానం ఉందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక విధానం, ఐటి విధానంలో తమ ప్రభుత్వ కార్యాచరణ చాలా పటిష్టంగా ఉంటుందన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంటుందన్నారు. ఇందులో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన తమ లక్ష్యంగా ఉందన్నారు. అమరావతి రాజధాని నగరాన్ని అత్యాధునికంగా రూపొందిస్తున్నామన్నారు. ఇక్కడ ఆర్థిక వనరుల వృద్ధి ఉంటుందన్నారు. ఐటి రంగంలో వినూత్న ఆలోచనా విధానాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.

**రహదారి వ్యవస్థ విస్తరణ**

ఇక రాష్ట్రంలో జాతీయ రహదారి వ్యవస్థను పూర్తి స్థాయిలో విస్తరిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం నిర్దేశించిన ప్రతి కార్యాచరణ ప్రణాళికను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏపిలో నేషనల్ హైవే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. బెంగళూరు-విజయవాడ ఎకనామిక్ కారిడార్, విజయవాడ-నాగపూర్, రేణిగుంట-నాయుడుపేట, ఔటర్ రింగ్, అమరావతిని కలిపే గుంటూరు-అనంతపురం జాతీయ రహదారి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటికి 3 నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బెంగుళూరు- కడప- విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే సమస్యలు ఉన్నాయన్నారు.


ఈ ప్రాజెక్టు 15 రోజుల్లో పర్యావరణ అనుమతులు పొందాలన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. బెంగుళూరు- కడప ఎక్స్‌ప్రెస్ వే కొన్ని సమస్యలున్నాయన్నారు. ఈ ప్రాజెక్టు 5 రోజుల్లో పర్యావరణ అనుమతులు సాధించాలన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. దాదాపు రూ.60వేల కోట్లుతో పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్టణానికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం జరుగనుందన్నారు. ఏపీ గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారనుందని తెలిపారు ఇక్కడ హార్బర్, ఎయిర్‌పోర్టుల్లో ఎగుమతులకు అవకాశాలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 129 నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. 3300 కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. రాష్ట్రంలో మొత్తం రూ.76 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నట్లు ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కేంద్రం రూ.272.42 కోట్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం వద్ద ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు.

# 'మహాయుతి' కూటమికి చెల్లు

## కాంగ్రెస్ ఇన్‌చార్జి రమేశ్ చెన్నితాల

**ముంబయి, అక్టోబరు 30:** మహారాష్ట్రలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి రమేశ్ చెన్నితాల కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఇక మహాయుతి కూటమి పనైపోయిందని జోస్యం చెప్పారు. మహావికాస్ అఘాడీలోని అన్ని పార్టీలకు కాంగ్రెస్ సమాన గౌరవం ఇచ్చిందని, అందుకే అందులో ఎలాంటి అలకలు, కొట్లాటలు లేవని ఆయన అన్నారు. తిరుగుబాటుదారులందరూ నామినేషన్లు ఉపసంహరించుకునేలా చూడాలని తమ పార్టీ నాయకుడు నసీం ఖాన్‌ను సమాజ్‌వాది పార్టీతో మాట్లాడాల్సిందిగా కోరామని, నవంబర్ 4 నాటికి సమస్య పరిష్కారమవుతుందని తాము ఆశిస్తున్నామని తెలిపారు. అయితే మహాయుతిలో శివసేన, ఎన్సీపిలకు దక్కాల్సిన సీట్లను కూడా బిజెపి లాగేసుకుందని విమర్శించారు. ఎన్నికల్లో మహాయుతి నేతలు పోటీ చేస్తున్నట్లు లేదని కేవలం బిజెపి నేతలే పోటీ చేస్తున్నట్లుందని అన్నారు. మహారాష్ట్రలో ఎంవిఎ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని రమేష్ చెన్నితాల తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమి పక్షాలు క్రమశిక్షణతో పోరాడతాయని చెప్పారు.

తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎన్నికల నామినేషన్ గడువు ముగిసినప్పటికీ, అధికార మహాయుతి కూటమి ఇంకా నాలుగు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయలేదు. మరోవైపు శివసేన, కాంగ్రెస్, ఎన్సీపి నేతృత్వంలోని మహావికాస్ అఘాడీ సైతం 11 స్థానాల్లో అధికారికంగా అభ్యర్థుల పేర్లను వెల్లడించలేదు. ఇప్పటివరకు బిజెపి 152 స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపగా అజిత్ పవార్ వర్గం నుంచి 53 మంది ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 80 మంది పేర్లను అధికారికంగా ప్రకటించాయి. దీంతో అధికార పక్షానికి సంబంధించి మొత్తంగా 284 స్థానాల్లో అభ్యర్థులు ఖరారు కాగా మిగతా నాలుగు సీట్లపై సందిగ్ధత నెలకొంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఒకే దశలో పోలింగ్ జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది.



బుధవారం మొదటి విడత సిలిండర్లకు అయ్యే ఖర్చు చెక్కును పెట్రోలియం సంస్థలకు అందజేస్తున్న సిఎం చంద్రబాబు

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్ నుంచి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ విడుదల చేసిన ప్రకటనలో చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి సూచకం అన్నారు. సిఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా దీపావళి శుభాకాంక్షలుతెలుపుతూ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది తెలుగింటి ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు ప్రభుత్వం దీపం పథకం ప్రారంభిస్తుందన్నారు. దీపావళి ప్రతి ఇంట సంతోషపు సిరులను,వెలుగులను నింపాల న్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో జగతిని జాగృతం చేసే చైతన్యదీప్తి దీపావళి అన్నారు. ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# లారెన్స్ హత్యకు బంబిహా కుట్ర!

## వెల్లడించిన పోలీసులు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30:** గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ హత్యకు మరో క్రిమినల్ ముఠా బంబిహా నాయకుడు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చింది. తన గ్యాంగ్ పలుకుబడిని పెంచుకోవడానికి బిష్ణోయ్ అడ్డం తొలగించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. బంబిహా ముఠా నాయకుడు కుశాల్ చౌద్రీ తన అనుచరుడు పవన్ షూకీన్ అలియాస్ సోనూతో కలిసి ఓ పథకం పన్నినట్లు తెలిసింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉంటున్న పవన్ ఇద్దరు షార్ప్ షూటర్లను పురమాయించి అక్టోబర్ 26న ఢిల్లీ రాణీబాగ్‌లోని ఓ వ్యాపారవేత్త ఇంటి వద్ద రెక్కీ నిర్వహించి కాల్పులు జరిపించాడు. అనంతరం అతడిని రూ.15 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశాడు. లేకపోతే మరణం తప్పదని హెచ్చరించడంతో ఆ వ్యాపారవేత్త కూడా డబ్బు ఇవ్వడానికిసిద్ధమయ్యాడు. ఈ లోపు ఇద్దరు షార్ప్ షూటర్లను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి సెమీ ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. వీరిని విచారించగా లారెన్స్‌ను చంపేందుకు ఢిల్లీ జైల్లో ఉన్న కుశాల్ చౌద్రీ ప్లాన్ చేస్తున్నట్లు తేలింది. దీనిలో భాగంగా డబ్బులు సమీకరించేందుకు ఆ వ్యాపారవేత్తను బెదిరించినట్లు గుర్తించారు. కుశాల్‌ను 2019లో థాయ్‌ల్యాండ్‌లో అరెస్టు చేసి భారత్‌కు తరలించారు. ఆ తర్వాత ఎన్ఐఎ అతడి స్థావరాలపై వరుసగా దాడులు చేసి కట్టడి చేసింది. గాయకుడు సిద్ధూమూసేవాల హత్యకు ప్రతీకారంగా లారెన్స్ చంపుతానని అతడు 2022లో సోషల్ మీడియాలో ప్రకటించాడు. గతేడాది పోలీస్‌కస్టడీలో ఉండగా ఇతడు ఆత్మహత్యకు యత్నించినట్లు వారలు వచ్చాయి. మరోవైపు లారెన్స్ కూడా కుశాల్‌ను అంతం చేయాలని చూస్తున్నాడు. ఇటీవల సబర్మతి జైల్లో అతడినిఎన్ఐఎ ప్రశ్నించగా తన హిట్‌లిస్ట్‌లో బంబిహా గ్యాంగ్ నాయకుడు ఉన్నట్లు చెప్పాడని సమాచారం. ఇటీవల మహారాష్ట్ర రాజకీయ నాయకుడు బాబా సిద్దిఖీ హత్యతో లారెన్స్ మరోసారి దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే.

# బాణాసంచా కేంద్రం దగ్ధం!

>> వెంకటేశ్వరరావు తీవ్రగాయాల పాలయ్యారు. మంత్రి కందుల దుర్గేష్, ఎంపి దగ్గుపాటి పురందేశ్వరి, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, కలెక్టర్ పి.ప్రశాంతి సంఘటనపై తీవ్ర ది గ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలానికి అంబులెన్సు రావడానికంటే ముందే పోలీస్ జీపులో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి త్వరితగతిన వైద్యం అందే విధంగా ఉండ్రాజవరం పోలీసులు చేసిన కృషి అభినందనీయం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 210483
2nd Prize Rs.7000/- 55973
3rd Prize Rs.3500/-
05451 13887 18939 22884 26305
41552 77742 81846 89377 97921
4th Prize Rs.200/-
2791 4450 5308 5856 6275
6350 7346 7744 8372 9102
5th Prize Rs.100/-
3791 4538 4843 5591 6335
6644 8648 8772 9291 9392
6th Prize Rs.50/-
0016 1543 3864 5317 7600 8740
0031 1589 4031 5474 7709 8832
0169 2121 4056 5680 7720 8854
0205 2165 4061 5771 7722 8858
0259 2210 4131 5796 7732 8883
0442 2580 4263 5993 7762 8890
0463 2744 4325 6008 7868 8999
0521 2762 4347 6265 7928 9053
0841 2937 4424 6322 7974 9233
0886 2967 4644 6466 8102 9323
1069 3195 4678 6473 8105 9449
1136 3268 4746 6674 8138 9465
1252 3323 4769 6680 8304 9486
1256 3382 4952 7008 8445 9632
1318 3411 4972 7048 8471 9815
1410 3502 5142 7063 8713
1439 3830 5312 7501 8735

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 544263
2nd Prize Rs.7000/- 22106
3rd Prize Rs.3500/-
17147 42094 42534 42860 44151
49116 55729 62251 62892 81579
4th Prize Rs.200/-
0336 1051 4366 5608 5639
5794 6510 7987 8172 8242
5th Prize Rs.100/-
0536 1091 1334 1770 2918
4607 4952 5658 6433 6922
6th Prize Rs.50/-
0037 2085 3182 4657 6546 8568
0911 2115 3285 4885 6556 8579
0995 2218 3401 5128 6952 8644
1153 2433 3501 5331 6985 8686
1211 2512 3539 5478 7007 8777
1286 2585 3628 5483 7105 8787
1346 2641 3886 5648 7205 8816
1363 2760 4073 5690 7291 8822
1444 2839 4142 5816 7300 8919
1520 2859 4306 5912 7584 9036
1606 2865 4364 5949 7686 9324
1610 2872 4428 5999 7769 9533
1637 2915 4430 6002 8087 9678
1782 2934 4494 6073 8112 9948
1822 2950 4497 6181 8196 9972
1840 3020 4512 6240 8239
1866 3081 4584 6545 8461

ABBLE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 529337
2nd Prize Rs.7000/- 01137
3rd Prize Rs.3500/-
04719 14869 15441 19564 49678
62890 68805 78375 83763 92163
4th Prize Rs.200/-
0184 1297 2519 2896 3273
3458 3588 4082 4198 4848
5th Prize Rs.100/-
0706 1914 2164 2286 2750
4787 5471 7255 9720 9929
6th Prize Rs.50/-
0023 1510 3846 5458 7336 8959
0120 1937 3933 5568 7355 9053
0414 2017 4032 5675 7584 9057
0509 2050 4076 6217 7638 9148
0594 2136 4096 6251 7688 9213
0596 2205 4295 6327 7819 9400
0617 2247 4337 6469 7852 9523
0693 2300 4610 6572 7862 9554
0839 2883 4660 6573 7918 9590
0882 3035 4689 6719 7985 9730
0958 3111 4817 6837 8209 9788
1142 3308 5008 6850 8238 9865
1153 3505 5191 6931 8333 9913
1259 3549 5219 6955 8450 9940
1324 3635 5273 6961 8598 9961
1382 3652 5371 7218 8695
1396 3710 5452 7274 8885

NALLANERAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 966295
2nd Prize Rs.7000/- 04310
3rd Prize Rs.3500/-
09537 11222 28689 35587 63203
84355 89151 89531 92754 97935
4th Prize Rs.200/-
1057 1629 1883 2290 3969
4019 4038 4809 5296 5672
5th Prize Rs.100/-
0961 1197 1551 1722 4585
4766 5576 5706 7806 9726
6th Prize Rs.50/-
0064 1587 3466 4767 6214 8291
0095 1898 3608 4787 6384 8298
0136 2102 3611 4836 6552 8323
0225 2228 3679 4947 6659 8340
0278 2289 3771 4988 6716 8367
0448 2358 3815 5025 6767 8370
0451 2394 3861 5038 6886 8552
0595 2459 3986 5197 6887 8600
0721 2523 4005 5317 6936 8852
0792 2575 4066 5422 7441 9112
0839 2667 4150 5467 7710 9213
0881 2936 4207 5515 7905 9226
0957 2982 4240 5579 8068 9228
1134 3012 4302 5692 8077 9752
1184 3024 4311 5698 8155 9936
1397 3080 4462 5717 8215
1539 3379 4480 6016 8219

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 807923
2nd Prize Rs.7000/- 53325
3rd Prize Rs.3500/-
06429 28846 34917 55454 59901
72167 73708 77551 94972 95341
4th Prize Rs.200/-
0534 0831 1081 1824 1973
2841 3034 3484 8138 9166
5th Prize Rs.100/-
[illegible]

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 339375
2nd Prize Rs.7000/- 87790
3rd Prize Rs.3500/-
12230 13272 25000 45012 47856
63639 70537 71398 91083 96520
4th Prize Rs.200/-
1276 1284 1582 2837 3727
4945 5339 7039 8518 9644
5th Prize Rs.100/-
[illegible]

KUMARAN SERIES Dr No:18
1st Prize Rs.100000/- 126221
2nd Prize Rs.7000/- 48154
3rd Prize Rs.3500/-
01510 15352 18792 31019 33772
36086 55719 68843 73824 90837
4th Prize Rs.200/-
0460 2716 2902 3778 4484
7055 8314 8707 9301 9395
5th Prize Rs.100/-
[illegible]

VISHNU SERIES Dr No:18
1st Prize Rs.100000/- 835101
2nd Prize Rs.7000/- 73981
3rd Prize Rs.3500/-
00671 03437 29765 33023 39799
51064 51830 77074 86273 86893
4th Prize Rs.200/-
0253 0917 2661 3002 3466
3529 4527 8169 8218 8614
5th Prize Rs.100/-
[illegible]

DEAR SERIES Dr No:18
[illegible]

THANGAM SERIES Dr No:18
[illegible]

SWARNALAXMI SERIES Dr No:18
[illegible]

LION SERIES Dr No:18
[illegible]

# దేశాల మధ్య ఒప్పందం

>> గ్రూప్(జెడబ్ల్యుజీ)ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ సరుకు రవాణా,ప్రయాణికుల బోగీలు,రైల్వే విద్యుదీకరణ సామాగ్రి, రైల్వే స్టేషన్‌లో ఆధునీకరణ, సొరంగాల(టన్నెలింగ్) టెక్నాలజీ, రైలు మార్గాల నిర్వహణ,మేనేజ్‌మెంట్ నిర్మాణంతో పాటు వివిధ విభాగాలలో భారతీయ రైల్వేకు సంబంధించిన అవగాహన ఒప్పందాలపై భారతీయ రైల్వే అత్యంత ప్రాధాన్యతనిస్తుందని వక్కాణించారు. స్విట్జర్లాండ్ రవాణా శాఖ ఎక్సెలెన్సీ ఫెడరల్ కౌన్సిలర్ ఆల్బర్ట్ రోస్టీ మాట్లాడుతూ స్విట్జర్లాండ్ యొక్క ఆధునాథన రైల్వే సాంకేతికత రైల్వే సాంకేతికత భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో విపులంగా వివరించారు. ఈసమావేశంలో స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృదుల్ కుమార్,ఇరు దేశాలకు చెందిన సంబంధితఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఐటి కేపిటల్‌గా విశాఖ

>> వృద్ధి చేసి దేశంలోనే అత్యంత శక్తివంతమైన నగరంగా విశాఖనుతీర్చిదిద్దాలన్నాది తమ ప్రభుత్వ అభిమతమని లోకేష్ చెప్పారు. భావితరాలకు ఎపి మరీ ముఖ్యంగా విశాఖ నగరం వెన్నుదన్నుగా నిలుస్తుందని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

## నిజ్జర్ హత్య కేసు దర్యాప్తు విషయాలను మేమే లీక్ చేశాం

### అంగీకరించిన కెనడా ఎన్ఎస్ఎ నటాలియా డ్రౌయిన్

**ఒట్టావా, అక్టోబర్ 30:** కెనడాలోని ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్‌హత్య కేసులో దర్యాప్తు విషయాలను తాము కావాలనే అమెరికాపత్రిక వాషింగ్టన్ పోస్టుకు లీక్ చేసినట్లు ఆ దేశ ఎన్ఎస్ఎ నటాలియా డ్రౌయిన్ అంగీకరించారు. పార్లమెంట్ ప్యానెల్ ముందు ఆమె వాంగ్మూలం ఇచ్చారు. ఖలిస్తానీ వేర్పాటువాది నిజ్జర్ హత్యకేసులో భారత ప్రభుత్వ అధికారుల హస్తం ఉందని ఆమె పేర్కొన్నారు. తాను ఆ సమాచారం లీక్ చేయడానికి ట్రూడో అనుమతి అవసరం లేదని వెల్లడించారు. ఈ దౌత్య వివాదంలో ఒక అమెరికన్ మీడియా కెనడా వాదనను వినిపించేలా చేస్తానన్నారని డిప్యూటీ విదేశాంగ మంత్రి డేవిడ్ మోరిసన్ తెలిపారు. తమ కమ్యూనికేషన్ వ్యూహం మొత్తాన్ని ట్రూడో ఆఫీస్ పర్యవేక్షిస్తోందని చెప్పారు. అక్టోబర్ 14కు ముందు తాను వాషింగ్టన్ పత్రికకు వెల్లడించిన సమాచారం గోప్యమైంది ఏమీ కాదని నటాలియా సదరు ప్యానల్‌కు వెల్లడించారు. భారత్‌తో సహకారానికి తాము తీసుకొన్న చర్యలు కూడా అందులో ఉన్నాయన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
అమావాస్య సా.6.17
స్వాతి రా.3.30
వర్జ్యం ఉ.6.59-8.46
దు.ఉ.8.32-9.18
2) మ.12.23-1.09
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పెండింగ్ కేసులు పరిష్కరించుకుంటారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**వృషభం :** కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా వుండును. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కర్కాటకం:** విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** రుణబాధల నుండి బయట పడతారు. సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**కన్య :** చేపట్టిన పనులలో జాప్యం జరిగినా పూర్తికాగలవు. దీర్ఘకాలిక సమస్యలు కొంత వరకు తీరుతాయి.

**తుల :** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. మీ శక్తి సామర్థ్యాలు వెలుగులోకి వస్తాయి.

**వృశ్చికం:** ఉద్యోగాలలో స్థానమార్పులు ఉంటాయి. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**ధనుస్సు:** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**కుంభం :** శత్రువులు సమస్యలు సృష్టించినా అధిగమించి ముందుకు సాగుతారు. బంధువుల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది.

**మీనం :** ప్రతి విషయంలోనూ ఆలోచించి ముందుకు సాగండి. స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 31-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
చతుర్దశి మ.3.53
చిత్త రా.12.44
వర్జ్యం :ఉ.6.43-8.31
దు.ఉ.10.04-10.50 (2) మ.2.40-3.26
శుభసమయం: ఉ.11.00-11.30
(2) సా.5.30-6.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు.

**వృషభం:** విందు, వినోదాలతో విలాసవంతంగా గడుపుతారు. తలచిన పనులు పూర్తవుతాయి.

**మిథునం:** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువగా ఉండటం శ్రేయస్కరం.

**కర్కాటకం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి.

**సింహం:** దూరపు బంధువుల నుండి శుభ ఆహ్వానాలు అందుకొంటారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. మాటల నైపుణ్యంతో వారిని ఆకట్టుకుని ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృశ్చికం:** విద్యార్థిని విద్యార్థులు సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**ధనుస్సు:** సోదరుల నుండి ఆస్తి లాభం పొందుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మకరం:** మిత్రుల సాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

epaper.vaartha.com

WWW.VAARTHA.COM

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

31-10-2024
గురువారం
సంపుటి: 30
సంచిక: 273
పేజీలు: 14
వెల: 6.50

విశాఖపట్నం

: fb.com/vaartha



## శుభాకాంక్షలు

దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా గురువారం 'వార్త' కార్యాలయానికి సెలవు. శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 2వ తేదీ శనివారం

# సరికొత్త ఆర్థిక శక్తిగా ఎపి



బుధవారం సచివాలయంలో నీతి ఆయోగ్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో సిఎం చంద్రబాబు

### ప్రపంచంలో అత్యంత సమర్థవంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు కృషి
### యేడాదికి 15 శాతం వృద్ధిరేటు లక్ష్యం
### 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం అభివృద్ధి
### నీతి ఆయోగ్ సిఇఒతో భేటీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిని ప్రపంచంలో అత్యంత సమర్థవంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు పూర్తి స్థాయిలో కార్యా చరణ చేపట్టినట్లు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. విజన్ డాక్యుమెంట్ 2047కు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో నీతి అయోగ్ సిఇఒ సుబ్రహ్మణ్యం సమావేశమై చర్చించారు. అమరావతిలోని సచివా లయంలో జరిగిన ఈ భేటీలో నీతి ఆయోగ్‌కు సంబంధించిన సలహాదారు డైరెక్టర్లతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుతీరుపై ఈ సమా వేశంలో ప్రధానంగా చర్చించారు. ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగే స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ప్రణాళిక రూపొందించనట్లు సిఎం చంద్రబాబు వివరించారు.

2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎపి అభివృద్దే లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర జిల్లా నియోజకవర్గాల స్థాయిలో రూపొందిం చినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. వ్యవసాయం ఆక్వా తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు సిఎం నీతిఆయోగ్ సిఇఒకు వివరించారు పేదరిక నిర్మూలను ఈజ్ ఆఫ్ లివింగ్ సామాజిక మౌలిక సదుపాయల అభివృద్ధి డెమోగ్రాఫిక్ మేనేజిమెంట్ డేటా సెంటర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి గ్రోత్ ఇంజిన్లతో వృద్ధిరేటు సాధిం >>2



దీపావళి సందర్భంగా అయోధ్య లోని సరయు నదీ తీరంలో 28 లక్షల దీపాలు వెలిగించిన దృశ్యం

**అంగరంగ వైభవంగా అయోధ్యలో దీపోత్సవం** 5లో

## దీపావళి భద్రతపై డి.సిఎంతో హోంమంత్రి భేటీ

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తో హోంమంత్రి వంగలపూడి అనిత సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించి డిప్యూటీ సిఎం కార్యాలయంలో ఓ సమాచార పత్రాన్ని విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని శాంతిభద్రతలు దీపావళి ముందస్తు భద్రతా ఏర్పాట్లపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ ఎక్కడ ప్రమాదం జరిగినా అప్రమత్తంగా ఉండేలా 185 అగ్నిమాపక స్టేషన్లను ఏర్పాటు చేయడమే కాకుండా సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు వెల్లడించారు. 100 లేదా 101 నంబర్లకు ఫోన్‌లు చేసి టపాకాయల అక్రమ తయారీపై పోలీస్ ఫైర్ వ్యవస్థలకు ఫిర్యాదు చేసే సౌకర్యం కల్పించనట్లు పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట >>2

## ఐటి కేపిటల్‌గా విశాఖ

### ఎపి అభివృద్ధికి అసాధారణ అవకాశాలు: అమెరికాలో మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం (అల్లిపురం,) అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ విస్తృత అభివృద్ధికి అసాధారణమైన అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి లోకేష్ ప్రముఖ ఐటీ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు ఈనేపథ్యంలో ఆయన ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న మెరుగైన అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్ట డానికి అడుగులు ముందుకు వేయాలని కోరారు. అనంతరం ఆయన ఈసందర్భంగా అమెరికాలోని వివిధ పారిశ్రామిక దిగ్గజాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈనేపథ్యంలో అభివృద్ధి వికేంద్రీకరణద్వారా ఆంధ్ర ప్రదేశ్‌ను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లా లని లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. 2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అవసర మైన ప్రణాళికతో ముందుకు వచ్చామని చెప్పారు. ఇందులో భాగంగానే అనంతపురంలో కియా కార్ల కంపెనీ ఏర్పాటు అయిందని అలాగే చిత్తూరులో టిసిఎల్, విశాఖ నగరంలో మరిన్ని ఐటి కంపెనీలను తీసుకు రాగలిగామని లోకేష్ వెల్లడించారు. దేశంలోని బెంగళూరు గోవా తదితర ప్రముఖ నగరాలు సైతం విశాఖ నగరం ముందు అవి చిన్నగానే కనిపిస్తాయని అన్నారు.

ఇక్కడ మానవ వనరులను సక్రమంగా వినియో గించుకుంటే విశాఖ నగరం ఐటీ కా ్యపిటల్‌గా త్వరలోనే రూపాంతరం చెందుతుందని అన్నారు. ఎపిలో, మరీ ముఖ్యంగా విశాఖ నగరంలో అధిక సంఖ్యలో ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయని ఆయా కళాశాలలనుంచి ప్రతిఏడాది పెద్ద సంఖ్యలో నైపుణ్యాతతో కూడిన యువత బయటకు వస్తోందని వీరికి ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు కల్పించడం ద్వారా ఐటీతోపాటు మరిన్ని పరిశ్రమలను ఇక్కడ తీసుకువచ్చే ్ందుకు అవకాశాలు ఉన్నాయని లోకేష్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా 300బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు సిద్ధంగా ఉన్నారని, మన రాష్ట్ర ్ంలో 100బిలియన్ డాలర్లతో ఏ.ఐ రంగాన్ని అభివృద్ధి చేస్తామని అంతేకాకుండా ఏఐ పాలిటిక్ ్ఎ ఏ.ఐఎంటర్రై ్టన్మెంట్ వంటి అనేక రంగాలను మన రాష్ట్రంలో అభి >>2

# నేటినుంచి ఉచిత సిలిండర్లు

### అమలులోకి 'సూపర్ సిక్స్' పథకం, రూ. 2684 కోట్లు మంజూరు

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. ఇందుకు సంబంధించి గ్యాస్ సిలెండర్ల బుకింగ్ ప్రారంభమైంది.దీపం-2 పథకానికి రాష్ట్ర ప్రభుత్వం నిదులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా ఇచ్చిన యేడాదికి 3గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సిఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యాస్ సరఫరా చేసే పెట్రోలియం సంస్థలకు అందజేశారు. బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో హిందూస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థలప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని పౌరసంబంధాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి అందించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అయ్యే రూ.2684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ప్రభుత్వం పెట్రోలియం సంస్థలకు చెక్కు అందజేసింది. రూ.2684 కోట్ల మంజూరుకు అంగీకారం తెలుపుతూ మొదటి సిలిండర్‌కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లు పెట్రోలియం సంస్థలకు అందించింది. దీపం2 భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు అందించనుంది. యేడాదికి మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కిందగ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్దిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్దిదారులు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమకానుంది. కేంద్రం ఇచ్చే రూ.25ల రాయితీ పోను మిగిలిన రూ.876 లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం అమలుకు ప్రతియేటా రూ.2684 కోట్లు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడనుంది. భారం ఎంతైన చేసిన ప్రాధాన్యతా క్రమంలో అమలు తాము ప్రకటించిన పథకాలన్నింటి అందుబాటులోకి తేస్తామని సీఎం చంద్రబబు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్దిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్దిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్దిదారు మంగతాయారు, సివిల్‌సప్లై శాఖ అధికారులు పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైల్వే సాంకేతికతపై భారత్-స్విస్ దేశాల మధ్య ఒప్పందం

**గుంతకలు రైల్వే,అక్టోబరు 30,ప్రభాతవార్త:** ప్రపంచంలో దినదినాభివృద్ధి చెందుతున్న అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశం, స్విట్జర్లాండ్ దేశాలు పరస్పరం సహకరించుకుంటూ పెంపొందించుకునేందుకు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, స్విట జ్లర్లాండ్ రవాణా శాఖ ఎక్సెలెన్సీ ఫెడరల్ కౌన్సిలర్ ఆల్బర్ట్ రోస్టీలు ఇరుదేశాల మధ్య సుహృద్భావ వాతావరణంలో జరిగిన సమావేశంలో యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం సహకరించుకుంటూ సూత్రప్రాయంగా అంగీకరించి పెంపొందించడానికి జరిగిన అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇందులో భాగంగా ఉభయదేశాల రైల్వే ప్రతినిధుల మధ్య తమ సంపూర్ణ సహకారాలను సులభతరం చేయడానికి జాయింట్ వర్కింగ్ >>2

## టిటిడి చైర్మన్‌గా బిఆర్ నాయుడు

### 24 మంది సభ్యులతో కొత్త బోర్డు



బిఆర్ నాయుడు

**విజయవాడ, అక్టోబరు30, ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి నూతన చైర్మన్‌గా బిఆర్ నాయుడు నియమితులయ్యారు. 24 మంది సభ్యులతో టిటిడి బోర్డు ఏర్పాటు కానుంది.ఆ మేరకు టిటిడి అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది.బోర్డు సభ్యులుగా జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మడకశిర ఎంఎల్‌ఎ ఎంఎస్‌రాజు, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి,జాస్తి పూర్ణ సాంబశివరావు, నన్నూరి నర్సిరెడ్డి(తెలంగాణ), శ్రీసదాశివరావు నన్నపనేని, కృష్ణమూర్తి (తమిళనాడు), కోటేశ్వరరావు, మల్లెల రాజ శేఖర్‌గౌడ్, జంగా కృష్ణమూర్తి, దర్శన్ ఆర్‌ఎస్ (కర్ణాటక), జస్టిస్ హెచ్‌ఎల్ దత్( కర్ణాటక), శాంతారామ్,పి.రామ్మూర్తి(తమిళనాడు), జానకీదేవి తమ్మిశెట్టి, బూంగునూరు మహేందర్ రెడ్డి (తెలంగాణ), అనుగోలు రంగశ్రీ (తెలంగాణ), బూరగాపు ఆనందసాయి (తెలంగాణా), సుచిత్ర ఎల్ల(తెలంగాణ), నరేశ్‌కుమార్(కర్ణాటక),డాక్టర్ అదిత్ దేశాయ్ (గుజరాత్), సౌరబ్ హెచ్ బోరా(మహారాష్ట్ర) నిమమితులయ్యారు. టిటిడి సభ్యుల్లో అయిదు గురు తెలంగాణ నుంచిఉన్నారు. కర్ణాటక, తమిళ నాడునుంచి ఇద్దరు చొప్పున,గుజరాత్, మహా రాష్ట్రలనుంచి సభ్యులున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరికి సభ్యత్వం లభించింది.

## జెత్వాని కేసు: సిఐడి విచారణ

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబయు నటి జెత్వానీ కేసులో సిఐడి అధికారుల విచారణ ప్రారంభించారు.ఈ కేసుకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇబ్రహీంపట్నం పోలీసుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తు నివేదిక,చార్జిషీటుకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.ఇందుకు సంబంధించి విచారణ అంశాలను వారు లిఖిత పూర్వకంగా తీసుకున్నారు.దీంతో పాటు జెత్వానీ ఆమె తల్లిదండ్రుల నుంచి వాంగ్మూలం సేకరించారు. ఈ కేసులో ఇప్పటికే వైసిపి నేత కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. మరోవైపు వైసిపితో అంటకాగి అక్రమ కేసులు బనాయించారనే ఆరోపణలపై ఇప్పటికే ఐపిఎస్ అధికారులు కాంతిరాణా టాటా, విశాల్ గున్నీ, పిఎస్‌ఆర్ ఆంజనేయులతో పాటు మరికొందరిపై కేసులు నమోదయ్యాయి. వారిని రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

## జనవరి 5న గ్రూప్-2 మెయిన్స్

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిపిఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది జనవరి 5న 13 ఉమ్మడి జిల్లాల్లో ఈ పరీక్ష రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు ఎపిపిఎస్సీ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఒక లక్షమంది వరకు ఈ పరీక్ష రాసే అవకాశం ఉంది. డిఎస్సీ,ఎస్ఎస్‌సీ, ఇంటర్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్ష తేదిని ఖరారు చేసినట్లు అధికారులు ఓ ప్రకటనలో వివరించారు.

# బుడమేరు వరదకు పరిష్కారం

### వాహనదారుల బీమా చెల్లింపు రెండు వారాలలో పూర్తి
### చేపట్టిన సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష చేసిన సిఎం చంద్రబాబు
### ఇంకా పెండింగ్‌లో 200 దరఖాస్తులు

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరానికి భవిష్యత్తులో బుడమేరు వరద రాకుండా శాశ్వత పరిష్కార దిశలో చర్యలు తీసుకుంటామని సిఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు.బుడమేరు వరదల్లో దెబ్బతిన్న వాహనదారులకు బీమా చెల్లింపులకు సంబంధించి పెండింగులో ఉన్న దకఖాస్తులను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని బీమా సంస్థల ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల వచ్చిన వరదలకు సంబంధించి చేపట్టిన సహాయక చర్యలు, బాధితులకు పంపిణీ చేసిన పరిహారంపై అధికారులతో సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లుతో కుడా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆ జిల్లాల పరిస్థితిని తెలుసుకున్నారు.ముందుగా అధికారులు ప్రభుత్వం సహాయంపై సిఎంకి వివరించారు. మొత్తం 4,21,698 మందికి రూ.625 కోట్లు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. కేవలం 70 మందికి మాత్రమే ఇంకా పరిహారం అందలేదన్నారు.అదికూడా వారిఖాతాలు యాక్టివ్‌గా లేకపోవడం వల్లనే సమస్య వచ్చిందన్నారు. మరో 200 దరఖాస్తుల ఇప్పటికీ పరిశీలనలో ఉన్నాయని వాటిలో అర్హులకు ప్రభుత్వం సాయం అందిస్తామని సిఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడు లేని విధంగా వరద బాధితులకు ప్రభుత్వం సాయం చేసిందన్నారు. గతంలో ఇంత మొత్తంలో సాయం చేసిన సందర్భం లేదన్నారు. చివరి బాధితుడి వరకు ప్రభుత్వం సాయం చేరుతుంది.

ఎన్టీఆర్ జిల్లాలో వరదలకు నష్టపోయిన వాహన దారులకు బీమా చెల్లింపు దరఖాస్తుల్లో ఇంకా 262 పెండింగులో ఉండటంపై సిఎం అసంతృప్తి వ్యక్తం చేసారు.గతంలో విశాఖలో హుదూద్ తుఫాన్ వచ్చిన సమయంలో కేవలం నెల రోజుల్లోపే బాధితులకు బీమా సొమ్మును అందించామన్నారు. ఆ తరహాలో ఇప్పుడు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. భవిష్యత్తులో భవిష్యత్తులో బెజవాడకు వరద ప్రమాదం లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.దీనికి సంబంధించి డిపిఆర్ రూపొందించాలన్నారు. కాలవగట్లకు, కరకట్టలకు గండ్లు పడకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలన్నారు. దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులకు సంబంధించి కేంద్రం నుంచి నిధులు గ్రాంటు రూపంలో వస్తాయన్నారు.

**అణు పరీక్షలకు ఉత్తర కొరియా సన్నాహాలు** 5లో



సంఘటన జరిగిన సాయి ఫైర్ వర్క్స్ ప్రాంతం

## పిడుగుపాటుకు బాణాసంచా కేంద్రం దగ్ధం!

### ఇద్దరు మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఆకస్మిక వాన, అదిరిపడే పిడుగులు, చూస్తుండగానే పెద్ద శబ్దంతో పిడుగుపాటు, దట్టమైన పొగలు, మహిళల ఆర్తనాదాలు ఏం జరిగిందో తెలుసుకునే లోపే ఇద్దరు మహిళలు మృత్యువాత పడా ్డరు. కాలిన గాయాలతో పరుగులు పెడుతూ రోడ ్లపైకి కొందరు, వరిచేల వెంబడి మరి కొందరు పరుగులు పెడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం పసలపూడి రెవెన్యూ గ్రామ పరిధిలో సూర్యారావుపాలెం గ్రామ శివారులో వరిచేల మధ్యలో సాయి ఫైర్ వర్క్స బాణా సంచా తయారీ కేంద్రం ఉంది.

బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో ఉరుములు, పిడుగులతో భారీ వర్షం కురిసింది. హఠాత్తుగా ఒక పిడుగు బాణాసంచా తయారీ కేంద్రం వద్ద ఉన్న కొబ్బరి చెట్టుపై పడింది. కొబ్బరి చెట్టుపై చెలరేగిన మంటలు రెప్పపాటు కాలంలో బాణాసంచా తయారీ కేంద్రానికి వ్యాప్తి చెంది, మంటలు చుట్టుముట్టడంతో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. తయారీ కేంద్రంలో పనిచేస్తున్న వ్యక్తులు దట్టమైన పొగ, మంటలలో చిక్కుకుని ఆహాకారాలతో పరుగులు పెట్టారు. కొందరు మంటల్లో చిక్కుకు పోయారు. వారిలో ఇద్దరు మహిళలు సజీవ దహనం కాబడి మృత్యువాత పడగా, నలుగురు మహిళలు, ఒక వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యారు.మృతి చెందిన వారిలో సాయి ఫైర్ వర్క్స యజ మాని భార్య శ్రీవల్లి (35), మరో మహిళ గుమ్మడి సునీత (38) ఉన్నారు. కడిమి కుమారి, చుక్కా పెద్దింట్లు, మందలంక కమలరత్న, శీలం లక్ష్మి అనే నలుగురు మహిళలకు, విప ్వర్తి >>2

31-10Pg6exHMNWJQE.qxd:31-10Pg6exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1



# రైతన్న సమస్యల పరిష్కారం కోసం పోరాటంచేస్తా

- అధైర్య పడకండి.. తోడుగా నేనున్నా
- మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే
- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**పులివెందుల, అక్టోబరు 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతన్నల సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటాలు చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రజల వెంటే తాను ఉంటానని, ఏ కార్యకర్త కూడా అధైర్యపడవద్దని, మీకు నేను తోడుగా ఉంటానని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు బుధవారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి నాయకులు, కార్యకర్తలతో బిజీబిజీగా గడిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు పులివెందుల నియోజకవర్గం నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. ఉదయం నుండి రాత్రి వరకు తన కోసం వచ్చిన కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ అధైర్య పడకండి.. నీకు నేను తోడుగా ఉంటానని, రైతన్నలకు మేలు చేయకపోతే పోరాటం చేస్తానని, అభిప్రాయ భేదాలు ఉంటే నాతో చెప్పాలని జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్‌సీపీ నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా ఉల్లి రైతులు వైఎస్ జగన్‌ను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గత పది రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఉల్లిపంట దెబ్బతిందని, దీనివల్ల తీవ్ర నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేయలేదని రైతులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ రైతులకు న్యాయం జరగకపోతే పోరాటంచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్‌సీపీ నాయకులు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అంతర్గత వైషమ్యాల వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఎప్పుడైనా మీ సమస్యలు నాకు చెప్పుకోవచ్చని, ఎప్పటికీ అందుబాటులో ఉంటానని నాయకులకు స్పష్టత ఇచ్చారు. ఈ మధ్య నూతనంగా వివాహం చేసుకున్న దంపతులను ఆశీర్వదించి, ఈ మధ్య కాలంలో మృతిచెందిన కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, మనోహర్‌రెడ్డి, జిల్లాలోని వైఎస్ఆర్‌సీపీ నాయకులుపాల్గొన్నారు.



## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, అక్టోబరు 30 ప్రభాతవార్త:** గురజాల నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యుడు యరపతి నేని శ్రీనివాసరావు దీపావళి పండుగ శుభా కాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లా డుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ జరుపుకుంటార న్నారు. రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో స్థిరపడిన, నివసిస్తున్న తెలుగు వారంతా సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుడుని వేడుకుంటున్నట్లు చెప్పారు. భక్తి ప్రపత్తులతో పండుగ జరుపుకోవాలని కోరారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్త వహించాలన్నారు. ప్రజలందరి జీవితాల్లో చీకట్లు తొలగివెలుగులు ప్రసరించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

## కార్తీక మాసం స్వామి అమ్మవార్ల నిత్య లక్షార్చన : ఇఒ చంద్రశేఖర్ ఆజాద్


**శ్రీకాళహస్తి,అక్టోబర్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరునికి కార్తీక మాసంలో నిత్యలక్షార్చన నిర్వహించుటకు ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ సూచనల మేరకు అమలు చేస్తున్నట్లు ఆలయ ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ బుధవారం తెలిపారు.ప్రస్తుతం కార్తీక మాసంలో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలతో పాటు నిత్యలక్షార్చన స్వామి అమ్మవార్ల గర్భాలయంలో నిర్వహించబడుతుందని వివరించారు.ఈ కార్యక్రమాలకు నిర్వహించుటకు ప్రత్యేకంగా 25 మంది రుత్వికులను నియమించినట్లు వివరించారు. వేద మంత్రానికి ఉన్న పవర్‌తో అన్ని కార్యక్రమాలు సజావుగా జరుగుతాయని ఇఒ ఆజాద్ వివరించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రుత్వికులకు సకల సదుపాయాలు కల్పించుటకు ఉత్తర్వులు జారి చేసినట్లు వివరించారు. రుత్వికులు ఉండటానికి బస సదుపాయం భరద్వాజతీర్థంలో నిర్మించిన గంగాసదన్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.క్రతువును హాజరు పట్టికలో నమోదు చేసి ప్రతి రోజూ ప్రధానార్చకులు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సేవలను నిర్వహించుటకు ప్రత్యేక దిట్టంను కేటాయించారు. ప సుపు,కుంకుమ, బిల్వం,టెంకాయలు, కర్పూరం, రుత్వికులుకు దీక్షా వస్త్రాలు ఒక్కొక్కరికి రెండేసి చొప్పున,దర్బా చాపలు వాటితో పాటు సకల సదుపాయాలు కల్పించాలని ఇఒ ఆదేశించినట్లు వివరించారు.ఇంజనీరింగ్ విభాగం నిత్య లక్షార్చనకు వచ్చే ప్రత్యేక బస సదుపాయాలతో పాటు భోజన వసతిని కల్పిస్తున్నట్లు ఇఒ ఆజాద్ వివరించారు.పూజలను సమయపాలనతో నిర్వహించాలని ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయం ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.తాను బాధ్యతలు చేపట్టిన తరువాత నిర్వహించిన దసరా ఉత్సవాల్లో పార్వేట ఉత్సవంలో ప్రత్యేకత కల్పించామన్నారు. యువ కళాకారులు సుమారు 150 మందితో గ్రామోత్సవం నిర్వ హించామన్నారు.ఈ ఏడాది కార్తీక మాసం సందర్భంగా మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసినట్లు వివరించారు.అంతేకాక సంప్రదాయ కార్యక్రమాలను నిత్యం నిర్వహించుటకు ఏర్పాట్లు చేసామన్నారు.

## లారీ ఢీకొని గుర్తు తెలియని ఇద్దరు మృతి

### పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన డ్రైవర్

**గుడివాడ, 30 ప్రభాతవార్త:** విజయవాడ-మచిలీపట్నం 14వ జాతీయ రహదారిపై లారీ ఢీకొని గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన ఇది. సేకరించిన వివరాలు ప్రకారం విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తుల్ని లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవరు పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. పామర్రు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నన్నారు.

## బంటుపల్లి యునైటెడ్ బ్రూవరీస్‌లో సిఐడి తనిఖీలు




**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా) అక్టోబర్ 30ప్రభాతవార్త** ఏపీలో మద్యం తయారీ కేంద్రాల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపద్యంలో బుధవారం శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం మండలం బంటుపల్లి యునైటెడ్ బ్రేవరీస్‌లో ఏపీ సీఐడీ తనిఖీలు చేప్టింది. సీఐడీ బృందం యుబీ పరిశ్రమలో సోదాలు నిర్వహించింది. 2019-24 ఐదేళ్ల కాలంలో మద్యం అమ్మకాల్లో అవకతవకలపై సీఐడీ అధికారులు ఆరా తీశారు. పరిశ్రమలో ఎంత మద్యం తయారు చేశారు..

ఎంత విక్రయించారు అనే వివరాలు సేకరించి అందుకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉన్నాయా లేవా అని సీఐడీ అధికారులు పరిశీలించారు. వైసీపీ ప్రభుత్వ మద్యం పాలసీలో అక్రమాలు జరిగాయని ఆరోపణల నేపద్యంలో ఈ తనిఖీలు చేపడుతున్నట్లు సమాచారాం. పరిశ్రమలో సీఐడీ సోదాలు జరగడం చర్చనీయాంశంగా మారింది.

## జాతీయ టెన్నిస్ స్కూల్ గేమ్స్‌లో బంగారుపతకం



జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపికైన తాటిపర్తి సోదరీమణులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో క్రీడాకారులు,కళాకారులకు కొదవ లేదు. ఇక్కడి క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అర్హత సాధిస్తున్నారు.ఈ నేపథ్యంలో జాతీయ టెన్నిస్ స్కూల్‌గేమ్స్‌లో తమ ప్రతిభను చూపి జాతీయ స్థాయికి ఎంపికైంది. రాష్ట్రంలో బంగారు పతకం సాధించి తమ గ్రామం పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలం ఏంపేడు గ్రామానికి చెందిన తాటిపర్తి హిమజారెడ్డి తాటిపర్తి తన్విశ్రీలు జాతీయపోటీలకు ఎంపికయ్యారు.ఇటీవల కాకినాడలోని బీఎస్‌పి కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న ఇద్దరిలో హిమాజారెడ్డి అండర్ 19 పోటీల్లో బంగారుపతకం సాధించారు. తన్విశ్రీ అండర్ 17 పోటీల్లో కాంస్య పతకం సాధించారు. ఇద్దరు జాతీయ టెన్నిస్ గేమ్స్ పోటీలలో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎంపికయ్యారు. డిసెంబర్ 9న జార్ఖండ్‌లో జరిగే పోటీలకు హాజరు కానున్నారు.వీరిద్దరు కోచ్ పిజి రాజు వద్ద కోచింగ్ తీసుకుంటున్నారు.తమ నియోజకవర్గానికి చెందిన చిన్నారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి,ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డిలు అభినందించారు.

## 2024 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల పోస్టర్‌ఆవిష్కరణ

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ విజ్ఞాన మండలి మరియు సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కౌశల్ 2024 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల పోస్టర్ ను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వి విజయరామరాజు ఆవిష్కరించారు. ప్రభుత్వం పాఠశాలలో చదివే 8,9,10 విద్యార్థులకు క్విజ్, పోస్టర్ మరియు రీల్స్ విభాగాల్లో పాఠశాల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతిపాఠశాల నుంచి క్విజ్‌కు తరగతికి ముగ్గురు చొప్పున 9 మంది విద్యార్థులు పోస్టరు రీల్స్‌కు తరగతికి ఇద్దరుచొప్పున ఆరుగురు విద్యార్థులు మొత్తం ఒక్కొక్క పాఠశాల నుంచి 15 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనుటకుఅవకాశం కలదు. పాల్గొను విద్యార్థులు నవంబర్ 15వ తేదీలోగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బివిఎంఎపి.ఓఆర్‌జి ద్వారా ఆన్లైన్లోనమోదు చేసుకొనవలెను. పాఠశాల స్థాయి పరీక్ష ఆన్లైన్ ద్వారా నవంబర్ 20,21,22 తేదీల్లోనూ జిల్లా స్థాయి పరీక్ష ఆన్లైన్ ద్వారా డిసెంబర్ 6వ తేదీన, రాష్ట్రస్థాయి పరీక్ష డిసెంబర్ 30వ తేదీన నిర్వహించబడుతుంది. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు 1500 ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు 1000 రూపాయలు చొప్పు అదే విధంగా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు 5000 ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు 3000. తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు 2000 చొప్పున నగదు బహుమతి, ప్రశంసా పత్రం జ్ఞాపిక అందజేయబడును. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భారతీయ విజ్ఞాన మండలి ప్రతినిధులు సుమంత్ వెంకటేశ్వరరావు, పద్మావజి, విజయరత్నబాబు, అరుణ పాల్గొన్నారు.

## ఢిల్లీలో నూతన ఎపి భవన్ నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఢిల్లీలో నూతన ఆంధ్రప్రదేశ్ భవన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.రీ డెవలప్‌మెంట్ ఆఫ్ ఏపీ భవన్ పేరుతో 11.53 ఎకరాల్లో నిర్మాణం కోసం డిజైన్లకు టెండర్లను ఆహ్వానించింది. ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని నోటిఫికేషన్ జారీ చేసింది. సాయంత్రంలోపు కాంట్రాక్టర్లు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అందులో పేర్కొంది. నవంబర్ 28 లోపు ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత దిల్లీలోని ఏపీ భవన్‌ను విభజించారు. ఎన్నికలకు ముందు రాష్ట్రాల అధికారులు చర్చించి భవన్ విభజనను ఖరారు చేశారు. 2 రాష్ట్రాల అధికారుల ప్రతిపాదనకు కేంద్రం హోం శాఖ ఆమోదం తెలిపింది. భవనాలను తెలుగు రాష్ట్రాలు కలిసి వినియోగించుకుంటున్నాయి.

## పోలవరం బాధితులకు న్యాయం చేయాలి:

### సిపిఐ నేత రామకృష్ణ

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కరవు జిల్లాకు నీరు అందించే హంద్రీనీవాపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగ వ్యవహరిస్తున్నాయని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఆ మేరకు సీపీఐ రాష్ట్ర సమితి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.. నవంబర్‌లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టులకు ఒక్కొక్కదానికి రూ.2 వేల కోట్లు కేటాయించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. రాష్ట్రానికి ప్రయోజనాలు చేకూర్చే పోలవరం ఎత్తు కుదించడానికి కేంద్రం ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ప్యాకేజీ డబ్బులు ఎగ్గొట్టడానికి కేంద్రం ఈ చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

పోలవరం ప్రాజెక్టు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆలాగే పోలవరం బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

త్వరలో పోలవరం ప్రాజెక్టు అంశంపై విజయవాడలో సమావేశం కానున్నట్లు తెలిపారు.

## క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా త్వరలో సమగ్ర క్రీడా విధానం

### ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి ఆశయాలు, ఆకాంక్షలను అనుగుణంగా రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే సమగ్ర క్రీడా విధానాన్ని తేనున్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిన రవి నాయుడు వెల్లడించారు. శాప్ ఛైర్మన్ రవి నాయుడు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. క్రీడా ప్రతిభను ప్రోత్సహించి అత్యుత్తమ శిక్షణ అందించి రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా




కార్యాచరణతో క్రీడా విధానం రూప కల్పనకు కసరుత్త చేస్తు న్నట్లు తెలి పారు. గత అయి దేళ్లలో రాష్ట్రం లో క్రీడా వ్యవస్థను సర్వ నాశనం చేశారని క్రీడారంగాన్ని 20 ఏళ్ల వెనక్కు తీసు కెళ్లారన్నారు. దాదాపు రూ.119 కోట్లతో ఆడుదాం ఆంధ్రా, అంటూ క్రీడలను రాజకీయ ప్రయో జనాల కోసం ఉపయోగించుకున్నారని విమ ర్శించారు. ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయే బయటపడతామని నిర్దిష్టప్రణాళికతో అక్రమాలను వెలికితీసి చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒలింపిక్స్‌లో మెడల్స్ ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తేవొచ్చని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి పరిశ్రమలు పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, క్రీడల ద్వారా ఉన్నతస్థానాలకు వెళ్లినవారు కూడా కలిసి రావాలని పిలుపు నిచ్చారు. అదే విధంగా ఫేక్ సర్టిఫికేట్లను సహించేంది లేదని అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని డిజిటల్ సర్టిఫికేషన్ పైనా చర్చలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

## ఈ దీపావళి రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకం:మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం. అక్టోబర్ 30. ప్రబాతవార్త.** ప్రజలందరికి ఈ దీపావళి పండుగ ఎంతో ప్రత్యేకమైనదని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుపంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

ఐదేళ్ల అవినీతి, అరాచక పాలనతో ఏర్పడిన చీకట్లను తొలగించి నవ్యాంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి వెలుగులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రజలందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో తిరిగి ప్రారంభమైన అభివృద్ధి పనులతో రాష్ట్రానికి వస్తున్న నూతన ప్రాజెక్టులతో సమగ్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో ఐదేళ్ల తర్వాత రాష్ట్రంలో నిజమైన పండుగ వాతావరణం ఏర్పడిందన్నారు.

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తు న్నారన్నారు. ప్రతి పేద వాడి ఇంటా పండుగ జరగాలనే తలంపుతో ఈ దీపావళి పండుగ కానుకగా ధీపం పధకాన్ని శ్రీకాకుళం జిల్లా నుంచి ప్రారంభించడం ఎ

ంతో సంతోషంగా ఉందన్నారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో శుభం కలుగచేయాలని ఆకాంక్షిస్తూ తెలుగు

ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలను మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# తిరుమల సమాచారం

## నేడు దీపావళి ఆస్థానం - ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగ వైకుంఠం తిరుమల కొండపై దేవదేవుడు వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం సాయంత్రం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. సాధారణంగా దీపావళి అందరికీ పవిత్రమైన పండుగ. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నేడు ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. నేటి సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం ఓడు(మట్టి కుండలతో తయారైన వాటిల్లో)దీపాలను వెలిగిస్తారు. ఆలయం ఆవరణలో, పరిసరాల్లో నేతిదీపాలు వెలిగించి స్వామివారిని ఆనందింపజేస్తారు. ఆర్జితసేవలు రద్దయ్యాయి.

## హామీలు నెరవేర్చే శక్తిని ఇవ్వమని వేడుకున్నా

### - తెలంగాణ సిఎం సతీమణి గీత



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణాప్రజలకు మంచిజరగాలని, సిఎం రేవంత్‌రెడ్డి హామీలన్నీ నెరవేర్చే శక్తిని ఇవ్వమని వేడుకున్నానని సిఎం సతీమణి గీత తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబసభ్యులతో,మనవడితో కలసి బుధవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్న ఆమె విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బంగారు మహిళలు - తిరుమలలో సికింద్రాబాద్ వాసుల ఆకర్షణ



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి బంగారుదేవుడుగా ఖ్యాతి చెందాడు. ఆ స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన తల్లీకుమార్తె ఒంటినిండా బంగారు ఆభరణాలు ధరించి తిరుమలకు రావడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులు వీరిని తదేకంగా చూసి ఆశ్చర్యం చెందారు. సికింద్రాబాద్ రామ్‌నగర్‌కు చెందిన జోగిని తల్లి కుమార్తెలు జ్ఞానాంబ,అభితారెడ్డి బుధవారం ఉదయం తిరుమలకు వచ్చారు. వీరిరువురూ ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆనంతరం ఆలయం వెలుపలకు రావడంతో ఒక్కొక్కరు ఒంటిపై 7కిలోల బంగారు ఆభరణాలు వేసుకుని స్వామివారిని దర్శించుకోవడం ప్రత్యేకంగా నిలిచారు. బంగారు మహిళలు బుధవారం ఉదయం తిరుమలలో ప్రత్యేక ఆకర్షణగా మారారు.

## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని సినీనటి ప్రేమ, యాంకర్ ప్రదీప్ సంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం వీరు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో ఓ మోస్తరు వర్షం



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో బుధవారం సాయంత్రం తిరుమలలోమోస్తరగూ వర్షం కురిసింది.. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీయడంతో మధ్యాహ్నం నుండి చిరుజల్లులతో మొదలైన వర్షం సాయంత్రం అర్థగంట మోస్తరుగాకురిసింది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షం నీటికి ఆలయం పరిసరాలు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను,ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది.చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

## బెయిల్ రద్దవుతుందని సంతకం చేసినప్పుడు తెలియదా?:

### మాజీ సిఎం జగన్‌ను ప్రశ్నించిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల



**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ బెయిల్ రద్దుకు కుట్రగా తాను వ్యాఖ్యానిస్తున్నానని ఆ పార్టీ నేతలు పేర్కొనడం ఈ శతాబ్దపు పెద్దజోక్ అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.ఆస్తులకు సంబంధించి మాజీ సీఎం జగన్‌తో ఆమెకు వివాదస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు.దీనికి బదులుగా వైకాంగ్రెస్ పార్టీ నేతలు షర్మిలపై ఆరోపణలు చేస్తున్నారు.జగన్, షర్మిల కన్నతల్లి విజయమ్మపై బహిరంగ లేఖ రాసారు.తన బిడ్డల విషయంలో ఎవ్వరు రెచ్చగొట్టవద్దన్నారు.ఈ క్రమంలో షర్మిల మరోసారి స్పందించారు. ఈడీ అటాచ్ చేసింది షేర్లు కాదు. రూ.32 కోట్ల విలువైన కంపెనీ స్థిరాస్తి. షేర్ల బదలాయింపుపై ఎలాంటి ఆంక్షలు, అభ్యంతరాలు లేవు, స్టేటస్‌కో ఉన్నది షేర్లపై కాదు. గతంలోనూ ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. వాటికి స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్ ,బదిలీలు మాత్రం ఆపలేదు. ఈడీ అటాచ్ చేసినందువల్ల షేర్ల బదిలీ చేయకూడదనడం హాస్యాస్పదం. నాకు 100 శాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై జగన్ సంతకం చేశారు. బెయిల్ రద్దవుతుందని సంతకం చేసినప్పుడు తెలియదా? 2021 లో రూ. 42 కోట్లకు క్లాసిక్ రియాలిటీ, సండూర్, సరస్వతి షేర్లను విజయమ్మకు ఎలా అమ్మారు? బెయిల్ రద్దవుతుందని షేర్లు విక్రయించినప్పుడు తెలియదా? అలా అమ్మడం స్టేటస్ కోను ఉల్లంఘించినట్లు కాదా? షేర్ల బదిలీకి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని మీకు తెలుసు. షేర్లు విక్రయించి ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారు. జగన్ బెయిల్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదని విజయమ్మకు తెలుసు అని షర్మిల పేర్కొన్నారు.

31-10Pg5exHMNWJQEC.qxd ok:31-10Pg5exHMNWJQEC.qxd 1/1/02 7:07 AM Page 1





# అంగరంగ వైభవంగా అయోధ్యలో దీపోత్సవం

**అయోధ్య,అక్టోబరు 30:** అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగిన తర్వాత మొట్టమొదటిసారిగా వెలిగిస్తున్న 28 లక్షల దీపాలతో యుపి ప్రభుత్వం ప్రపంచ గిన్నిస్ రికార్డుల్లో నమోదయింది. పర్యాటకశాఖ అయోధ్యను అలంకరించి సుందరంగా తీర్చిదిద్దేబాధ్యతలను ఏజెన్సీలకు అప్పగించింది. అయోధ్యలో కాలుష్యరహిత హరిత బాణసంచాకూడా కొత్తనమూనాను సృష్టించి అయోధ్యభక్తులు రికార్డుసాధించారు. 500 ఏళ్ల తర్వాత అయోధ్యలో నేడు బాలరాముడి సన్నిధిలో దీపావళి వేడుకలు అట్టహాసంగా ప్రారంభించారు. కొత్త ఆలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపన జరిగిన తర్వాత ఇదే మొదటి దీపావళి. మొత్తం సరయూనాదిఘాట్లు, నగరంలోని వీధులు, కూడళ్లతోసహా అన్ని చోట్ల 28 లక్షల దీపాలతో అలంకరించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దీపాలను వెలిగించి లాంఛనంగాప్రారంభించారు.

రామ్‌కిపైడి, భజన సంధ్యాస్థల్, చౌదరిచరణ్‌సింగ్‌ఘాట్‌లవద్ద మొత్తం దీపాలన్నీ ఏర్పాటయ్యాయి. యుపి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో 25,12,585 దీపాలను వెలిగించి గిన్నెస్ రికార్డులు సాధించారు. అతిపెద్ద నూనెదీపాల ప్రదర్శనకుగాను మరో గిన్నెస్ వరల్డ్ రికార్డును అయోధ్య దీపోత్సవం సాధించింది. గిన్నెస్ వరల్డ్ రికార్డుల కన్సల్టెంట్ నిశ్చల్ బరోట్ నేతృత్వంలోని 30 మంది బృందం 55 ఘాట్‌లలో డ్రోన్‌లు ఉపయోగించి దీపాలను లెక్కించింది. యుపిలోని సరయూనదీ తీరాన దీపోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. లక్షల దీపాలతో సరయూ తీరం దేదీప్యమానంగా వెలుగుతోంది. ఈ కార్యక్రమానికి సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరయి ప్రత్యేక పూజలుచేసారు. 25 లక్షలకుపైగా దీపాలు వెలిగించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డుల లక్ష్యంతో అధికారులు స్థానిక చేతివృత్తులవారినుంచి 289 లక్షల దీపాలు ఆర్డర్‌చేసారు.

ఈ వేడుక నేపథ్యంలోప్రజల భద్రతకసం అయోధ్య నగరం అంతా సుమారు పదివేలమందితో బందోబస్తు ఏర్పాట్లుచేసారు.పదోనంబర్‌ఘాట్ వద్ద కార్యక్రమానికి శుభసూచకంగా స్వస్తిక్‌రూపంలో 80వేల దీపాలను పెట్టారు. ఘాట్లవద్ద ఐదునుంచి ఆరువేలమంది అతిథులు బసచేసేందుకు ఏర్పాట్లుచేసారు. దీపోత్సవ్ నోడల్ అధికారి సంత్‌శరణ్‌మిశ్రా మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరుకాలేనివారికోసం నలభైకిపైగా జుంబో ఎల్‌ఇడిస్క్రీన్‌లద్వారా ప్రత్యక్షప్రసారంచేసారు. ఈ వేడుకల్లో మైన్మార్, నేపాల్, థాయి లాండ్, మలేసియా, కంబోడియా, ఇండోనేసియా వంటి దేశాల కళాకారుల నృత్యప్రదర్శ నలు కూడా ఆకట్టుకున్నాయి. లేజర్‌షో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.



# స్పెయిన్‌ను కుదిపేస్తున్న వరదలు

**మ్యాడ్రిడ్, అక్టోబరు 30:** స్పెయిన్‌లోని తూర్పు, దక్షిణప్రాంతాల్లో భారీ వరదలు తీవ్ర భీభత్సం సృష్టించాయి. ఈ వరదల్లో చిక్కుకుని ఇప్పటివరకూ సుమారు 51 మంది మృతిచెందినట్లు అధికారులు వెల్లడించారు. తీవ్రమైన తుపాను కారణంగా సంభవించిన వరదల్లో పలువురు కొట్టుకునిపోయినట్లు తెలిపారు. ఇపుడు వీరికోసం గాలింపుచర్యలు ముమ్మరం అయ్యాయి. వాలెన్సియాపరిసర ప్రాంతాల్లో ముందురోజు భారీ వర్షం కురిసింది. భారీ వరదలకు వీదుల్లో ఉండే కార్లుసైతం కొట్టుకుని పోయాయి. కార్లు కొట్టుకుపోతున్న విడియోలు సోషల్‌మీడియాలోవైరల్‌గా మారాయి. వరదల్లో కొట్టుకుపోయిన బాధితులను గుర్తించేసహాయకచర్యలు కొనసాగుతున్నాయి. వాలెన్సియా ప్రభుత్వం అత్యవసర సేవలు అందిస్తోంది. రెస్క్యూకార్యకలాపాలు కొనసాగుతున్నాయి. బుధవారం కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలుచేసింది. వరదలకారణంగా కొన్ని ప్రాంతాల్లో రైలు సేవలకు అంతరాయం కలిగింది. మరోవైపు అండలూసియాలో 276 మంది ప్రయాణీకులతో వెళుతున్న హైస్పీడు రైలు పట్టాలు తప్పింది. అయితే ఈఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానిక అధికారులు వెల్లడించారు. కాగా స్పెయిన్ ప్రధానమంత్రిపెడ్రో శాంచెజ్ ఎక్స్‌లో స్పందిస్తూ తప్పిపోయిన వ్యక్తులు తపానుకారణంగా సంభవించిననష్టం గురించి ఆందోళనగా ఉందని అన్నారు. అధికారుల సలహాలనుప్రజలు అనుసరించి అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలనికోరారు.



# ఇజ్రాయెల్‌ను వేధిస్తున్న సైన్యం కొరత

**జెరూసలెం, అక్టోబరు 30:** హమాస్‌మెరుపుదాడి తర్వాత గాజాపై ప్రతీకార దాడితో మొద లయిన ఇజ్రాయెల్‌పోరు ఏడాదికాలంగా కొనసాగిస్తోంది. అదే సమయంలో లెబనాన్‌లోని హెజ్‌బొల్లాతోనూ యుద్ధంచేస్తున్న ఇజ్రాయెల్‌కు బలగాల కొరత ఏర్పడింది. ఇప్పటికే లక్షలమంది రిజర్విస్టుల సేవలను వినియోగించుకున్న ఇజ్రాయెల్ సైన్యం వారి గడువు ముగుస్తుండటం కొత్తసైన్యం నియమించుకోడంలో ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్‌లో నిర్బంధ సైనిక సేవ అమలులో ఉంది. 18 ఏళ్లు నిండిన స్త్రీపురుషులు కొంతకాలం తప్పనిసరిగా సైన్యంలోపనిచేయాలి. వీరిలో కొంతమందికి మినహాయింపు ఉంది. మరోవైపు సైన్యంలో కొంతకాలంపనిచేసినవారు రిజర్విస్టులుగా ఉంటారు. అత్యవసర సమయాల్లోనే వారి సైవలను సైన్యం వాడుకుంటుంది. గత ఏడాది అక్టోబరులో హమాస్ దాడిచేసిన వెంటనే ఇజ్రాయెల్ తన రిజర్విస్టులను ప్రవేశపెట్టింది. ఐడిఎఫ్ ప్రకారం ఇప్పటివరకూ మూడులక్షల అదనపు బలగాలసేవలు వినియోగించుకుంది. వీరిలో 18శాతం పురుషులు 40 ఏళ్లకు పైబడిన వారే. ఈక్రమంలో గాజా యుద్ధంలో 367 మంది సైనికులు ప్రాణాలుకోల్పోగా లెబనాన్‌లో 37మంది చనిపోయారు. గుడువును పెంచుతుండటంతో వారంతా తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అనేకమంది సోషల్‌మీడియాలో బహిరంగంగానే ఫిర్యాదులుచేస్తున్నారు. సొంత ఉపాధిమార్గాలను కుటుంబాలను విడిచి అనేకరోజులు యుద్ధంలో కొనసాగడం ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. సైన్యం కొరత ఉన్నందున యుద్ధాన్ని ముగించాలని వారంతా సర్కారుపై ఒత్తిడిపెంచారు.

# అణుపరీక్షలకు ఉత్తరకొరియా సన్నాహాలు



**సియోల్, అక్టోబరు 30:** ఉత్తరకొరియా తన ఏడో అణుపరీక్షలకు సన్నాహాలు పూర్తిచేసినట్లు తమకు నిర్దిష్టమైన సమాచారం ఉందని దక్షిణకొరియా వెల్లడించింది. ఆ దేశ మిలిటరీ ఏజెన్సీ చట్టసభ సభ్యులకు వివరాలు అంద చేసింది. అమెరికాలోని లక్ష్యాలను ఛేదించగల దీర్ఘశ్రేణి క్షిపణిని పరీక్షించేం దుకు కూడా ఆ దేశం సిద్ధం అవుతున్నట్లు తెలిపింది. ఉత్తరకొరియా ఈశాన్యపట్టణం పుంగ్గేరిలోని టెస్టింగ్ గ్రౌండ్‌లో అణుపరీక్షను నిర్వహించడానికి సన్నాహాలు పూర్తిచేసిందని, టన్నెల్‌నంబర్3 వద్ద పేలుడు జరిగే అవకాశం ఉందని ఏజెన్సీ వెల్లడించింది. అణుపరీక్ష నవంబరులో ఎప్పుడయినా జరిగే అవకాశం ఉందని తెలిపింది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి మద్దతుగా ఉత్తరకొరియా రష్యాకు పంపిన వేలమంది సైనికులను రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఇప్పటికే మొహరించిందని ఇదంతా చూస్తుంటే యుద్ధానికి ఎక్కువ సమయం పట్టకపోవచ్చన్న అభిప్రాయం వెల్లడించింది. ఈనెల ప్రారంభంలోనే దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్‌యోల్ మాట్లాడుతూ వాషింగ్టన్, మిత్రదేశాలపై ఒత్తిడిని పెంచడబానికి అమెరికా ఎన్నికలు జరుగుతున్న సమయంలో అణు, ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి పరీక్షలుచేపట్టాలని ఉత్తరకొరియా చూస్తోందని ఆరోపించారు. ఉత్తర, దక్షిణకొరియాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. మే చివరివారంనుంచి దక్షిణకొరియా గగనతలంపైకి వేలసంఖ్యలో చెత్తబెలూన్లుపంపించింది. ఈ క్రమంలోనే దక్షిణకొరియాతో తమకున్న సరిహద్దునుపూర్తిగామూసివేసి రోడ్లను పేల్చివేసింది. రోడ్లు, రైల్వే మార్గాలు కూడా ధ్వంసంచేసింది. ఉత్తరకొరియా సరిహద్దుల వెంబడి నిఘాను పెంచింది. కాగా రష్యా ఉక్రెయిన్‌కు మధ్య జరుగుతున్న యుద్ధసమయంలో రష్యాకు మద్దతుగా పెద్దసంఖ్యలో ఉత్తరకొరియా సైనికులు ఆదేశానికి వెళ్లడాన్ని దక్షిణకొరియా తీవ్రంగా వ్యతిరేకించింది.

# జస్టిన్‌ట్రూడోకు షాక్ ఇచ్చిన క్యూబెక్ నేతలు

**టొరంటో, అక్టోబరు 30:** కెనడా పార్లమెంటరీ ఎన్నికలకు గడువు సమీపిస్తోంది. అధికారంలోకి మరోసారి రావాలన్న పట్టుదలతో ఉన్న ప్రధాని జస్టిస్ ట్రూడోకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంకీర్ణ ప్రభుత్వంలోని మిత్రపక్షంనుంచి ట్రూడోకు వ్యతిరేకత ఎదురయింది. క్యూబెక్‌పార్టీ ప్రతిపక్షంతో చేతులు కలపడంతో ట్రూడోకు సవాల్‌గా మారింది. దేశంలోని వృద్ధులభద్రత కోసం తాముచేసిన సూచనలను ప్రభుత్వం పెడచెవిన పెట్టినట్లు క్యూబెక్ పార్టీ ఆరోపిం చింది. దీనితో ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకున్నట్లు వెల్లడించింది. ప్రజాభి వృద్ధికోసం ప్రతిపక్షాలతో చేతులు కలిపినట్లు తెలిపింది. వృద్ధుల భద్రతకోసం వారికి చెల్లింపు లను పెంచాలనే డిమాండ్‌ను ట్రూడో ప్రభుత్వా నికి ప్రతిపాదించామని దానికి డెడ్‌లైన్‌కూడా పెట్టామని, కానీ అమలుచేయడంలో విఫలం అయిందని క్యూబెక్ నేత ఒకరు వెల్లడించారు. కెనడా పార్లమెంటులో 338 స్థానాలుంటే ట్రూడో లిబరల్ పార్టీకి 153 మంది సభ్యు లున్నారు. ప్రధానిమిత్రపక్షాల మద్దతుతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నెట్టుకొచ్చారు. అయితే ఆయన తీరుపై స్వపక్షంలోనే అసంతృప్తి భగ్గుమంది. ట్రూడో రాజీనామాచేయాలంటూ 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్‌చేసారు. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి మరోసవాల్‌గా మారింది. వచ్చే ఎన్నికలకుచేసే సన్నాహాలుకూడా దారుణంగా ఉన్నాయని ఎంపిలు అన్నారు. మిత్రపక్షాల సూచనలను పట్టించుకోకపోవడంతో లిబరల్ పార్టీకి గట్టిదెబ్బే తగిలింది. క్యూబెక్‌పార్టీ ప్రతిపక్షంతో చేతులు కలపడంతో ట్రూడో పార్టీ భవిష్యత్తు చిక్కుల్లో పడినట్లు తెలుస్తోంది. కాగా ఖలిస్థానీ మద్దతు దారులను లక్ష్యంగాచేసుకుని భారత ప్రభుత్వ



ఏజెంట్లు పనిచేస్తున్నారని వారికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లతో సంబంధాలున్నాయి కెనడా ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలకు సంబంధించి కేవలం తమ వద్ద గతంలో నిఘా సమాచారం మాత్రమే ఉందని ప్రధాని జస్టిన్‌ట్రూడో ఇటీవల అంగీకరించారు. ఈ ఆరోపణలతో ఇరుదేశాల మధ్య సంబంధాలుకూడా తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి.

# సల్మాన్ బెదరింపులకేసులో నోయిడా యువకుని అరెస్ట్

## ఎమ్మెల్యే జీషన్, సల్మాన్‌లకు మరోసారి హెచ్చరికలు చేసే ప్లాన్



**ముంబయి, అక్టోబరు 30:** నోయిడాకు చెందిన 20 ఏళ్ల యువకుడు గుర్ఫాన్‌ఖాన్ సల్మాన్ ఖాన్‌కు హెచ్చరికలు చేసినట్లు తేలడంతో పోలీ సులు అరెస్టుచేసారు. ఎమ్మెల్యే జీషన్ సిద్ధికీ, సల్మాన్‌లు ఇద్దరికీ ఆతడే హెచ్చరికలుచేసినట్లు తేలింది. నోయిడాలో టాట్టూ ఆర్టిస్టుగా పనిచే స్తున్న గుర్ఫాన్‌ను ముంబయి పోలీసులు అరెస్టు చేసారు. తొలుత ఈ సందేశం ఎమ్మెల్యే ఆఫీస్ నంబరుకువెళ్లింది. దీనితో ఇద్దరినీ హత్యచేసేం దుకు కుట్రలుచేస్తున్నారన్న భావనతో పోలీసులు దర్యాప్తు ముమ్మరంచేసారు. పోలీసులు ఈ నంబర్‌ను కూడా ట్రాక్‌చేసారు. దీనితో వెంటనే నోయిడానుంచి వచ్చినట్లుతేలిన పోలీసులకు గుర్ఫాన్‌ను పట్టుకోవడం సులువయింది. ట్రాన్సిట్ రిమాండ్‌పై ముంబయికి తీసుకు వచ్చారు.

విచారణలో మరోసారి హెచ్చరిక సందేశం కూడా పంపించాలని అందుకుప్రతిగా భారీ సొమ్ములు డిమాండ్‌చేయాలని నిర్ణయించి నట్లు సమాచారం. తన మెసేజ్ సల్మాన్, జీషన్ సిద్ధికీలను భయపెట్టి ఉంటుందని భావించామని నిందితుడు చెప్పాడు. జీషన్‌సిద్ధికీ తండ్రి మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధికీని కొడుకు ఆఫీసులోనే లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ చంపిన సంగతి తెలిసిందే. గడచిన కొన్ని వారాలుగా సల్మాన్‌కు బెదిరింపులు అందుతున్నాయి. జంషెడ్‌పూర్‌కు చెందిన కూరగాయాల వ్యాపారిని కూడా ఇందుకు సంబంధించి అరెస్టుచేసారు. ఐదు కోట్లు డిమాండ్‌చేసాడని తేలింది. అయితే తాను తప్పుచేసానని చెపుతూ మరోసందేశం పంపించి క్షమాపణలుక కోరాడు. మరోహెచ్చరిక సందేశం ముంబయి ట్రాఫిక్ కంట్రోల్‌కు అందింది.

సల్మాన్ రెండుకోట్లు చెల్లించకపోతే చంపేస్తామని ఆ సందేశం సారాంశం. అంతకు ముందు బాంద్రాలోని సల్మాన్‌నివాసం వద్ద గుర్తుతెలీని దండగులు కాల్పులుజరిపారు. బిష్ణోయ్‌గ్యాంగ్ సల్మాన్‌పై కక్షకట్టి ఉన్న సంగతి తెలిసిందే. బాబా సిద్ధికీ హత్యతర్వాత సల్మాన్‌ఖాన్ భారీ భద్రతమధ్య బిగ్‌బాస్ షో షూట్‌లో పాల్గొన్నారు. వాస్తవానికి ఈషూట్‌కు హాజరుకాకూడదని భావించినా తాను ముందు గానే కమిట్ అయినందున పూర్తిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని చెపుతూ షూట్‌ను పూర్తిచేసారు. షూట్ జరుగుతున్నంతసేపూ లోపలినుంచి బయటికి బయటినుంచి లోపలికి ఎవ్వరినీ అనుమతించలేదు.

# సైనికదళాల ఉపసంహారణ పూర్తి



**ప్యాంగాంగ్,(తూర్పులడక్), అక్టోబరు 30:** ఇరుదేశాలమధ్య జరిగిన ఒప్పందానికి అనుగు ణంగానే తూర్పులడక్‌ప్రాంతంలోని దేప్సాంగ్, డెమ్‌చోక్‌ప్రాంతాల్లో సైనికదళాల ఉపసంహారణ కార్యక్రమం పూర్తిచేసారు. ఇక రెండువైపులా పెట్రోలింగ్ అంటే గస్తీని మాత్రం ప్రారంభిం చాల్సి ఉందని ఆర్మీ వర్గాలు తెలిపాయి. దీపా వళి సందర్భంగా చైనా, భారత్ దళాల మధ్య మిఠాయిలు పంచుకుని వేడుకగా నిర్వహించారు. క్షేత్రస్థాయి కమాండర్లు ఇక పెట్రోలింగ్ విధివిధానాలను పర్యవేక్షిస్తారు. భారత్‌లో చైనా రాయబారి గ్జూఫీహాంగ్ మాట్లాడుతూ రెండుదేశాలు కూడా ఒకే పాయింట్‌పై పరస్పర ఒప్పందానికి వచ్చినట్లు తేలింది. 2020లో రెండువైపులా నెలకొన్న ఉద్రిక్తతలు, సైనిక ప్రతిష్టంభనలతో ఈ సరిహద్దుప్రాంతం నిత్యం

### ఇక సరిహద్దుల్లో గస్తీ..

ఉత్కంఠగానే కొనసాగింది. ఇపుడు భద్రతా బలగాల ఉపసంహారణతోపాటు సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన తాత్కాలిక స్థావరాలను కూడా తొలగించి యధాతథ స్థితికి తీసుకురావాలని ఒప్పందంలో నిర్ణయించారు.

అనుకున్నట్లుగానే ముందుగాచైనా వైపు స్థావరాలను తొలగించారు. దేశ్‌పాంగ్ మైదాన ప్రాంతాలనుంచి వచ్చిన శాటిలైట్ చిత్రాలను పరికిస్తే నాలుగు వాహనాలు, రెండు షామియానాలు వెళుతున్నాయి. అలాగే ఈనెల 25న మొత్తం స్థావరాలకు వేసిన టెంట్లు అన్నీ తరలించారు.

వాహనాలుకూడా వెనక్కిమళ్లుతున్న కాన్వాయ్‌లు కనిపించాయి. వైజంక్షన్ సమీపంలో ఈ వాహ నాలు వెళుతున్నట్లు కనిపించింది. పెట్రోలింగ్ పాయింట్లు ఇక ఇక్కడినుంచే ప్రారంభం అవుతాయని అంచనా. వాస్తవాధీన రేఖ అనేది నిర్దిష్టంగా లేకపోవడంతో ఇపుడు వైజంక్షన్‌నుంచే రెండువైపులా గస్తీ ప్రారంభం కావచ్చని క్షేత్ర స్థాయి కమాండర్లు తెలిపారు.

# ట్రంప్ కుమారుడు, అల్లుడు ఫోన్ కాల్స్ హ్యాక్!



**వాషింగ్టన్, అక్టోబరు 30:** అమెరికా అధ్యక్ష ఎన్నికల తేదీ సమీపిస్తున్న వేళ అభ్యర్థుల ప్రచారంపై చైనా హ్యాకర్లు పంజా విసురుతు న్నారనే నివేదికలు కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. తాజాగా చైనా హ్యాకర్లు ట్రంప్ కుమా రుడు, అల్లుడి ఫోన్‌కాల్స్‌ను లక్ష్యంగా చేసుకుని వారి డేటాను చోరీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు ఓ కథనం ప్రచురితమైంది. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కుమారుడు ఎరిక్ ట్రంప్, అల్లుడు జారెడ్ కుష్నర్‌ల ఫోన్ సంభాషణలు, సందేశాలను హ్యాక్ చేస్తున్నట్లు అమెరికా అధికారులు అనుమానాలు వ్యక్తం చేశారు.

వీరితో పాటు ట్రంప్, ఆయన రన్నింగ్ మేట్ జేడీ వాన్స్, డెమొక్రటిక్, రిపబ్లికన్ పార్టీలకు చెందిన కీలక సిబ్బందిని కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు ఆ కథనంలో పేర్కొంది. దీని తీవ్రత సాధారణ దానికంటే ఎక్కువగా ఉందని అధికారులు వెల్లడించినట్లు తెలుస్తోంది. అమెరికా టెలికమ్యూనికేషన్ ప్రొవైడర్‌లలోకి చొరబడి జాతీయ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారంపై హ్యాకర్లు దృష్టిసారించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఎఫ్‌బిఐ, సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నారు.

ఇదిలా ఉండగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు ఇరాన్ హ్యాకర్లు యత్నిస్తున్నట్లు గతంలో ఎఫ్‌బిఐ అధికారులు ఆరోపించారు. డేటా చౌర్యం, కీలక సమాచారం బహిర్గతం చేయడం వంటి చర్యలను మార్గంగా ఎంచుకున్నట్లు తెలిపారు.

ట్రంప్ ప్రచారబృందానికి ఫిషింగ్ ఇ మెయిల్స్‌ను పంపినట్లు గుర్తించారు. ఈ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. అమెరికా ఎన్నికల్లో జోక్యం చేసుకునే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేసింది. ఈ ఆరోపణలకు ఆధారాలు చూపాలని సవాల్ చేసింది.



# అంతరిక్షంలోకి మహిళా వ్యోమగామిని పంపిన చైనా

## మహిళను పంపడం ఇదే మొదటిసారంటూ వెల్లడించిన సిఎంఎస్ఎ

**బీజింగ్, అక్టోబరు 30:** చైనా తమ దేశం తరఫున ఓ మహిళా వ్యోమగామిని తొలిసారి అంతరిక్షం లోకి పంపింది. తాజాగా గన్స్ ప్రావిన్స్‌లోని జియూక్వియాన్ స్పేస్ సెంటర్ నుంచి షెంఝూ 19 మిషన్‌లో భాగంగా నేడు ముగ్గురు యువ వ్యోమగాములను అంతరిక్ష కేంద్రం తియాం గాంగ్‌కు తరలించింది. ఇందుకోసం లాంగ్‌మార్చ్ 2 ఎఫ్ అనే భారీ రాకెట్‌ను వాడారు. వ్యోమగా ముల్లో 34 ఏళ్ల మహిళా స్పేస్ ఫ్లైట్ ఇంజినీర్ వాంగ్ హావూజె కూడా ఉన్నారు. దాదాపు ఆరు గంటలపాటు ప్రయాణించినవారు స్పేస్‌స్టేషన్‌కు చేరుకొన్నారు. వీరు ప్రయాణించిన స్పేస్‌షిప్ అంతరిక్ష కేంద్రం కోర్‌మాడ్యూల్ తియాన్హేతో అనుసంధానమైంది. ఈ ముగ్గురు వ్యోమగా ములు ఆరు నెలలపాటు అక్కడే ఉండి వివిధ ప్రయోగాలను, స్పేస్‌వాక్‌ను నిర్వహిస్తారు. దీని నుంచి వచ్చిన అనుభవంతో 2030 నాటికి చంద్రుడిపైకి యాత్రను చేపడతారు. ఈ ప్రయోగం విజయవంతమైం దని చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ ప్రకటించింది. వీరు వివిధ రంగా లకు చెందిన మొత్తం 86 ప్రయోగాలు నిర్వహి స్తారు. మా మిత్రదేశాల వ్యోమగాములకు కూడా శిక్షణ ఇచ్చే అంశంపై చర్చలు జరుగుతున్నాయి అని సిఎంఎస్ఎ ప్రతినిధి చెప్పారు. ఈ యేడాది మొత్తం 100 అంతరిక్ష ప్రయోగాలు చేసి నాసాను వెనక్కినెట్టాలని చైనా నిర్ణయించింది. విశ్వాన్ని అన్వేషించి అంతరిక్షరంగంలో బలమైన శక్తిగా ఎదగాలని రెండేళ్లక్రితమే ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. చైనాలో అంతరిక్ష కార్యక్రమాన్ని సైన్యం నిర్వహిస్తోందని కొన్నేళ్ల క్రితం ఆరోపణలు వచ్చాయి. దీంతో బీజింగ్‌ను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కార్యకలాపాల నుంచి దూరంపెట్టారు. ఈ నేపథ్యంలో సొంతం గానే తియాంగాంగ్ పేరిట ఏర్పాటుచేసుకుని ప్రయోగాలు చేపడుతోంది. ఒక దేశం సొంతంగా ఏర్పాటు చేసుకొన్న స్పేస్ స్టేషన్ అది.



# దీపావళి వేడుకల్లో యుఎస్ రాయబారి డాన్స్

**న్యూఢిల్లీ,అక్టోబరు 30:** అమెరికా రాయబార కార్యా లయంలో దీపావళి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వ హించారు. భారత్‌లోని అమెరికారాయబారి ఎరిక్ గార్సెట్టి మరోసారి తన నృత్యప్రదర్శనతో అందరినీ విస్తుపోయేలా చేసారు. వేడుకల్లో గార్సెట్టి స్టేజ్‌పై బాలివుడ్ హిట్‌పాట తౌబాతౌబా పాటకు ఉత్సాహంగా స్టెప్పులు వేసారు. కుర్తాపైజామా సాంప్రదాయ దుస్తులుధరించి విక్కీకౌశల్ నటించిన బ్యాడ్‌న్యూస్ సినిమాలోని తౌబా తౌబా పాటకు కాలు కదిపారు. ప్రస్తుతం ఈ విడియో సోషల్ మీడ యాలో వైరల్ అయింది కాగా గార్సెట్టి ఇలా తన డాన్స్ స్కిల్స్‌తో ఆకట్టుకోవడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో కూడా ఆయన చాలా సందర్భాల్లో తన నృత్యప్రదర్శనతో అందరినీ మంత్రముగ్ధులను చేసారు.

# సికర్‌లో రోడ్డుప్రమాదం

## 12 మంది మృతి, 29 మందికి తీవ్రగాయాలు



**సికర్(రాజస్థాన్), అక్టోబరు 30:** రాజస్థాన్‌లోని సికర్ జిల్లాలో జరిగిన రోడ్డుప్రమాదంలో 12 మంది స్పాట్‌లోనే చనిపోగా మరో 29 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రైవేటు బస్సు పూర్తిగా నిండిన ప్రయాణీకులతో సలాసర్ నుంచి నవాల్‌ఘర్‌కు వెళుతుండగా ఈప్రమాదం జరిగిం దని ఎఎస్ఐ రామ్‌దేవ్‌సింగ్ తెలిపారు. బస్సు డ్రైవర్‌కు వేగంలో అదుపు తప్పడంతో ఈవాహనం లక్ష్మణ్‌ఘర్‌లోని ఒక ఫ్లైవర్‌లోకి దూసుకునిపోయింది. స్పాట్‌లోనే ఐదు గురుచనిపోగా మరో ఏడుగురు ఆసుపత్రిలో చనిపో యారు. సమాచారం అందుకున్న వెంటనే మేం ఆ స్పాట్‌కువెళ్లామని అప్పటికే కొందరుచని పోయారన్నారు. మిగిలిన అందరినీ సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించామని చెప్పారు. విషమంగాఉన్న ఇద్దరిని సవాయి మాన్‌సింగ్ ఆసుపత్రికి తరలించామన్నారు. రాజస్థాన్ రవాణాశాఖ ఒక ప్రకటనచేస్తూ ఈప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లుతెలిపారు. రవాణా కార్యదర్శి సుశిత్యాగి మాట్లా డుతూ ఇందుకోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసామని నవంబరు పదవ తేదీలోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. రాజస్థాన్‌ప్రమాదంపై ప్రధానిమోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సికర్‌లో రోడ్డుప్రమాదం హృదయాన్ని కలిచివేసిందని మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు తెలిపారు. తీవ్ర గాయాలపాలయిన వారు సత్వరమే కోలు కోవాలని ఆకాంక్షించారు.రాజస్థాన్ సీఎం భజన్‌లాల్‌శర్మ మృతుల కుటుంబాలకు పరిహారంప్రకటించారు. ఐదు లక్షలరూపాయలుచొప్పున అందిస్తామని అన్నారు. ఆరోగ్య బీమా కిందకురానివారికి రూ.5 లక్షలు సాయం ప్రకటించి నట్లు తెలిపారు. సిఎంఆర్ఎఫ్ పరిధిలో గరిష్టంగా ఒక కుటుంబానికి పదిలక్షలవరకూ అందించే అవకాశం ఉంది.

## రాష్టస్థాయి రన్నింగ్ పోటీలకు శిర్లపాలెం విద్యార్థులు



ఆనందపురం, అక్టోబర్, 30, ప్రభాతవార్త

ఆంధ్రాయూనివర్సిటీ మెడికల్ కాలేజీ గ్రౌండ్ లో బుధవారం జరిగిన ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల అథ్లెటిక్స్ పోటీలలో మండలంలోని శిర్లపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రేగాని హర్షిణి 600 మీటర్లు పరుగు పందెంలో ప్రథమ స్థానం, రేగాని శృతిక 400 మీటర్లు పరుగు పందెంలో మొదటి స్థానం,100 మీటర్లు పరుగు పందెంలో ద్వితీయ స్థానం, 200 మీటర్లు పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించారు. వారు ఏలూరు జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పరుగు పోటీలలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తరుపున పాల్గొననున్నారని వ్యాయామ ఉపాధ్యాయుడు బుత్తల సత్యం తెలిపారు. ఈ సందర్భంగా హర్షిణి, శృతికను పాఠశాల హెచ్ ఎం శారద, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

## రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మాధవదార, అక్టోబర్, 30, ప్రభాతవార్త

నవంబర్ ఒకటవ తేది నాడు నాడు ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో గల 11 కేవి ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ లో నిర్వహణ పనుల నిమిత్తం రేపు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక జోన్ –2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా కాలనీ పార్క్,వంశీ నగర్,ఉడా అపార్ట్మెంట్స్,గంగ గోదావరి అపార్ట్మెంట్స్, అప్పయ్యనగర్,ఉడా కాలనీ,అంబేద్కర్ కాలనీ,గాంధీ నగర్,జర్నలిస్ట్ కాలనీ,జాకీర్ హుస్సేన్ నగర్,రైవాడా పంప్ హౌస్,సాయి నగర్,మద్రిపాలెం ఉడా లే అవుట్, ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

### జివిఎంసి కమీషనర్ డా.పి.సంపత్ కుమార్





విశాఖపట్నం, అక్టోబర్, 30, ప్రభాతవార్త

నగర ప్రజలు హరిత దీపావళిని, స్వచ్ఛ దీపావళిని, శుభ దీపావళిగా రంగు రంగుల దీపాలతో ఆనందంగా జరుపుకోవాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు బుధవారం తెలియజేశారు.ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ నగరంలో ప్రతిచోట దీపావళి రోజున మతాబులు, మందుగుండు సామాగ్రి ని కాల్చడం వలన వాయు, శబ్ద కాలుష్యం చెంది నగరం వ్యర్థాలతో కలుషితమైపోతుందని, శబ్ద కాలుష్యం వలన చిన్నపిల్లలు, వృద్ధులు, పశువులు, మూగజీవాలు ఆందోళన చెంది ప్రమాదాలకు గురవుతారని, వాయు కాలుష్యం వలన నగరమంతా పొగ పేరుకుపోయి అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే మతాబులు కాల్చిన వ్యర్థాలకు నిప్పు పెట్టి కాల్చడం వలన వాయు కాలుష్యం నగరమంతా వ్యాపించి ప్రజల ఆరోగ్యాలకు భంగం కలుగుతుందన్నారు. కాబట్టి ప్రజలందరూ అందమైన దీపాలను ప్రతి ఇంట వెలిగించి హరిత దీపావళిని, స్వచ్ఛ, శుభ దీపావళిగా రంగు రంగుల దీపాలతో ఆనందంగా జరుపుకోవాలని నగర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలను మేయర్, కమిషనర్ తెలిపారు.

### బాలల సంరక్షణ కేంద్రాలన్నీ

## లైసెన్సులు పొందాల్సిందే..

### ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

జగదాంబ, అక్టోబర్, 30, ప్రభాతవార్త



విశాఖపట్నం:రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు విశాఖ జిల్లాలో ఇప్పటి వరకు లైసెన్సులు కోసం నమోదు చేసుకోని బాలల సంరక్షణ కేంద్రాలు తక్షణమే జువైనల్ జస్టిస్ చట్టం సెక్షన్ 41 ప్రకారం అనుమతులు పొందేలా ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు జిల్లా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు. బుధవారం ఎంవిపి కోలనీలో గల స్త్రీ,శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,బాలల సంక్షేమం,సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ,జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు,సిబ్బందితో జరిగిన సమావేశంలో సీతారాం మాట్లాడారు. జువైనల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ)చట్టం 2015,సవరించిన 2022 నిబంధనలు 21 ప్రకారం ఇప్పటి వరకు విశాఖ జిల్లాలో చట్టంతో విభేదించబడ్డ పిల్లల సంక్షేమం కోసం పూర్తిగా గానీ,పాక్షికంగా రక్షణ సంరక్షణ గానీ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో,ప్రభుత్వేతర సంస్థలు,స్వంత నిధులతో,నిధులు లేకుండా నడపబడుతున్న బాలల సంరక్షణ కేంద్రాలు ఇప్పటివరకు నమోదు అయినవి,కాకుండా ఇంకా మిగిలి ఉన్న వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు,లైసెన్స్ ల నమోదు ప్రక్రియకు ముందుకు రాని వ్యక్తులు,సంస్థలకు చట్టం 2015 లో గల సెక్షన్ 41,42 అనుసరించి అపరాధ రుసుములు,జైలు శిక్షలపై విరివిగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ లు ఈ లైసెన్సుల నమోదు ప్రక్రియ వేగవంతంగా జరిగేలా నూటికి నూరు శాతం ప్రణాళికాయుతంగా అడుగులు వేస్తున్నాయన్నారు, ఈ కేంద్రాల నమోదుకు అధిక స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని రాష్ట్రంలోని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు చెప్పారు,రాష్ట్రంలో నమోదుకాని పిల్లల రక్షణ,సంరక్షణ కేంద్రాలు దాదాపు ఉండకూడదన్న ఏకైక లక్ష్యంతో ఉన్నామని అన్నారు,అవసరమైతే ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేందుకు మరిన్ని శాఖలను సమన్వయం చేసుకునేలా చర్యలు కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ఇప్పటికే రాష్ట్ర ఉన్నతాధికారులకు,జిల్లా కలెక్టర్లకు కు వివిధ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు,పూర్తి బాలల హక్కుల పరిరక్షణ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు.స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రొజెక్ట్ డైరెక్టర్ జయదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలను అనుసరించి తాము జిల్లాలో శత శాతం లైసెన్సులు పొందేలా ఇప్పటికే ముమ్మర చర్యలు చేపట్టామని అన్నారు,ఇంకా నమోదుకు అయ్యేందుకు ఉండి తెరచుతున్న బాలల సంరక్షణ కేంద్రాలను నడిపితే వారిపై జువైనల్ జస్టిస్ చట్ట ప్రకారం వివిధ చర్యలకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.హెచ్.లక్ష్మీ, పి.ఓ.ఎన్.ఐ.సి.బి.మమత,లీగల్ కం ప్రొబేషనర్ ఆఫీసర్ ఐ.అనీజా కుమారి,సోషల్ వర్కర్ ఆనంద్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధి, సంక్షేమానికి అహర్నిశలూ కృషి



జగదాంబ, అక్టోబర్, 30, ప్రభాతవార్త

బీసీ కులాల అభివృద్ధి, సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కులాల సమైక్య సంక్షేమ సంఘం విశాఖ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు గా నియమితులైన విల్లూరి డాక్టర్ చక్రవర్తి తెలిపారు.మంగళవారం సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు,ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు సారథ్యంలో విశాఖ జిల్లా బీసీ రవి అధ్యక్షతన విశాఖపట్నం శ్రీ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఈ మేరకు విల్లూరి డాక్టర్ చక్రవర్తి కి నియామక పత్రం అందచేసి, ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం చక్రవర్తి మాట్లాడుతూ తనపై నమ్మకంతో విశాఖ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు దువ్వారపు రామారావు, విశాఖ జిల్లా అధ్యక్షుడు పి రవి,ప్రధాన కార్యదర్శి వి నూకరాజు లకు ధన్యవాదాలు తెలిపారు.బీసీ కులాల అభ్యున్నతికి, సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని చక్రవర్తి తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు,కార్యకర్తలు, శ్రేయోభిలాషులు చక్రవర్తి కి అభినందనలు తెలిపారు.

## అత్యంత వైభవంగా ధన్వంతరి వ్రతం



జగదాంబ, అక్టోబర్, 30, ప్రభాతవార్త

ఆర్కేబీచ్ దరి పాండురంగ స్వామి దేవాలయంలో లయన్స్ ఇంటర్నేషనల్ వి.ఎస్.పి నార్త్ ఈస్ట్ వనిత లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ధనత్రయోదశి మరియు ధన్వంతరి జయంతి సందర్భంగా మంగళధ్వని వేదమంత్రములతో వేదొక్తముగా సాంప్రదాయ రీతిలో ఆగమశారద వేద పండితులు బ్రహ్మ శ్రీ కృష్ణశర్మ వారి బృందం కన్నుల పండువగా శ్రీ ధన్వంతరి వ్రతాన్ని నిర్వహించారు . 250 మంది మహిళలు ధన్వంతరి వ్రతంలో పాల్గొని వ్రతాన్ని ఆచరించారు . తదుపరి వేద పండితులు కృష్ణశర్మ ధన్వంతరి వ్రతం యొక్క విశిష్టతను పాల్గొన్న వారందరికీ తెలిపారు . కార్యక్రమ చైర్పర్సన్ వంకాయల నిర్మల లోకకల్యాణార్థం విశ్వ శ్రేయస్సును ఆకాంక్షిస్తూ శ్రీ ధన్వంతరి వ్రతాన్ని నిర్వహించామని అన్నారు . ధన్వంతరి వ్రతాన్ని ఆచరించడం వల్ల పరిపూర్ణమైన ఆరోగ్యం లభించడమే కాకుండా సర్వసంపదలతో కూడిన లక్ష్మీ కటాక్షం కలుగుతుందని తెలిపారు . కార్యక్రమ చైర్పర్సన్ వి సాయినిర్మల , ఎం శుభాదేవి , సంస్థ అధ్యక్షులు ఎస్ సాధన , కార్యదర్శి వి అనురాధ , కోశాధికారి టి ఏ మంగమ్మ , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ ఇవో , ఆలయ అర్చకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### విశాఖ జిల్లా బీసీ సమైక్య సంక్షేమ సంఘం

## కార్యనిర్వహణ అధ్యక్షునిగా నరవ పైడిరాజు

జగదాంబ, అక్టోబర్, 30, ప్రభాతవార్త



నిన్న అల్లూరి సీతారామరాజు ఫంక్షన్ హాల్ డాబా గార్డెన్ లో జరిగిన విశాఖ జిల్లా బీసీ సమైక్య సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవంలో రాష్ట్ర ఎక్సైంజ్ మంత్రివర్యులు బీసీ నాయకులు కొల్లు రవీంద్ర గారు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీ భరత్ గారు రాష్ట్ర బీసీ కులాల అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు దువ్వరపు రామారావు గారు విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు కిలిడి నాగార్జున గారు విశాఖ పార్లమెంటు అధ్యక్షులు గండి బాబ్జి గారు తెలుగుదేశం నాయకులు దాడి రత్నాకర్ గారు ముఖ్య అతిథులుగా అధ్యక్షులుగా పెబ్బిలి రవికుమార్ ని నియమించగా కార్యనిర్వాణాధ్యక్షులుగా గతంలో బీసీ సంఘం నాకు ప్రధాన కార్యదర్శిగా వర్కింగ్ అధ్యక్షులుగా ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని నూతనంగా ఏర్పడిన విశాఖ జిల్లా బీసీ సమైక్య సంక్షేమ సంఘం నకు నానువాన్ని దృష్టిలో పెట్టుకొని బాధ్యతగల వర్కింగ్ అధ్యక్షులుగా ఇచ్చినందుకు బీసీ నాయకులు దువ్వరపు రామారావు గారికి అధ్యక్షులు పెబ్బిలి రవికుమార్ గారికి ధన్యవాదాలు తెలియజేసినవి

## టపాసులతో మన వినికిడి శక్తిని కోల్పోవద్దు

### - డాక్టర్ బి. రామకృష్ణ, ఇ ఎన్ టి వైద్య నిపుణులు, కెజిహెచ్

జగదాంబ, అక్టోబర్, 30, ప్రభాతవార్త




టపాసులతో మన వినికిడి శక్తిని కోల్పోవద్దు అని కెజిహెచ్ విశ్రాంత ఇ ఎన్ టి వైద్య నిపుణులు డాక్టర్ బి. రామకృష్ణ కోరారు. బుధవారం ఉదయం ఎంవిపి కాలనీ లోని ఎస్ వివి పి డిగ్రీ కళాశాలలో బాలవికాస్ ఫౌండేషన్ నిర్వహించిన బాణాసంచా అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. అతిగా శబ్ద కాలుష్యానికి గురయ్యే కొద్ది వినికిడి శక్తిని మనం కోల్పో తామన్నారు. 85 డెసిబల్స్ కి మించి శబ్దం తట్టుకునే శక్తి మనకు లేదన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ శబ్ద కాలుష్యానికి కారకులు కారాదు. ఇతరులు శబ్ద కాలుష్యం కలిగించకుండా చూడాలని కోరారు. గుండె జబ్బు ఉన్న వారికి ఈ శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యము ప్రాణాపాయస్థితికి కారణమవుతాయన్నారు. బాణాసంచా కాల్చకుండా ఉండె వారికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు . ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ పర్యావరణ హితంగా దివ్వెల పండుగ నిర్వహించాలని కోరారు. మనం చేసే బాణాసంచా కాలుష్యం మానవాళికి, సమస్త జీవరాశికి హానికరమని వివరించారు. బాలవికాస్ ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి అని కోరారు. బాణాసంచా మోతలతో నగరవాసులకు హాని కలిగించ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బాబ్జి, సిఫా సంస్థ సిఇఒ డాక్టర్ శశి ప్రభ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, వైస్ ప్రిన్సిపాల్ అప్పారావు, ఇంగ్లీష్ లెక్చరర్ రాణి ప్రియాంక తదితరులు మాట్లాడారు

## నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శం

### రన్ ఫర్ యూనిటీలో పాల్గొన్న సీపీ శంఖబ్రత బాగ్చి








విశాఖ క్రైం, అక్టోబర్, 30, ప్రభాతవార్త

నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శమని నగర పోలీస్ కమిషనర్ అన్నారు..నగరంలోని వుడా చిల్డ్రన్ ఎరీనా కూడలి నుండి సర్క్యూట్ హౌస్ వద్ద గల పటేల్ జంక్షన్ వరకూ నిర్వహించిన ఐక్యత ర్యాలీ (రన్ ఫర్ యూనిటీ) లో ఆయన పాల్గొని అధికారులు, సిబ్బంది తో పాల్గొని, అందరిలో ఐక్యత స్ఫూర్తి నింపారు.ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఉక్కు మనిషిగా, స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి కృషి చేసి ఉక్కు మనిషి గా సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు పొందారన్నారు. యువత అహింసా సిద్ధాంతాలతో ముందుకు నడవాలని, దేశ సమగ్రతకు, ఐక్యతకు , రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని నగర కమిషనర్ పిలుపునిచ్చారు.అనంతరం నగర సిపి డా.శంఖబ్రత బాగ్చి నగర పోలీసు అధికారులు, సిబ్బందితో దేశ ఐక్యతకు, అంతర్గత భద్రతకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించారు.

## చేనేత వర్గానికి అండగా కూటమి ప్రభుత్వం

### ఆర్థిక సామాజిక వైద్య విద్యా రంగాలలో ప్రాధాన్యత - ఏపీ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, అక్టోబర్, 30, ప్రభాతవార్త



రాష్ట్రంలోని చేనేత వర్గానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం గాజువాక తెదేపా కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర కన్వీనర్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఏపీ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు ఆధ్వర్యంలో వానపల్లి జగ్గారావు,డాక్టర్ రాజు, చుక్కల శశిధర్ కలిసి చేనేత వర్గాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని,సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. రాష్ట్రంలో ఉన్న సమస్త చేనేతల అభివృద్ధిల కోసం నూతన టెక్నాలజీతో రాష్ట్రములో చేనేతల ప్రాంతములలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహకారంతో చేనేత వృత్తిని అభివృద్ధి చేయాలని ,చేనేత వృత్తిలో ఉన్న చేనేతలకు నేతన్న నేస్తం,పెన్షన్ ఇవ్వాలని, చేనేత యువతకు చేనేత సమాజానికి నూతన టెక్నాలజీతో క్లస్టర్లు ఏర్పాటు చేసి ఆదుకోవాల్సినదిగా కోరుతూ వినతి పత్రాన్ని అందజేసి పలు సమస్యలను పల్లా దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేనేత వర్గానికి ఆర్థిక,సామాజిక,విద్యా, వైద్య రంగాలలో అధిక ప్రాధాన్యత కల్పించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుందని అన్నారు. తెదేపా ప్రభుత్వం గతంలో కూడా చేనేత వర్గానికి అన్ని విధాలుగా ఆదుకుందని అన్నారు. చేనేత వర్గం ఎప్పుడు తెదేపాతోనే ఉన్నారని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

## కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో జాగరూకత అవగాహన సదస్సు



ఆనందపురం, అక్టోబర్, 30, ప్రభాతవార్త

భారతీయ ప్రభుత్వం ఆదేశాలు మేరకు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఆనందపురం ఉన్నత పాఠశాలలో బుధవారం జాగరూకత అవగాహన వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా నిజాయితీ సంస్కృతి ద్వారా దేశ శ్రేయస్సు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహకంగా పాల్గొని అవినీతి – ఎదుర్కోవలసిన విధానం అనే అంశంపై చర్చ జరిపారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ దాసరి శరత్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. కె. పట్నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో విధులు నిర్వర్తించడం గొప్ప బాధ్యతే

### విఎంఆర్డిఏ సంయుక్త కమీషనర్ కార్యదర్శి రమేష్



విశాఖపట్నం, అక్టోబర్, 30, ప్రభాతవార్త

అంకిత భావంతో విధులు నిర్వర్తించడం గొప్ప బాధ్యతే అని విఎంఆర్డిఏ సంయుక్త కమీషనర్, కార్యదర్శి రమేష్ అన్నారు..బుధవారం విఎంఆర్డిఏ సమావేశ మందిరంలో జరిగిన పదవీ విరమణ సభలో ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లపాటు అటెండర్ గా సేవలందిస్తూ ఇవాళ పదవీ విరమణ చేసిన మామిడి రాజారావు పనిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగి, విభాగాధిపతుల అధికారుల మన్ననలను పొందుతూ, తనకు అప్పచెప్పిన పనులను ఎప్పటికప్పుడు అంకిత భావంతో సర్వీస్ మొత్తం పూర్తి చేసారని కొనియాడారు. ఆయనను అందరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళాలని అన్నారు. తదనంతరం పూలమాల దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారులు నాగభూషణం, కార్తీక, అధికారులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా ధూమ్ ధామ్

### చేతన్‌కృష్ణ, హెబ్బా పటేల్‌ల ధూం ధాం ప్రేమకథ.. - నిర్మాత రామ్ కుమార్

విశాఖపట్నం, అక్టోబర్, 30, ప్రభాతవార్త




ఫస్ట్ ర్యాంక్ రాజు ఫేం హీరో చేతన్‌కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నటించిన లవ్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటైర్టైనర్ 'ధూం ధాం' చిత్రం బృందం విశాఖ లో సందడి చేసింది. ఈ సినిమాకు సాయికిశోర్ మచ్చా దర్శకుడు. ఎం.ఎస్.రామ్‌కుమార్ నిర్మాత. మద్దిలపాలెం సీ ఎమ్ ఆర్ సెంట్రల్లో సినిమా ప్రీమియర్ షో నేడు ప్రదర్శించారు. షో అనంతరం చిత్ర బృందం మీడియాతో మాట్లాడారు. నిర్మాత ఎం.ఎస్. కుమార్ మాట్లాడుతూ, దూం ధాం దీపావళి నవంబర్ 8 న విడుదల చేస్తాం అని తెలిపారు. ఈ సినిమా కాకినాడ, హైదరాబాద్ పోలాండ్ దేశంలో షుటింగ్ చేశామని చిన్న సినిమాలో ఎందరో పెద్ద నటులు వున్నారన్నారు. పోలాండ్ లో 21 రోజుల పాటు షుటింగ్ చేశాం అని. కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అన్నారు. గతంలో విజయ వంతం అయినా సినిమాలు డి, వెంకీ, దూకుడు, రచయిత గోపి మోహన్ మా సినిమాకి కథ, స్కీన్ ప్లే అందించారని. పూర్తి వినోదాత్మక చిత్రం అన్నారు. కుటుంబ ప్రేక్షకులు ఆదరణ పొందుతోంది అన్నారు. ఈ చిత్ర దర్శకుడు గతంలో కో డైరెక్టర్ గా పని చేశారని. జేమ్స్ బాండ్ సినిమా తీశారన్నారు. నా సామి రంగా దర్శకుడు విజయ్ బెన్ని కొరియో గ్రఫి చేసిన ఆఖరి సినిమా ఇదే అన్నారు. ఈ చిత్రంలో విజయ్ బెన్ని నృత్యాలు ఆకట్టుకుంటాయన్నారు. హీరోయిన్ హెబ్బ పటేల్ నటన హైలైట్ అవుతుంది అన్నారు. నటుడు నవీన్ మాట్లాడుతూ, జేమ్స్ బాండ్ తొలి సినిమా అన్నారు. ఈ సినిమా కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అన్నారు. తాను అల్లుడు శ్రీను సినిమాలో విలన్ కొడుకుగా నటించాను అని గుర్తు చేశారు. ఇటీవల విడుదల అయిన విశ్వం సినిమాలో టెర్రరిస్టు పాత్రలో కనిపించాను అని గుర్తు చేశారు. రచయిత గోపీ మోహన్ మాట్లాడుతూ, అందరూ చూడదగ్గ సినిమా అన్నారు. వినోదం కొత్తగా వుంటుంది. బెనర్జీ, వెన్నెల కిషోర్ శ్రీనివాస్, గోప రాజు పాత్రలు బాగా పండాయి అన్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు చెరువు రామ కోటయ్య మాట్లాడుతూ, సినిమా ప్రి వ్యూ షో చూసిన తరువాత నిజంగా దూమ్ ధాం అన్నట్టుగా వుంది. తండ్రి కొడుకుల ప్రేమ కథ దీపావళి ముందు రావడం దంతోషకరం అన్నారు. విశాఖ కు చెందిన హీరో చేతన్ కృష్ణన్ బాగా నటించారు అని కొనియాడారు. సినిమా విజయ వంతమ వుతుంది అన్నారు. అమెరికాలో వుండే నిర్మాత రాం కుమార్ ఎందరో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతున్నారు అని ప్రశంసించారు.

## చిన్న సినిమా పెద్ద సక్సెస్

విశాఖపట్నం, అక్టోబర్, 30, ప్రభాతవార్త



ఈ నెల 25 తేదీన విడుదలైన ఎంత పని చేశావ్ చంటి సినిమా 50 థియేటర్లు లలో విజయఢంకా మోగించింది . ఈ సందర్భంగా సినిమా సక్సెస్ మీట్ నీ వైజాగ్ శ్రీ వేంకటేశ్వర థియేటర్ నందు అంగ రంగ వైభవంగా అతిరథ మహారథులు సమక్షంలో కన్నుల పండుగగా జరిగింది.. అనంతరం ఈ చిత్ర హీరో శ్రీనివాస్ ఉలిశెట్టి మాట్లాడుతూ హీరో గా నా మొదటి చిత్రం అయినప్పటికీ నాకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్ ఉదయ్ కుమార్ %డ% లడ్డే బ్రదర్స్ కి కృతజ్ఞతలు చెప్పారు. ఈ చిత్రంలో నాకు ఎంతగానో సపోర్ట్ చేసిన నటులకు , టెక్నీషియన్స్ కు, సాంకేతిక నిపుణులకు, ప్రేక్షక దేవుళ్ళకు, ఆత్మీయులకు , కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. ప్రతీ మనిషిలోనూ ఇద్దరు వ్యక్తులు ఉంటారని అంతర్మధనం లో ఉండే వ్యక్తి ఆలోచనలు ఏ విధంగా ప్రవర్తిస్తాయి అనేది ఈ సినిమా కథ అని డైరెక్టర్ ఉదయ్ ప్రేక్షకులకు కళ్ళకు కట్టినట్లు చూపించారని హీరో శ్రీనివాస్ అన్నారు. డైరెక్టర్ ఉదయ్ మాట్లాడుతూ ఈ సినిమా సక్సెస్ నా బాధ్యత ఇంకా పెంచింది అని , ఈ సినిమా ఇంత సక్సెస్ అవ్వడానికి మా హీరో శ్రీనివాస్ ఉలిశెట్టి ప్రమోషన్స్ తోడయ్యాయి అని , హీరోగా మంచి టాలెంట్ , డెడికేషన్ ఉన్న వ్యక్తిని సెలెక్ట్ చేసుకున్నానని , ఈ సినిమాలో అందరూ సహకరించి సినిమా సక్సెస్ లో భాగం అయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. బేనర్ పై నిర్మించిన ఈ చిత్రం సక్సెస్ మీట్‌లో హీరో శ్రీనివాస్ ఉలిశెట్టి , నిహారిక కేశవ్ , పటాన్ జిలాన్ ఖాన్, . త్రినాధ్ , అమ్మరాజు, బాస్కరాచారి, నవ్వుల దామోదర్, రాజు, .శ్రీనివాస్, దుర్గా ప్రసాద్ కో.డైరెక్టర్ .సూర్యనారాయణ, దావళేశ్వరావు, బాబురావు , . ఆర్టిస్ట్ మేనేజర్ ఆంజనేయులు, ప్రసాద్, నూకరాజు , రవి ,. నాగరాజు , మ్యూజిక్ పవన్ సిద్దార్థ్ , లిరిక్స్ శివాజీ, కథ మధు, శ్యామ్, ఆది సంతోష్ ,సహ నిర్మాత రాము ,నిర్మాతలు లడ్డే బ్రదర్స్ , స్క్రీన్ ప్లే డైరెక్షన్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడపండి.

### జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి

నర్సీపట్నం అక్టోబర్, 30 ప్రభాతవార్త



జీవీఎంసీలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం ప్రతి ఉద్యోగికి తప్పనిసరని, ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది లాంటిదని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీలో వివిధ హోదాలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న నలుగురు జీవీఎంసీ ఉద్యోగులను ఆయన సన్మానించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారు జివిఎంసిలో సుదీర్ఘకాలం ప్రజల కొరకు ఎన్నో సేవలు అందించారని, రోజులో తన కుటుంబం కంటే తమ సంస్థ కొరకు అంకితమై సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని వారి విధుల నిర్వహణను కొనియాడారు. తదుపరి ఉద్యోగ విరమణ పొందిన టాక్స్ కలెక్టర్ ఎం.వి. రాజేశ్వరి దేవి, టర్న్ కాక్ బి. గోవిందు, మినిమం టైం స్కేల్స్ ఉద్యోగులు ఎస్ .సత్యవతి , కె .అఖిలేశ్వరి లను అదనపు కమిషనర్ పూలమాలతో సత్కరించారు.అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ సొమ్మును 25 లక్షల 36 వేలరూపాయలను ఆయన అందించారు.ఈ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసరు అప్పలనాయుడు, పర్యవేక్షకులు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పలు శాఖల అధికారులు**

**సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని సూచన**

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు**

వివరాలు 8లో..

## బాలికపై 60 ఏళ్ల వృద్ధుడు లైంగిక దాడి?

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాలిక తల్లిదండ్రులు**



**అనకాపల్లి, అక్టోబర్, 30, ప్రభాతవార్త**

మైనర్ బాలికపై 60 ఏళ్ల వృద్ధుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన అనకాపల్లిలో సంచలనం రేకెత్తించింది. మంగళవారం రాత్రి జరిగిన ఈ సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గవరపాలెం సంతోషిమాత కోవెల సమీపంలో శ్రీరామ మూర్తి అనే 60 ఏళ్ల వృద్ధుడు తన ఇంటి ఎదురుగా ఉన్న 16 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించడంతో బాలిక గట్టిగా కేకలు వేసింది. కేకలు విని స్థానికులు పరుగున వచ్చి బాలికను కాపాడారు.

తరువాయి 8లో..

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి.. అసాధారణ అవకాశాలు

- ఐ.టి. క్యాపిటల్గా రూపుదిద్దుకోనున్న విశాఖ
- అమెరికా సభలో ఐటీ శాఖ మంత్రి లోకేష్ వెల్లడి





**అల్లిపురం, అక్టోబర్, 30, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ విస్తృత అభివృద్ధికి అసాధారణమైన అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న లోకేష్ ప్రముఖ ఐటీ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్లో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న మెరుగైన అవకాశాలను వారికి వివరించి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అడుగులు ముందుకు వేయాలని కోరారు. ఈ సందర్భంగా అమెరికాలోని వివిధ పారిశ్రామిక దిగ్గజాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ, అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాలని లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. 2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన ప్రణాళికతో ముందుకు వచ్చామని చెప్పారు. ఇందులో భాగంగానే అనంతపురంలో కియా కార్ల కంపెనీ ఏర్పాటు అయిందని, అలాగే చిత్తూరులో టిసిఎల్, విశాఖ నగరంలో మరిన్ని ఐటి కంపెనీలను తీసుకు రాగలిగామని లోకేష్ వెల్లడించారు. దేశంలోని బెంగళూరు, గోవా తదితర ప్రముఖ నగరాలు సైతం విశాఖ నగరం ముందు అవి చిన్నగానే కనిపిస్తాయని అన్నారు .ఇక్కడ మానవ వనరులను సక్రమంగా వినియోగించుకుంటే విశాఖ నగరం ఐటీ క్యాపిటల్గా త్వరలోనే రూపాంతరం చెందుతుందని

- తరువాయి 8లో..

## 35 వార్డులో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పర్యటన

**వార్డులో సమస్యలు వద్దకు అధికారులతో స్వయంగా వెళ్లి పర్యటించిన ఎమ్మెల్యే**



**విశాఖపట్నం, అక్టోబర్, 30, ప్రభాతవార్త**

ఈరోజు 35వ వార్డులో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు స్థానిక జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ,అధికారులతో కలిసి వార్డులో పర్యటించారు వార్డులో పర్యటించిన సందర్భంగా అనేక సమస్యలు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారికి దృష్టికి తీసుకువచ్చారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ , మంచినీటి సరఫరా పై అధికారుల తో అధికారులతో చర్చించి, సమస్యలను వెంటనే పరిష్కారం చూపాలని ఆదేశించారు. దుర్గాలమ్మ గుడి ఆధునీకరించి, ఆర్చ్ నిర్మాణం, డ్రింకింగ్ వాటర్ సదుపాయం కల్పించాలని ,పూర్ణ మార్కెట్ ఆధునీకరణ తో పాటు ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు చేపట్టాలని, మున్సిపల్ స్టేడియం ప్రజా అవసరాలు అనుగుణంగా

తరువాయి 8లో..

## మునగపాక హైస్కూల్ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన

**కార్యక్రమంలో పాల్గొన్నతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ**



తరువాయి 8లో..

## 29వ అఫీషియల్ డెలిగేషన్లో ఎంపికైన విజయసాయిరెడ్డి



8 లో

## బీచ్ తీర ప్రాంతాన్ని, కాపులుప్పాడను పరిశీలించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్

**విశాఖపట్నం, అక్టోబర్, 30, ప్రభాతవార్త**



విశాఖ నగర సముద్ర తీర ప్రాంతాన్ని కలుషితం కాకుండా మరింత పరిశు భ్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ఆర్.కె.బీచ్ పరిసర ప్రాంతాలను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ మాట్లాడుతూ బీచ్ లో కాలువలు, గెడ్డలు ద్వారా సముద్రం లోనికి చేరే మురుగు నీరు ఒక కిలోమీటర్ వరకు పైపులైను ద్వారా చేరేలా చర్యలు చేపట్టాలని, తద్వారా సముద్ర తీర ప్రాంతం దుర్వాసన రాకుండా పరిశుభ్రంగా ఉంటుందని కమిషనర్ కు సూచించగా:, నగరం లో సీవరేజ్ ట్రీట్ ప్లాంట్లు డిసెంబరు 2024 కు ఒకటి ఆగస్టు 2025 నాటికి ఒకటి సిద్ధం చేసి మురుగు నీరును సముద్రం లోనికి శుద్ధి చేసి విడుదల చేసే ప్రక్రియ త్వరలో జరుపుతామని కమిషనర్ చైర్మన్ కు తెలిపారు.అనంతరం చైర్పర్సన్ కాపులుప్పాడ

- తరువాయి 8లో..

## జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో ... దీపావళి పండుగ జరుపుకోవాలి

**నగర పోలీసు కమీషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి**

**బాణసంచా దుకాణాల వద్ద భద్రతా ప్రమాణాలను పరిశీలించిన సీపీ**



**విశాఖ క్రైం, అక్టోబర్, 30, ప్రభాతవార్త**

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రజలకు సూచించారు. బుధవారం బాణాసంచా దుకాణాల వద్ద ఆటన భద్రతా ప్రమాణాలను పరిశీలించారు.అనంతరం ప్రజలను ఉద్దేస్తూ ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తప్పనిసరిగా పెద్ద వాళ్ళు/తల్లితండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. బాణాసంచా కాల్చేటపుడు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఇంటిలోపల బాణాసంచా కాల్చరాదన్నారు. టపాకాయలను చేతిలో పెట్టుకొని కాల్చకూడదని, కొవ్వొత్తి, అగరబత్తి లాంటివాటిని

8 లో..



### పర్యావరణహిత దీపావళి ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని.......

# సన్‌లో ఘనంగా 'ఫ్రీ దివాళి' వేడుకలు

### ప్రత్యేక ఆకర్షణగా సాంప్రదాయ వస్త్రధారణ







జగదాంబ, అక్టోబర్, 30, ప్రభాతవార్త

పర్యావరణహిత దీపావళి ప్రతి ఒక్కరు జరుపుకోవాలని తద్వారా మనమంతా ఆరోగ్యకరంగా ఉండేందుకు దోహదపడుతుందని సన్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సన్ క్యాంపస్లో ' ఫ్రీ దివాలి ' వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. తెలుగు సాంప్రదాయమైన వివిధ రకాల 21 వెరైటీలు వంటకాలను ప్రదర్శించారు. పర్యావరణహిత దీపావళి టపాసులు కాల్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక భావాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఆశా జాస్తి మాట్లాడుతూ ప్రస్తుత తరం విద్యార్థినీ విద్యార్థులకు మన చరిత్ర, విశిష్టత గురించి తెలియజేయడమే తమ ముఖ్య ఉద్దేశమన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం ఆవశ్యకత మనందరిపై ఉందన్నారు. మన సాంప్రదాయాన్ని గౌరవించుకోవడం ద్వారా భవిష్యత్తు తరాలకు పండుగలు విశిష్టతను తెలియజేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

## శిష్ట కరణాల సమస్యలపై మంత్రి కొల్లు రవీంద్రకు వినతి



విశాఖపట్నం, అక్టోబర్, 30, ప్రభాతవార్త

శిష్ట కరణాలు ఆంధ్రప్రదేశ్ లో ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు శిష్ట కరణాల సామాజిక వర్గం ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం గోపాలపట్నం వద్ద నున్న పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి గణబాబు క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శిష్టకరణాల సామాజిక వర్గం ప్రతినిధులు పాల్గొని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ గనులు శాఖా మంత్రి, అనకాపల్లి ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర ని మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు తెలియజేసారు. ఓబిసి,పేదలకు ఇళ్లు, విశాఖపట్నం సుమారు లక్ష జనాభా గల శిష్ట కరణాలలలో వెనుక బడిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి కొల్లు రవీంద్రకు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనువాసరావుకు,పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబుకు వినతి పత్రంఅందజేసినట్లు, మంత్రిసానుకూలంగా స్పందించారని తెలియజేసారు. అనంతరం మంత్రిని ఘనంగా సత్కరించారు. వినతి పత్రంఅందజేసినవారిలో శిష్ట కరణం రాష్ట్ర ప్రతినిది అక్కుమహంతి రాజా విశాఖపట్నం ప్రతినిదులు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు,ప్రతాపరావు ,శ్రీనువాసరావు,చక్రదరమహంతి, కవిత, మంత్రి వెంకటరావు, తదితరులు ఉన్నారు.

### శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర

# ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పలు శాఖల అధికారులు

### సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని సూచన

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు





విశాఖపట్నం, అక్టోబర్, 30, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు, ఆంధ్రుల ఆరాధ్య దేవత విశాఖపట్నం బురిజుపేట లో కొలువుతీరిన శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర ఉత్సవాలు 2.12. 24 నుండి 30.12.24 వరకు నిర్వహించబోవు సందర్భంలో ఏర్పాట్ల విషయమై స్థానిక శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు నేడు దేవాలయముకు విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి ,ఇతర అధికారులతో దేవాలయ ప్రాంగణంలో క్యూలైను ,బయటకు వెళ్లి మార్గము, రహదారులను పరిశీలించి గత ఉత్సవం దృష్టిలో ఉంచుకొని క్షుణ్ణంగా పరిశీలించి అవసరమమైన ఏర్పాట్లు చేయుటకు వారి యొక్క ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పలు సూచనలు చేశారు. అదేవిధంగా మార్గశిర మాసంలో భక్తులు అధిక సంఖ్యలో శ్రీ అమ్మవారిని దర్శించుకున్న అవకాశం ఉన్నందున, వారికి కనీస వసతులులైన క్యూలైన్లు చలువ పందులు త్రాగునీరు సరఫరా మహిళల ఉన్నవి ఏర్పాట్లు చేయమని సూచించారు. ఎన్నడూ లేని విధంగా , సామాన్య భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి దేవుడు బాబు , %ఏఱ% సింహాద్రి నాయుడు, స్థానిక కార్పొరేటర్ నరసింహా చారి, పోలీసు అధికారులు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కే శోభారాణి ,కార్యనిర్వాహ ఇంజనీర్ సిహెచ్ వి రమణ, సహాయ కార్యనిర్వాహణాధికారి తిరుమలేశ్వర్రావు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బాలికపై 60 ఏళ్ల వృద్ధుడు లైంగిక దాడి

(మొదటి పేజీ నుంచి)

బాలిక బామ్మ వృద్ధుడైన శ్రీరామమూర్తి ఇంట్లో పని చేస్తూ ఉంటుంది. మంగళవారం రాత్రి మీ మనవరాలిని ఒకసారి ఇంటికి పంపు పని ఉంది అని వృద్ధుడు చెప్పడంతో బామ్మ మనవరాలిని పంపింది. బాలిక పై లైంగిక దాడికి ప్రయత్నించడంతో భయంతో కేకలు వేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాలిక కుటుంబ సభ్యులు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో సీఐ విజయ్ కుమార్ కేసు నమోదు చేసి వృద్ధుడుని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అసాధారణ అవకాశాలు



(మొదటి పేజీ నుంచి)

అన్నారు. ఏపీలో, మరీ ముఖ్యంగా విశాఖ నగరంలో అధిక సంఖ్యలో ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయని, ఆయా కళాశాలల నుంచి ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో నైపుణ్యతతో కూడిన యువత బయటకు వస్తోందని, వీరికి ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు కల్పించడం ద్వారా ఐటీతోపాటు మరిన్ని పరిశ్రమలను ఇక్కడ తీసుకువచ్చేందుకు అవకాశాలు ఉన్నాయని లోకేష్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా 300 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు సిద్ధంగా ఉన్నారని, మన రాష్ట్రంలో 100 బిలియన్ డాలర్లతో ఏ.ఐ. రంగాన్ని అభివృద్ధి చేస్తామని, అంతేకాకుండా ఏఐ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయడానికి సన్నహాలు చేస్తున్నామని ఆయన వివరించారు ఏ. ఐ హెల్త్, ఏ.ఐ పాలిటిక్స్ ఏ.ఐ ఎంటర్టైన్మెంట్ వంటి అనేక రంగాలను మన రాష్ట్రంలో అభివృద్ధి చేసి, దేశంలోనే అత్యంత శక్తివంతమైన నగరంగా విశాఖను తీర్చిదిద్దాలన్నది తమ ప్రభుత్వ అభిమతమని లోకేష్ చెప్పారు. భావితరాలకు ఆంధ్ర ప్రదేశ్, మరి ముఖ్యంగా విశాఖ నగరం వెన్నుదన్నుగా నిలుస్తుందని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

## 35 వార్డులో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పర్యటన

(మొదటి పేజీ నుంచి)





ఆధునికరించి ప,రిసరాల ప్రాంతాల్లో శుభ్రపరచాలని, గణేష్ పాఠశాల పక్కన 650 గజాల స్థలంలో సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని, రెడ్డి కమ్యూనిటీకి ఆంజనేయస్వామి గుడి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో సామాజిక భవనం ఏర్పాటు చేయాలని, కల్లుపాకలు ఏరియాలో సామాజిక భవనం ఆధునికరించి ,అదనపు అంతస్తు నిర్మించాలని ,గాజుల మీద దుర్గ మాంబ సామాజిక భవనంలో ఫస్ట్ ఫ్లోర్ నిర్మించాలని ,లక్ష్మీ నగర్ హౌసింగ్ స్కీం తొపాటు ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని, జనతాబజార్ కాంప్లెక్స్ శిథిలావస్థలో ఉన్నందున దానినీ పడగొట్టి కొత్త కాంప్లెక్స్ నిర్మాణం చేయాలని, వెజిటేబుల్ మార్కెట్ దగ్గర గణేష్ ఆలయం ఆధునీకరణ చేయాలని,పెరికి వీధి రామాలయం సందులో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని , కల్లుపాక వెలుపుల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మేథర్ వీధి యొక్క తాగునీటి సమస్య పరిష్కరించాలని, పండా వీధి అంగన్వాడి కేంద్రం ఆధునికరించాలని , గణేష్ పాఠశాల ఆధునీకరణ చేసి ,ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని, కొత్తరోడ్ ఏరియాలో ఉన్నా డంపింగ్ యార్డు వలన్ ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటిని బయటికి తరలించాలని,ఎమ్మెల్యే వంశీకృష్ణ గారి దృష్టికి తీసుకువచ్చారు. కార్యాలయంలో వంశీకృష్ణ గారు మాట్లాడుతూ ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ, ఎన్నికల ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లు, టిడిపి ,బిజెపి, జనసేన వార్డు అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునగపాక హైస్కూల్ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన

ఎలమంచిలి, అక్టోబర్, 30, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ కి 9 లక్షలు ఏపీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు కావడం జరిగింది. ఆ నిధులతో హై స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మించుటకు కూటమి నాయకులు నిర్ణయించారు. ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ గారు, మునగపాక మండలం జనసేన పార్టీ ప్రెసిడెంట్ టెక్కలి పరశురాం గారు, మునగపాక తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ గారు, జనసేన నాయకులు బొడ్డేడ అప్పలనాయుడు గారు, టిడిపి నాయకులు విల్లూరి నర్సింగరావు గారు, భీము నాయుడు గారు, ఆడారి లక్ష్మణరావు, జనసేన నాయకులు సూరిశెట్టి అప్పలనాయుడు, హై స్కూల్ కమిటీ చైర్మన్ సూర్య చంద్రరావు గారు , భీలా లక్ష్మణరావు, కాశి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బీచ్ తీర ప్రాంతాన్ని, కాపులుప్పాడను పరిశీలించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్



(మొదటి పేజీ నుంచి)



డంపింగ్ యార్డ్, జిందాల్ వేస్ట్ టు ఎనర్జి ప్లాంటును జివిఎంసి అధికారులు, జిందాల ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ప్లాంట్ కు విశాఖ నగరం తో పాటు విజయనగరం, శ్రీకాకుళం, నెల్లిమర్ల ప్రాంతాల నుండి రోజుకు 1100 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను సేకరించి విద్యుత్ తయారి ప్రక్రియ జరుపుతున్నామని చైర్మన్ కు అధికారులు వివరించారు. ప్లాంట్ యొక్క పనితీరును పవర్ పాయింట్ ప్రెజింటేషన్ ద్వారా జిందాల్ ప్రతినిధులు వివరించారు. అనంతరం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ ను డంపింగ్ యార్డు వద్ద ర్యాగ్ పిక్కర్స్ తో మాట్లాడుతూ వారి పనితీరును వివరాలను అడిగి తెలుసుకొని వారి కొరకు ప్రత్యేకంగా ఒక షెడ్డును ఏర్పాటు చేయాలని జివిఎంసి పర్యవేక్షక ఇంజినీరు గోవిందరావుకు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్ కు చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమాలలో జివిఎంసి ప్రధాన ఇంజినీరు పి.శివప్రసాద్ రాజు, పర్యవేక్షక ఇంజినీరు కె.వి.ఎన్.రవి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జాయింట్ ఛీఫ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజినీరు కె.రమేష్, ఎన్విరాన్ మెంటల్ ఇంజినీరు పి.వి.ముకుందరావు, జోనల్ కమీషనర్లు కె.శివప్రసాద్, పి.సింహచలం, మల్లయ్యనాయుడు, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఏడుకొండలు, రత్నాకర్ రెడ్డి, దిలీప్, జిందాల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో ... దీపావళి పండుగ జరుపుకోవాలి



(మొదటి పేజీ నుంచి)

టపాకాయలు కాల్చుటకు వినియోగించాలన్నారు. కాలని టపాకాయలను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయకూడదని అది ప్రమాదకరమని హెచ్చరించారు. గాజు సీసాలు, ఇనుప రేకులతో కూడిన డబ్బాలలో బాణసంచా కాల్చడం చాలా ప్రమాదకరమన్నారు. గడ్డివాములు, గుడెసల వద్ద టపాకాయలు కాల్చరాదన్నారు. టపాసులు కాల్చేటప్పుడు ముందు జాగ్రత్తగా ఎల్లప్పుడు నీటితో నిండిన బకెట్ ను దగ్గర ఉంచుకొనవలెనని సూచించారు. రోడ్డు వెంబడి వెళ్ళే వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా టపాసులు కాల్చుకోవాలన్నారు. వైద్య శాలల వద్ద బాణాసంచా కాల్చరాదన్నారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే డైల్ 100, 101, 112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని సిపి ప్రజలకు సూచించారు. అలాగే పోలీస్ అధికారులను ఉద్దేస్తు మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.

## 29వ అఫీషియల్ డెలిగేషన్లో ఎంపికైన విజయసాయరెడ్డి

విశాఖపట్నం, అక్టోబర్, 30, ప్రభాతవార్త

ఈసంవత్సరం నవంబర్ 18 నుంచి 23 వరకు న్యూయార్క్ లో జరిగే ఐక్యరాజ్యసమితి (యూఎన్జీఏ) 29వ సమావేశానికి నాన్ అఫీషియల్ డెలిగేషన్లో భాగంగా ఎంపిక కావడం గౌరవంగా భావిస్తున్నాను అని ఎంపి వి.విజయసాయిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన దేశ ప్రధానమంత్రి నరేంద్రమెఆదీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈనేపథ్యంలో దేశ ఉపరాష్ట్రపతి లు ఈ అవకాశం కోసం జగ్దీప్ ధన్కర్ , వేదికపై భారతదేశానికి ప్రాతినిద్యం వహించడానికి , మన దేశా ప్రపంచ ప్రయెఆజనాలు , భాగస్వామ్యాలను పెంచే అర్థవంతమైన చర్చలలో పాల్గొనడానికి ఎదురు చూస్తున్నాను అని అన్నారు. ప్రపంచ వేదికపై బలమైన మరింత ప్రభావవంతమైన భారతదేశం కోసం మన సమిష్టి దర్శానికతకు దోహదం చేయడం ఒక గౌరవం అన్నారు.


# రైళ్ళలో చోరీలకు పాల్పడిన నిందితులు అరెస్ట్

### - రూ.10 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాదీనం



విశాఖ క్రైం, అక్టోబర్, 30, ప్రభాతవార్త

రైళ్ళలో చోరీలు చేసే నిందితులను రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు..ఎన్ఫోర్స్మెంట్ విధుల్లో భాగంగా ప్రభుత్వ రైల్వే డీఎస్పీ బి.మోహనరావు సూచనల మేరకు విశాఖపట్నం జి ఆర్ పి ఇన్స్పెక్టర్ సిహెచ్ ధనంజయ నాయుడు ఆధ్వర్యం లో ఎస్సై ఎస్ కే అబ్దుల్ మారూఫ్ ఇతర అధికారులు సిబ్బంది తో కలిసి విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నెం.8లో బుధవారం ముమ్మర తనికీలు నిర్వహించారు..ఈ మేరకు ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులు ను అదుపులోనికి తీసుకుని విచారించగా మాల్దా జిల్లా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రం కు చెందిన అతిఉర్ కబిరాజ్,షరీఫ్ హక్ ల గా గుర్తుంచారు. వారి వద్ద సరైన బిల్లులు లేని బంగారు ఆభరణాలు గుర్తించి వారిని విచారించగా, ఆ బంగారం ఆభరణాలు రైలల్లో ప్రయాణికులు పోగుట్టుకున్న వస్తువులు గా గుర్తించారు. వారివద్దనుండి సుమారు రూ.10 లక్షల విలువగల బంగారాన్ని స్వాదీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరిచారు.. ఈ రికవరీ లో పాల్గొన్న ఎస్సై ఎస్ కే అబ్దుల్ మారూఫ్ ,ఆర్పిఎఫ్ ఎస్సై బర్దెన్ వారి సిబ్బంధిని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ శ బి.మోహనరావు, జి ఆర్ పి ఇన్స్పెక్టర్ సిహెచ్ ధనంజయ నాయుడు అభినందించారు.



## అంగరంగ వైభవంగా "ఏపీ డబ్ల్యూ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్" దీపావళి సంబరాలు

### సభ్యులకు దీపావళి కానుకలు అందజేత - జర్నలిస్టుల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి

### గాజువాక ఏపీ డబ్ల్యూజెఎఫ్ యూనిట్ అధ్యక్షులు పితాని సూర్య ప్రసాద్



విశాఖపట్నం అక్టోబర్, 30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ గాజువాక ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం గాజువాక ఎస్ బి టి హెూటల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సౌత్ సబ్ డివిజన్ శాంతిభద్రతల విభాగం ఏసీపీ త్రినాథ్, విశిష్ట అతిథిగా రైజ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ అవినాష్ లు పాల్గొని సభ్యులకు దీపావళి కానుకగా క్రెకర్స్, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ టి త్రినాథ్ మాట్లాడుతూ ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. దీపావళి ని జరుపుకునేటప్పుడు భద్రతప్రమాణాలు పాటించాలని కోరారు. మిత్రులతో దీపావళి సంబరాలులో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ దీపావళి జర్నలిస్ట్ మిత్రులకు కుటుంబ సభ్యులకు,గాజువాక ప్రజలకు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథి రైజ్ హాస్పటల్ అధినేత డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో సతమతం అయ్యే జర్నలిస్టులు అందరు దీపావళి సంబరాలు జరుపుకోవడం అనందంగా ఉందని అన్నారు. మీడియా సభ్యులకు ఆరోగ్య పరంగా ఏ సమస్య వచ్చిన కుటుంబం మొత్తానికి ఉచిత వైద్యం అందజేస్తామని, దానిని మిత్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిత్రులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. గాజువాక యూనిట్ అధ్యక్షులు పితాని సూర్య ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధికి ఏపీ డబ్ల్యూ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ తరపున కృషి చేస్తానని అన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిస్కారానికి కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా గాజువాకలో జర్నలిస్టులకు భవనం నిర్మించేందుకు,భద్రతకోసంఇన్సూరెన్స్ కు కృషి చేస్తామని అన్నారు. అందరం ఐక్యంగా ఉంటే అన్ని హక్కులు సాధించుకుంటామని అన్నారు. బేదాభిప్రాయాలు వీడి అన్నదమ్ములాలా ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని, సమాజంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలు వెలుగులోకి తెచ్చి సమాజ శ్రేయస్సు కోసం జర్నలిజానికి పదును పెట్టాలని తద్వారా గొప్ప జర్నలిస్ట్ గా పేరు తెచ్చుకోవాలని భావి తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు నారాయణరావు,గౌరవ సలహాదారులు ఎల్.రాజు, ఎం కామేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు ఐ. కృష్ణమూర్తి, కే. పీ. నాయుడు, యూనియన్ కార్యదర్శి ఎన్. నాయుడు బాబు, ఉపాధ్యక్షుడు ఎం. గిరిబాబు, టి. రమణారావు, కార్యనిర్వాహక కార్యదర్శి బి శిరీష, లక్ష్మీనారాయణ బాలు, కోశాధికారి జి. రాంబాబు, సహాయ కార్యదర్శులు జి రాజు, సంతోష్, సిద్ధిక్, బ్రాడ్కాస్టింగ్ నాయకులు శశిభూషణరావు, ఏ. సురేష్, కార్యవర్గ సభ్యులు సిహెచ్ శ్రీనివాస్, ఆనంద్, గణేష్, సుధాకర్, పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.


## మనదేశం కోసం ఏమి చేశామని ప్రశ్నించుకోవాలి

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

### పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ "కొవ్వొత్తుల ర్యాలీ

విశాఖ క్రైం, అక్టోబర్, 30, ప్రభాతవార్త






మన దేశం కోసం ఏమి చేశామని ప్రతీ ఒక్కరూ ప్రశ్నించుకోవాలనీ విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. బుధవారం సాయంత్రం బీచ్ రోడ్ లో పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ "కొవ్వొత్తుల ర్యాలీ" ని నిర్వహించారు. విక్టరీ ఎట్ సీ వద్ద నుండి పోలీసు మెస్ వద్ద ఉన్న అమరవీరుల స్మృతి స్థూపం వరకూ నిర్వహించిన ఈ కొవ్వొత్తుల ర్యాలీలో పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ వారికి సంఘీభావం తెలుపుతూ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్మృతి స్థూపం వద్ద సిపి మాట్లాడుతూ పోలీసు శాఖ లో విధులు నిర్వర్తిస్తూ,పగలూ రాత్రీ పనిచేస్తూ ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కోసం, వారిని స్మరించుకుంటూ ఈ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించామన్నారు. త్యాగం చేసిన అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం ఎల్లవేళలా అండగా ఉండాలని, వాళ్ళు చేసిన త్యాగం మనకు ఎంతో స్ఫూర్తిదాయకం, మనం కూడా ఈ రోజు మన దేశం కోసం, మన రాష్ట్రం కోసం, మన నగరం కోసం ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధముగా ఉందామని ప్రతిజ్ఞ చేసుకుందాం, మరింత అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని ఈ సందర్భముగా ప్రతిజ్ఞ చేసుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) అజితా వేజెండ్ల, జాయింట్ సిపి(ఇంచార్జి) డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) డి.మేరి ప్రశాంతి ,నగర ఏ.డి.సి.పి లు, స ఏ.సి.పి లు, ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### ఏర్పాట్లపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, అక్టోబర్, 30, ప్రభాతవార్త



ఈ నెల 02వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని, సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఒకటో తేదీన శ్రీకాకుళం పర్యటన ముగించుకొని రెండో తేదీ ఉదయం ఎస్.కోట ప్రాంతంలో పర్యటిస్తారని, అనంతరం మధ్యాహ్నం బీచ్ రోడ్లోని కోస్టల్ బ్యాటరీకి హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని తెలిపారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా కలెక్టరేట్ కు చేరుకొని మీటింగు హాలులో జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహిస్తారని కావున ఇక్కడ సంబంధిత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు సెక్యూరిటీ పరమైన అంశాల్లో పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి ప్రయాణించే దారిలో రోడ్లపై బ్యానర్లు, విద్యుత్ తీగలు, పోస్టర్లు తొలగించాలని జీవీఎంసీ, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విశాఖ ఎయిర్ పోర్టు వద్ద స్వాగతం, వీడ్కోలుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ చేసుకోవాలని విశాఖపట్టణం ఆర్డీవోకు సూచించారు. కోస్టల్ బ్యాటరీ దగ్గర ఉన్న హెలిప్యాడ్ వద్ద సంబంధిత ఏర్పాట్లు చేయాలని, అధికారులతో కో - ఆర్డినేషన్ చేసుకోవాలని భీమిలి ఆర్డీవోకు చెప్పారు. పర్యటనకు సంబంధించిన అన్ని వ్యవహారాలకు పర్యవేక్షణ అధికారిగా జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో జరుగనున్న సమీక్షా సమావేశానికి సంబంధించిన పూర్తి ఏర్పాట్లను జిల్లా రెవెన్యూ అధికారి చూసుకోవాలని, అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ప్రొటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు సంగీత్ మాధుర్, పి. శ్రీలేఖ, ఇతర జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలంలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ అనంత బాబు

దేవీపట్నం అక్టోబర్ 30 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే, రంపచోదవరం నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి పరామర్శించారు. దేవీపట్నం మండలం మాజీ జడ్పీటీసీ మట్ట రాంబాబు రాణి, ఆ గ్రామ వైస్ సర్పంచ్ బుడ్డిగా శ్రీనివాస్ తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నారు ఇంటికి వెళ్లి పలకరించి వారు బాగోగులు తెలుసుకున్నారు. దేవీపట్నం జెడ్పిటిసి శిరసం సత్యవేణి భర్త శిరసం పెద్దబ్బులు ఈ మధ్యకాలంలో గుండెకు వైద్యం చేయించుకుని స్టంట్‌లు వేయించుకొని ఉన్నారు. పరామర్శించి వారు బాగోగులు తెలుసుకున్నారు. ఇందుకూరు గ్రామపంచాయతీ సీనియర్ నాయకులు దేవర కన్నయ్య ఆయన భార్య ఇద్దరు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు వారి కుటుంబాన్ని పలకరించి పండ్లు ఆర్థిక సాయం అందించి వైద్యం నిమిత్తం ఏ అవసరం ఉన్న మమ్మల్ని సంప్రదించండి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం ఎంపీపీ కుంజం మురళి ఏ ఎస్ ఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కందుల బ్రహ్మాజీరావు వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ కట్టా సత్తిబాబు మట్టా రాంబాబు గొర్రెల చిన్ని కోమలి ప్రసాదు పసుపులేటి కరణం బండారు శివరామకృష్ణ గొర్రెల గోపి, రంపచోదవరం మండలం పార్టీ ప్రెసిడెంట్ జల్లేపల్లి రామన్న దొర రంపచోదవరం జడ్పిటిసి పండా రామకృష్ణ దొర రంపచోదవరం గ్రామ సర్పంచ్ మంగ బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో పడి పోతున్న యువత -తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి : డిఐజి

మాకవరపాలెం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



గంజాయి మత్తులో పడి యువతరం చెడిపోతుందని దీనిపై తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని విశాఖ రేంజ్ డీఐజీ గౌతమ్ జెట్టి అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆయన పోలీస్ పరంగా స్టేషన్ పరిధిలో అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. సందర్భంగా కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ రేంజ్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా నివారణకు ప్రతిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా గంజాయి మత్తుకు అలవాటు పడిన యువత నెమ్మదిగా గంజాయి వ్యాపారంలోకి దిగుతున్నట్లు డి ఐ జి తెలిపారు. కఠినమైన చట్టాలు ఉన్నాయని, 20సంవత్సరాల వరకు శిక్ష బడే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ ప్రజలు అత్యాశకు పోయి నర్దాలు కొని తెచ్చుకోవద్దన్నారు. సైబర్ నేరాలు విపరీతంగా జరుగుతున్నాయని ప్రజలను ప్రలోబాలు పెట్టి నేరగాళ్లు నెమ్మదిగా మాటల్లో దించి మోసం చేస్తున్నారని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అనుమానం ఇచ్చిన సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి పార్సల్ వచ్చిందంటూ ఫోన్ ద్వారా సంభాషణ చేసి మిమ్మలని ముగ్గులో దింపే ప్రమాదం ఉందన్నారు. వివిధ కోణాల్లో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిఐజి గౌతమ్ గెట్టి ప్రజలకు తెలియజేశారు. విదేశాల్లో చదువుతున్న యువకుల తల్లిదండ్రులను పిల్లలకు ఆపద వచ్చినట్లు సమాచారం చెప్పి డబ్బులు గుంజు కునే నేరగాలి పట్ల ప్రజల మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. రోలుగుంట స్టేషన్ రికార్డులు తనిఖీ నిమిత్తం వచ్చిన డిఐజి మార్గమధ్యంలో మాకవరపాలెం స్టేషన్ సందర్శించారు. డిఐజి పర్యటనలో నర్సీపట్నం డిఎస్పి మోహన్ రావు నర్సీపట్నం టౌన్ సిఐ గోవిందరావు రూరల్ సీఐ రేవతమ్మ మాకవరపాలెం ఎస్పై దామోదర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు స్థానిక ఎస్టి అభ్యర్థులతో భర్తీ చేయాలి

పాడేరు,అక్టోబర్30,ప్రభాతవార్త



మెగా డీఎస్సీలో ప్రకటించిన 2024 ఏజెన్సీ పోస్టులకు షెడ్యూల్ ప్రాంతంలో స్పెషల్ నోటిఫికేషన్ ద్వారా స్థానిక ఎస్టి అభ్యర్థులతో భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామరావు దొర డిమాండ్ చేసారు. ఆదివాసి జాయింట్ ఎక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఐటిడిఏ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు దొర మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు స్థానిక షెడ్యూల్ అభ్యర్థులతో భర్తీ చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు చేయాలని నిరుద్యోగ యువతతో ఈరోజు గిరిజన విద్యార్థి సంఘం లైబ్రరీ నుండి ఐటిడిఏ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2024లో ఉపాధ్యాయ నియమకల్లో మెగా డీఎస్సీ నిర్వహించడం వల్ల ఆదివాసులకు తీవ్ర నష్టం జరుగుతుందని దొర అన్నారు. దాంట్లో భాగంగానే ఆదివాసి ప్రాంతంలో ఐటిడిఏ పరిధిలో స్పెషల్ డిఎస్సి ద్వారా ఏర్పాటు చేసి స్థానిక ఆదివాసులతో పోస్టులను కూడా భర్తీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఎలక్షన్స్ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు జీవో నెం.3 మళ్లీ తీసుకొస్తామని అరకు బహిరంగ సమావేశంలో హామీ ఇచ్చారు కావున. ఆదివాసిప్రాంతాలలో నిరుద్యోగులకు మంచి చేకూర్చేలా ఏర్పైతే 2024 పోస్టులను స్థానిక ఆదివాసులతో భర్తీ చేయాలని ఆదివాసి జేఏసీ తెలియజేస్తున్నది. కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉద్యోగ నియామకాలపై ఆదివాసులకు అన్యాయం జరిగితే ఆదివాసి ప్రజలు నిరుద్యోగులు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో జెసి కన్వీనర్ రామారావు దొర, కో కన్వీనర్ సురేష్, జీఎస్‌యు నాయకులు కిషోర్, మాధవ్, నిరుద్యోగులు శ్రీనివాసు, సుందర్, రాజ్‌కుమార్, సుధాకర్, రాజబాబు, రామారావు, చందన్, చంటిబాబు, అర్జున్, ప్రవీణ్, మధన్, శివ, ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం, డిప్యూటీ సీఎంలపై చిన్న చూపా?

### సచివాలయ తీరుపై బాలారం సర్పంచ్ అప్పన అప్పల నరస ఆగ్రహం

కొయ్యూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త



బకులూరు గ్రామ సచివాలయ సిబ్బంది తీరు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను అవమానించే విధంగా ఉందని బాలారం సర్పంచ్ అప్పన అప్పలనరస ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాల్లోనూ, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లోనూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలను విధిగా పెట్టాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ, బకులూరు గ్రామ సచివాలయ సిబ్బంది ఆ ఆదేశాలను భేఖాతరు చేస్తూ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలను పెట్టకపోవడం విడ్డూరంగా ఉందని సర్పంచ్ అప్పల నరస అన్నారు. ఈ విషయమై మండలాధికారులకు, సంబంధిత ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేయనున్నట్టు ఆమె పేర్కొన్నారు.

## తాగునీరు-పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

మాకవరపాలెం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



గ్రామాల్లో పారిశుధ్య పనులు, త్రాగునీటి సరఫరా పంచాయతీ కార్యదర్శులు బాధ్యతతో పర్యవేక్షించాలని ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆదేశించారు. మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం జరిగింది. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రధానంగా మంచినీటి ట్యాంకులను ఎప్పటికి అప్పుడు శుభ్రం చేయించాలన్నారు. మంచినీటి ట్యాంకులు వద్ద కొళాయి కనెక్షన్ల వద్ద నీటి వృధా కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో మాకవరపాలెం మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎస్.బాలదొర అన్ని పంచాయతీల కార్యదర్శులు హాజరయ్యారు.

## ఒకవైపు ప్రజలకు ఉచితంగా గ్యాస్ బండ... మరోవైపు విద్యుత్ చార్జీలు పెంపు

### గుదిబండ మోపడం భరించలేని భారం : సిపిఐ

నర్సీపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలు, నిత్యావసరాల ధరలు తగ్గించాలని ఈరోజు నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ చీకటి వెలుగుల రంగేళి... జీవితమే ఒక దీపావళి! ఇది దీపావళి గురించి కవుల వర్ణన. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తీరు కూడా అలాగే ఉన్నట్టు అనిపిస్తోంది! ఈ దీపావళి నుండి ఉచితంగా గ్యాస్. బండలు పంపిణీ అని సామాన్య ప్రజలను ఊరిస్తూ, తాము సూపర్ సిక్స్ పథకాలను వరుసగా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నామని సంకేతాలు పంపడానికి ప్రభుత్వం ఆరాటపడుతోందని కానీ, ఇదే దీపావళి ఆనందం మాటున రాష్ట్ర ప్రజలకు కనపడని వసూళ్ల దెబ్బ కొట్టడానికి ప్రభుత్వం సిద్ధపడిందని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీలను గుప్పించిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకముందే విద్యుత్ ఛార్జీలను పెంచి వినియోగదారులపైన అదనపు ఆర్థిక భారాన్ని మోపడానికి సిద్ధపడిందన్నదని సుమారు 6072.86 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై రుద్దడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని వినియోగదారులంతా గగ్గోలు పెడుతున్నారన్నారు. ఈ ఛార్జీల పెంపుతో ప్రతి యూనిట్ పై గరిష్టంగా 1.58 రూపాయల అదనపు భారం పడనుందని, ఈ నవంబరు నుండి 16 నెలల పాటు ఈ అదనపు ఛార్జీలను వసూలు చేస్తారని, ఇప్పటికే బియ్యం, పప్పులు, వంట నూనె ధరలు విపరీతంగా పెరిగాయని తక్షణమే విద్యుత్ చార్జీలు, నిత్యావసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, కార్యవర్గ సభ్యుడు, గొల్లు గురు బాబు, పాయకరావుపేట, గొలుగొండ, కోటవురట్ల మండల కార్యదర్శులు వెలుగుల అర్జున్ రావు, మేకా భాస్కర్, లింగంపల్లి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కొండలరావు, చౌక్కా వీరబ్బాయి పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా రోలుగుంట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన

## విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ఐపీఎస్


నర్సీపట్నం,(రోలుగుంట), అక్టోబర్ 30,ప్రభాతవార్త



రోలుగుంట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగం గా, బుధవారం రోజు విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ఐపీఎస్, జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్‌తో కలిసి రోలుగుంట పోలీస్ స్టేషన్‌ను సం దర్శించారు. డీఐజీకి అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, అనకాపల్లి సబ్‌డివిజన్ ఇన్చార్జి డీఎస్పీ బి.అప్పా రావు, కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.కోటేశ్వరరావు, రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణ రావులు పూల మొక్కలను అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న విధానాన్ని మరియు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 2022, 2023, 2024 మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేసులను, వాటి ప్రస్తుత దర్యాప్తు స్థాయిని అడిగి తెలుసుకున్నారు. అదే విధముగ క్రిమ్ రికార్డులను, కేసు నమోదు మొదలు, కోర్టు డిస్పోజల్ వరకు గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసుల దర్యాప్తు, గంజాయి కేసులో పురోగతి, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చీటింగ్ ఇతర కేసుల యొక్క సిడి ఫైల్స్, పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళ్లు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాపర్టీ రిజిస్టర్, కోర్ట్‌కు సంబంధించిన రికార్డ్స్, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసులలో దర్యాప్తు జరుగుతున్న విధానం, పురోగతి గూర్చి ఆరా తీసి, సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధి విధానాలపై దిశానిర్దేశం చేసి, వీలైనంత తొందరగా చార్జి షీట్ ఫైల్ చేసిన కేసులలో కోర్టులలో ట్రయిల్ త్వరితగతిన పూర్తి చేసి, ముద్దాయిలకు శిక్ష పడేటట్లు ఉండేందుకు సూచనలు ఇవ్వడం అయినది. గంజాయి అక్రమ రవాణాను అరికట్టి, తప్పించుకుని తిరుగుతున్న నిందితులను తక్షణమే అరెస్టులు చేయాలన్నారు. గంజాయి కేసుల్లో కింగ్ పిన్‌లను అరెస్టు చేసే విధంగా నిర్దేశించారు. అదే విధంగా గంజాయి అక్రమ రవాణా చసే,ఆక్రమముగా ఆస్తులు కూడబెట్టిన వారి జాబితాని తయారు చేసి, సదరు ఆస్తులను, చట్ట ప్రకారం జప్తు చేయుటకు సూచనలు ఇవ్వడం అయినది. గంజాయి కేసులో అరెస్ట్ అయిన ప్రతి ముద్దాయి పైన షీట్ ఓపెన్ చేసి, వారి, ప్రవర్తనను క్షుణ్ణంగా పరిశీలించి, మరలా నేరం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయమని ఉత్తర్వులు ఇవ్వడం అయినది.మత్తు పదార్థాలు వల్ల కలిగే దుష్ప్రభావాలు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వాట్స్ అప్ గ్రూప్ ద్వార కూడా వారికీ సమాచారం చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించి వాహన తనిఖీలు నిర్వహించాలని, నాటు సారా తయారీ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ఫోర్స్మెంట్ వర్క్ (డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్) ఎక్కువగా నమోదు చేయాలని సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా మహిళల భద్రతకు రక్షణకై మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అలాగే, ప్రతి మహిళకు భద్రత కల్పించేందుకు అండగా పోలీస్ శాఖ ఉందని భరోసాని వారికి కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించి గ్రామస్థాయిలో ప్రజలకు సైబర్ నేరాలు, వాటి నుండి జాగ్రత్తగా ఉండుటకు, ప్రజలు వారి తాలూకా బ్యాంక్ అక్కౌంట్స్ సురక్షితంగా ఉంచుకొనుటకు, ఆర్థిక మోసానికి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు చెప్పుటకు దిశా నిర్దేశం చేయడం అయినది. పోలీస్ సిబ్బందితో మమేకమై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబద్ధత, క్రమ శిక్షణతో ఉద్యోగ నిర్వహణ విధులు నిర్వహించాలని, ప్రజలతో సత్సంబందాలు కలిగి ఉండి, గ్రామాలలో జరుగుతున్న నేరాలు, అనుమానిత వ్యక్తుల కదలికలను సేకరించుటకు సూచ నలు చేయడం జరిగినది. పోలీస్ సిబ్బంది సమస్యలు గూర్చి అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరించుటకు హామీ ఇవ్వడం అయినది. ఈ తనిఖీలో రేంజ్ డీఐజీతో పాటు జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, అనకాపల్లి సబ్ డివిజన్ ఇన్చార్జి డీఎస్పీ బి.అప్పారావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్, కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.కోటేశ్వరరావు, ఎస్సై పి.రామకృష్ణరావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అందరికీ అవగాహన ఉండాలి: తహశీల్దార్ అడబాల శ్రీనివాసరావు

కసింకోట, అక్టోబర్ 30, ప్రభాతవార్త



కసింకోట మండలం నర్సింగబిల్లి ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ అడబాల శ్రీనివాసరావు, డివిఎంసి మెంబర్ రేబాక మధుబాబు ఎంపీడీవో వివి రవికుమార్ గ్రామ సర్పంచ్ కోనా అరుణ నాగేశ్వరరావు, ఏపీ ఎనర్జీఎస్ శ్రీనివాస్ హెచ్ డబ్ల్యు ఓ నిర్మల సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పౌరహక్కులపై అవగాహన ఉండాలని రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి హక్కుల్ని కూడా తెలుసుకోవాలని స్వేచ్ఛ సమానత్వం ప్రతి ఒక్కరికి ఉన్నాయని ఏ ఒక్కరు ఒకరిపై వివక్షత చూపకూడదని చెప్పారు. డివిఎంసి మెంబర్ రేబాక మధుబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా నేటికీ వివక్షత ఉంటుందని దానిని దాటి ముందుకు వెళ్లాలంటే ప్రతి ఒక్కరికి కూడా రాజ్యాధికారం సాధించే దిశగా ముందడుగు వేయాలన్నారు. రాజ్యాంగం పొందుపరిచిన ప్రతి హక్కును కూడా మనం తెలుసుకోవాలని వీటన్నిటిని కూడా విద్యతో సాధించుకోవాలి ప్రతి ఒక్కరు కూడా విద్య వైపు నడవాలి అని తెలుపుతూ స్థానికంగా ఏ సమస్యలున్నా తెలపాలని కోరారు. కాలనీవాసులు త్రాగడానికి నీరు సదుపాయం లేదని డ్రైనేజీ వ్యవస్థ అంతా దళితవాడ వైపు వస్తున్నందున అనేక రోగాలకు బాధపడుతున్నామని వాటర్ ట్యాంక్ కూడా శిధిలావస్థకు వచ్చిందని సాగులో ఉన్న భూములకి పాసుపుస్తకాలు ఉన్నాయి గాని పట్టాలు లేవని తెలిపారు. ఎంపీడీవో వివి రవికుమార్ మాట్లాడుతూ తక్షణమే త్రాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలను పూర్తి చేస్తామని ఎనర్జీఎస్ ద్వారా పూర్తి చేస్తామని తెలియపరిచారు.

## విశాఖ డైరీ రైతుల సంక్షేమం వదిలి వారి స్వంత లాభం చూస్తోంది

### ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, అక్టోబర్ 30,ప్రభాతవార్త



విశాఖ డైరీ రైతుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తూ స్వలాభం కోసం మాత్రమే పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. బుధవారం నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆదిగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలు, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పాడి రైతుల ఆర్థికంగా అభ్యున్నతికి విశాఖ డైరీని అప్పటి పెద్దలు స్థాపించారని అన్నారు. అయితే, ఇప్పుడది పూర్తిగా వాణిజ్యరంగం వైపు మళ్లిపోయి రైతుల సంక్షేమాన్ని పక్కనబెట్టిందని అయ్యన్న పేర్కొన్నారు.డైరీ తమ స్వలాభం కోసం ఆవు పాలు లీటరుకు 3 రూపాయలు తగ్గించినందుకు రైతులు తీవ్రంగా ఆందోళనకు దిగినట్లు చెప్పారు. ఈ నిర్ణయం వల్ల సుమారు మూడు లక్షల మంది రైతులకు అన్యాయం జరుగుతుందని, లక్షల రూపాయలు నష్టపోతారని ఆయన వివరించారు. ఈ నిర్ణయం రైతులపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని, అందరూ కలిసి దీని పై స్పందించాలని రైతు సంఘాలను ఆయన కోరారు.విశాఖపట్నంలోని విలువైన 7.95 ఎకరాల భూమిని విశాఖ డైరీ ఆక్రమించిందని జనసేన నాయకుడు, విశాఖ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారని అయ్యన్న వెల్లడించారు. దీనిపై కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ, విచారణ చేపట్టి, రైతుల హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు విశాఖ డైరీ పై విచారణ చేపట్టాలని ఇది వాస్తవం అయితే వారిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.అన్ని పార్టీల నాయకులు కూడా కలిసి రైతుల ఈ సమస్యపై పోరాడవలసిన అవసరం ఉందని, రాజకీయాలు పక్కన పెట్టి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు ఖర్చు..

### ఓర్వలేకపోతున్నారు వైసీపీ కౌన్సిలర్లు : కౌన్సిలర్ దానిమిరెడ్డి మధు

నర్సీపట్నం, అక్టోబర్ 30,ప్రభాతవార్త



బుధవారం జరిగిన సాధారణ మునిసిపల్ సమావేశం రసాభసాగా మారింది. ముఖ్యంగా నర్సీపట్నం అభివృద్ధిని జనరల్ ఫండ్ నుండి చేయొద్దంటూ వైసీపీ నాయకులు అడ్డుపడుతున్నారని కౌన్సిలర్ దానిమిరెడ్డి మధు ఆరోపించారు. వైసీపీ కౌన్సిలర్ కోనేటి రామ కృష్ణ, దానిమిరెడ్డి మధు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. నర్సీపట్నం అభివృద్ధి కోసం జనరల్ ఫండ్ వినియోగిస్తే తప్పేంటి?" అని ప్రశ్నించిన మధు, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రజలకు జనరల్ ఫండ్ నుంచి ఎంత మొత్తమైనా వినియోగించేందుకు సిద్ధమని వాదించారు. గత ఐదేళ్లుగా మున్సిపల్ నిధులను అనవసర మీటింగ్‌లకు టెంట్‌లకు ఉపయోగించి, ఇప్పుడు అసలు అభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ అడ్డుపడుతున్నారని విమర్శించారు. మా అభివృద్ధిని చూడలేక వైసీపీ కౌన్సిలర్లు ఓర్వలేకపోతున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి స్పీకర్ అయ్యన్న పాత్రుడు తీసుకొచ్చిన లక్ష్యమని, ఆయన కృషితో మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందని అని అన్నారు. ఇసుక దొంగతనం చేసి డబ్బులు తినేసింది మీరు కాదు కదా?" అని ప్రశ్నించారు. ఇటీవలి ఇసుక అంశంపై గబ్బడ రీచ్ వద్దకు వెళ్లి రాద్ధాంతం చేశారని అన్నారు. రాష్ట్రమంతా ఇసుక ఫ్రీ దొరుకుతుంటే ఇక్కడ నుంచి దొంగతనం చేసి తీసుకోలేవలసిన అవసరం ఏముంటది అని పేర్కున్నారు.

## రేవటిపాలెంలో భూసర్వే గ్రామసభ

రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త



సమగ్ర భూసర్వేలో తప్పులు నమోదు అయితే సరిచేసుకోవడానికి గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగిందని రాజవొమ్మంగి రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ చెల్లయ్యమ్మ రైతులకు సూచించారు. బుధవారం జడ్డంగి పంచాయితీ రేవటి పాలెంలో భూసర్వేపై గ్రామసభ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. రైతులు యొక్క సమగ్ర వివరాలను సచివాలయ సర్వేయర్ దుర్గాదేవి చదివి వెల్లడించారు. సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, అర్.ఐ చెల్లయ్యమ్మ, ఇన్ ఛార్జ్ విఆర్వో సంపతి నాగేశ్వరరావు, సర్వేయర్ దుర్గాదేవి, రైతులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తి కాంతి.. పోలీస్ అమరవీరుల ఆత్మకు శాంతి

### మండల కేంద్రంలో కొయ్యూరు, మంప పోలీసుల ర్యాలీ

కొయ్యూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త



తను దహించుకుపోతూ, పదిమందికి వెలుతురు నిచ్చే కొవ్వొత్తి మాదిరిగా, తన ప్రాణాలు అర్పించైనా సరే శాంతి భద్రతలను పరిరక్షించే వాడే పోలీస్ అని కొయ్యూరు సీఐ వెంకటరమణ, మంప ఎస్సై శంకర్రావు అభివర్ణించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ ఉత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆ కొవ్వొత్తుల కాంతి, పోలీస్ అమరవీరుల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారు అభిప్రాయపడ్డారు. నాటి ఆ పోలీసు వీరుల మహోన్నతమైన త్యాగాలే, నేడు ప్రశాంత జీవనానికి పునాదులని కొయ్యూరు సీఐ, మంప ఎస్సై అభివర్ణించారు, ఆ అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీలో మంప, కొయ్యూరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విక్రయాలలో పాడేరు కాలేజీ గ్రౌండ్ కళ కళ



పాడేరు,అక్టోబర్30, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో దీపావళి మందుగుండు సామాగ్రి విక్రయించే దుకాణాలు వ్యాపారులు బుదవారం నుంచి ఏర్పాటు చేసారు. అధికారులు మొత్తం 17 స్టాల్స్ అనుమతులు ఇవ్వడంతో మందుగుండు సామాన్లు విక్రయించే స్టాల్స్ ఏర్పాటు చేసారు. దీంతో దీపావళికి మందుగుండు సామాన్లు కొనుగోళ్లకు ప్రజలు జూనియర్ కళాశాల గ్రౌండ్‌కు రావడంతో సందడిగా మారింది. బుదవారం రాత్రి మందుగుండు విక్రయాలు జోరుగా సాగాయి.

## గంటా రవితేజ పుట్టినరోజు వేడుకల్లో టిడిపి నాయకులు

నక్కపల్లి, ప్రభాతవార్త



మాజీ మంత్రి, ప్రస్తుత భీమిలి శాసన సభ్యులు ఘంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ పుట్టినరోజు వేడుకల్లో మండలంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీగడ సత్యనారాయణ మూర్తి, ఆధ్వర్యంలో కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ), జనసేన మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. అనంతరం రాష్ట్ర మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా వారు కలిశారు.



## అంగన్వాడీ కేంద్రంలో దీపావళి సంబరాలు

నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు సమక్షంలో దీపారాధన చేసి దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నక్కపల్లిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు దుర్గారాణి, జయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ సంబరాలు నిర్వహించారు.

## జాతీయ రహదారి పనులు పురోగతిని సబ్ కలెక్టర్ పరిశీలన..

### పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు

రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో జరుగుతున్న 516 ఈ జాతీయ రహదారి పనులు పురోగతిని బుధవారం రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయించాలని అధికారులను ఆమె ఆదేశించారు. చేరుకుంపాలెం గ్రామ సచివాలయం వద్ద రహదారి విస్తరణ పనుల్లో తొలగించిన రైతు భరోసా కేంద్ర ప్రాంతాన్ని సబ్ కలెక్టర్ చూశారు. సింగంపల్లి రహదారి ప్రక్కనే గంగాలమ్మ గుడికి పరిహారం అందకపోవడంపై ఆప్రాంతాన్ని చూసారు. తంటికొండలో బస్ షెల్టర్, నీటి వల్ల ముంపుకు గురయ్యే ప్రాంతాలను పరిశీలించారు. శరభవరం గ్రామంలో బొంతు సుబ్రమణ్యం అనే రైతుకు చెందిన 1.11 ఎకరాల భూమిలో 78 పామాయిల్ చెట్లకు నేటికీ నష్టపరిహారం గుర్తించలేదని రైతు విన్నపం పై పరిశీలన చేసి తక్షణం నష్టపరిహార అంచనా వేయాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. రాజవొమ్మంగి జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న దీపావళి దుకాణాలు మార్చాలని సబ్ కలెక్టర్ ఆదేశించడంతో తహసీల్దారు కె.సూర్యారావు, ఎస్.ఐ నరసింహమూర్తిలు, దుకాణ ప్రాంతాలను మార్పు చేయించారు. తహసీల్దారు కె.సూర్యారావు, డిటి శ్రీధర్, హైవే ఏ.ఇ. చక్రవర్తి, కాంట్రాక్టర్ భరత్, ఆర్.ఐ.చెల్లయ్యమ్మ, వీఆర్వోలు నాగేశ్వరరావు, నానాజీ, భారతి, సూర్యాకాంతం, భూలక్ష్మి, ద్రాక్షాయణీ రావు, సర్వేయర్లు శివప్రసాద్, దుర్గాదేవి, అప్పన్నరెడ్డి, రాంబాబు, పార్థసారధి, నీలజ, విశ్వమ్మ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతుల సీనియారిటీ జాబితా విడుదల చేయాలి : యూటీఎఫ్

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



యూటీఎఫ్ పోరాట ఫలితంగా ప్రభుత్వం 26.10.2024 న మున్సిపల్ ఉపాధ్యాయులకు గ్రేడ్ రెండు ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు షెడ్యూల్ జారీ చేశారు. 28.10.2024 తేదీ నాటికి సీనియారిటీ జాబితా విడుదల చేసి, అభ్యంతరాలు స్వీకరణకు తుది గడువుగా 01.11.2024 పేర్కొనడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటి వరకు జాబితా విడుదల చేయకపోవడంపై జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్‌ని కలిసి, టెన్టేటివ్ సీనియారిటీ జాబితా విడుదల చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ విశాఖ జిల్లా కమిటీ పక్షాన ప్రాతినిధ్యం వహించారు .కలిసిన వారిలో విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వర రావు, టిఆర్ అంబేద్కర్, కోశాధి కారి కె. రాంబాబు, జిల్లా కార్యదర్శులు రియాజ్ అహ్మద్, టి.జగన్, సీనియర్ నాయకులు బి.జనార్ధన్, చిన గదిలి మండల ప్రధాన కార్యదర్శి పద్మావతి, గౌరవాధ్యక్షులు ఎన్. ప్రసాద్, శేఖర్, నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Bharampuram Hyndhavi Anulekha, W/o Motamarri Ravi Teja, previously called Motamarri Hyndhavi Anulekha, resident of 54-8-20/1, Isukathota, Visakhapatnam, Now changed from Motamarri Hyndhavi Anulekha to Bharampuram Hyndhavi Anulekha. Hence forth I will be called as Bharampuram Hyndhavi Anulekha for all purpose.
(Ro.No.29277)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమాస్ ట్విన్ బిల్డ్స్, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం-530007

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఋణగ్రహీత(ల) పేరు: ఈర్నె నరసింహ మూర్తి

| రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ/ప్యూయల్ | మోడల్/కలర్ | కిలోమీటర్లు | కనీసపు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| AP 31 DV 7777 | VERNA 1.6 CRDI SX (O) BSIV/DIESEL | 2017/POLAR WHITE | 164761 | రూ.4,50,000/- | రూ.45,000/- |

ఇ-వేలం తేది మరియు సమయం : 15.11.2024, మ॥ 03.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 12.11.2024, సా 04.00 గం॥లకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) కారును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 5) తేది. 01-11-2024 నుండి 12-11-2024 వరకు బ్యాంక్ పనివేళలలో ప్లాట్ నెం.218, రోడ్డు నెం.5, శివ సాయి హైట్స్, గాజులరామారం, హైదరాబాద్ వద్ద తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబరు: 9553204444, 8096661316. 6) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance యొక్క వెబ్ పోర్టల్: https://ebkray.in/eauction-psb/bidder-registration, టోల్ ఫ్రీ ఫోన్ నెం: 8291220220ను సంప్రదించండి.

తేది: 30-10-2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, SBI, RACPC-2, విశాఖపట్నం

## ఎమ్మెల్యే శిరీషదేవి చేతుల మీదుగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



వి.ఆర్.పురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని రేఖపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె.ఇబ్రహీం (వార్త, విలేఖరి), రాజుపేట గ్రామానికి చెందిన వడ్డాణపు సత్యనారాయణ లకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అందజేశారు. బాధితులు ఇబ్రహీం కు ఇటీవల వెన్నుముఖకు శాస్త్ర చికిత్స జరగగా, సత్యనారాయణ కు కిడ్నికి శాస్త్ర చికిత్స చేసి రాయిని తొలగించారు. దీంతో వీరిద్దరు ఎమ్మెల్యే శిరీషదేవి సహకారంతో, సిఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఇబ్రహీం కు రూ.87,056 వేలు, సత్యనారాయణకు రూ.56,273 వేలు మంజూరయ్యాయి. అట్టి చెక్కులు ఎమ్మెల్యే కాంపు కార్యాలయానికి చేరాయి. ఎమ్మెల్యే బుధవారం చెక్కులు అందజేసేందుకు వారిని రంపచోడవరం పిలిపించారు. చెక్కులు వచ్చిన వారందరికీ ఎమ్మెల్యే తన నివాస గృహంలోనే చెక్కులను అందజేశారు.

**రోగి పరిస్థితి తెలుసుకొని క్రిందకు దిగివచ్చి చెక్కు అందజేత...**

ఎమ్మెల్యే శిరీషదేవి రంపచోడవరంలో అద్దె ఇంట్లో పై అంతస్తులో నివాసం ఉంటున్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తీసుకోవటానికి ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళిన లబ్దిదారులు అందరు పైకి వెళ్ళారు. వెన్నుముక శాస్త్ర చికిత్స జరిగిన ఇబ్రహీం అనే లబ్దిదారుడు, మెట్లు ఎక్కలేక క్రిందనే ఉండిపోయాడు. విషయం తెలిసిన ఎమ్మెల్యే, చెక్కు వేరొక్కరికి ఇచ్చి పంపే అవకాశం ఉన్నప్పటికీ, అలా చేయకుండా క్రిందకు దిగివచ్చి తన చేతుల మీదుగా అబ్దిదారుడికి చెక్కును అందించి, తనలోని మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ఏఎస్‌పి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దళ సభ్యురాలు

చింతూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త



చింతూరు ఏ.ఎస్.పి. పంకజ్ కుమార్ మీనా ఎదుట మావోయిస్టు దళ సభ్యురాలు సుక్కి బుధవారం లొంగి పోయింది. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ, దండకారణ్యంలో పోలీస్ క్యాంపులు పెరగడంతో మావోయిస్టు కదలికలకు ఇబ్బందికరంగా మారిందని, ఏపీ ప్రభుత్వం అవలంబిస్తున్న సరెండర్ పాలసీలో భాగంగా మావోయిస్టులు లొంగుబాటు వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన తెలిపారు. లొంగిపోయిన దళ సభ్యురాలు సుక్కికీ లక్ష రూపాయల రివార్డ్‌తో పాటు, ఇతర అర్హతలు ఉన్న అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. సుక్కి 2023లో పిఎల్‌జిఏ సభ్యురాలుగా పని చేసిందని మెట్టగూడెం వద్ద జరిగిన కాల్పుల ఘటనలో సుక్కి పాల్గొన్నట్టు ఆయన తెలిపారు. సిఆర్పిఎఫ్ కమాండెంట్ పి. దివాకర్, చింతూరు సి.ఐ.దుర్గాప్రసాద్, ఎస్.ఐ. రమేష్ పాల్గొన్నారు.

## అనకాపల్లిలో రన్ ఫర్ యూనిటీ



అనకాపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్రీయ ఏక్తా దివాస్ పరుగును అనకాపల్లి రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద జిల్లా అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మానవ హారంగా ఏర్పడి, పోలీస్ అధికారులు సిబ్బందితో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేసారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని బుధవారం, ఉదయం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా రన్ ఫర్ యూనిటీ (ఐక్యత కొరకు పరిగెడదాం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషిగా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని, దేశ ఐక్యతను పెంపొందించడం, భారతదేశ చరిత్రకు వల్లభాయ్ పటేల్ చేసిన కృషి గురించి అవగాహన కల్పించడం ఈ వేడుక యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. అనేక రాచరిక రాష్ట్రాలను భారత యూనియన్‌లో చేరేలా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించిన భారతదేశ మొదటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను జరుపుకుంటామన్నారు. రింగ్ రోడ్డు జంక్షన్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు పోలీసులు పరుగు తీసి, నాలుగు రోడ్ల జంక్షన్లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ టి.వి.విజయ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకట నారాయణ, ఏ.ఆర్ ఇన్‌స్పెక్టర్లు ఎల్.మన్మధరావు, సి.హెచ్.సంజీవరావు, ఎస్సైలు వి.సత్యనారాయణ, డి.శేఖరం, డి.ఈశ్వరరావు, మహమ్మద్ అలీ షరీఫ్, ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సత్యనారాయణ, ఆదినారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు ఆత్మీయ వీడ్కోలు


అనకాపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఐదుగురు అధికారులకు బుధవారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎస్సై ఎం.రాజ శేఖర్ రాజు, ఎస్సై వి.సోమలింగం, ఎస్సై సి.హెచ్. మల్లేశ్వరరావు, ఏఎస్ఐ మహమ్మద్ సిరాజుల్ హక్, హెడ్ కానిస్టేబుల్ ఎం.రామారావు మొత్తం 5 గురు పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయం లో జరిగిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఎస్పీ పదవీ విరమణ పొందిన పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సై ఎం.రాజశేఖర్ రాజు, నర్సీపట్నం రూరల్ ఎస్సై వి.సోమలింగం, డి.సి.ఆర్.బి ఎస్సై సి.హెచ్.మల్లేశ్వరరావు, కశింకోట హెడ్ కానిస్టేబుల్ ఎం.రామారావు మరియు పరవాడ ఏఎస్ఐ మహమ్మద్ సిరాజుల్ హక్ లకు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో అంకితభావంతో మంచి సేవలు అందించారని, సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వర్తించారన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఎక్కడ రాజీ పడకుండా ఉద్యోగ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని అభినందించారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. పదవీ విరమణ పొందిన అధికారులు పోలీస్ శాఖలో సుమారు 35 సం.,లు పైగా ఉమ్మడి జిల్లా, అనకాపల్లి జిల్లా లలో వివిధ హెూదాల్లో పనిచేసి, విశేష సేవలు అందించి, పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ, ఆరోగ్యం పై దృష్టి సారిస్తూ ఆనందంగా గడపాలని కాంక్షించారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి కలవ వచ్చునని అదనపు ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, గఫూర్, రమేష్, రామకృష్ణారావు ఇతర అధికారులు, సిబ్బంది పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ సర్వేలో మినహాయింపు ఇవ్వాలని వినతి

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్30,ప్రభాతవార్త



స్కిల్ డెవలప్మెంట్ సర్వేలో వినయంతో ఇవ్వాలని పశువు సమర్ధక శాఖ సహాయకులు మండలం ఎంపీడీవో ప్రేమ్ సాగర్‌కు బుధవారం శాఖ సహాయకులు సమస్యలతో కూడిన విన్నతి పత్రం అందజేశారు. పశు సంవర్ధక శాఖ నాయకులకు ప్రతి ఐదేళ్లకు ఒకసారి పశువు గరణ సర్వే నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ప్రభుత్వ ఇతర విధుల్లో పశుసంవర్ధక శాఖ సహాయకులకు మినహాయింపు ఇవ్వాలని వివరించారు. స్పందించిన ఎంపీడీవో అధికారులకు వివరించి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, జయరాజు, అప్పారావు, ప్రకాష్, మహేష్ తత్తర్లు పాల్గొన్నారు.

## అరకులో బాణసంచా విక్రయాలు

డుంబ్రిగుడ రూరల్, అక్టోబర్30, ప్రభాతవార్త



దీపావళి పండుగను పురస్కరించుకొని మండలంలోని అరకు సంత బయలులోని సంత షెడ్లులో దుకాణాలు ఏర్పాటుచేసి బుధవారం బాణసంచా విక్రయాలు చేపట్టారు. పండగను ఘనంగా జరుపుకోవడానికి మండలంలోని పలు గ్రామాల నుంచి గిరిజనులు బాణ సంచాల సామగ్రీలను కొనుగోలు చేసేందుకు తరలివచ్చారు. గతంలో అరకులోయ మండల కేంద్రంలోని బాణ సంచాల విక్రయాలను చేసేవారు. ఏడది స్థానిక మండలంలోని అరకు సంతబయలు ఏర్పాటు చేయడంతో మండల వాసులకు బాణ సంచాల సామగ్రీలను కొనుగోలు చేసుకునేందుకు అనుకూలంగా ఉన్నట్లు స్థానికులు అంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ కార్యకర్త మృతి



కొయ్యూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రానికి వచ్చి, సమావేశానికి హాజరై తిరుగు ప్రయాణంలో ఓ అంగన్వాడీ కార్యకర్త మృతిచెందిన సంఘటన ఇది. మండలంలోని మఠం భీమవరం పంచాయతీ వాలు గూడెం అంగన్వాడీ కేంద్రానికి చెందిన కార్యకర్త పాంగి సీతమ్మ ఈ మంగళవారం మండల కేంద్రానికివచ్చి, సమావేశంలో పాల్గొని తిరిగి బైక్ పై వెళ్తుండగా మార్గమధ్యలో బైకు బోల్తా పడి గాయాల పాలెం మృతి చెందినట్టు కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయ కుమారి తెలిపారు. కాగా కార్యకర్త మృతితో ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది, పలు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## దీపావళి సామాగ్రికి గిరాకీ

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్30 ప్రభాతవార్త

దీపావళి పండుగకు సామాగ్రి విక్రయలో విశేష స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా దీపావళి పండుగను పురస్కరించుకొని మొట్టమొదటిగా డుంబ్రిగుడ మండలం అరకు సంత బయలు గ్రామంలో దీపావళి సామగ్రని పెద్ద సంఖ్యలో విగ్రహాలు జరిగింది. ఈ విక్రాయాల్లో మార్కెట్ యార్డ్ తనయుడు బీబీ రమేష్, ఉద్యోగులు సంజీవరావు, ఇతర ఉద్యోగులు, సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలు దీపావళి సామాగ్రిని కొనుగోలు చేసి ప్రజలకు నిదర్శంగా నిలిచారు. ఎన్నాడు విక్రయలు లేని విధంగా అరకు సంతబయలు గ్రామంలో దీపావళి సామాగ్రిని విక్రాలు నిర్వహించారు. దగ్గరలో విక్రయించడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## మెడికల్ కాలేజీలో పివిటిజి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### మాజీ మంత్రికి వినతి -నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటాం : మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,అక్టోబర్30,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో పాడేరు మెడికల్ కాలేజీలో పివిటిజి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పి వి టి జి నిరుద్యోగులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పివిటిజి యువకులు మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డు మరియు శానిటేషన్ ఉద్యోగాలు అన్ని స్థానిక గిరిజన పివిటిజి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని ప్రస్తుతం సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్న వారిలో కనీసం ఏ ఒక్కరి కూడా ఉద్యోగం కోసం కల్పించలేదని కాబట్టి స్థానిక పివిటిసి గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ను కోరారు. అలాగే ఏ నోటిఫికేషన్ లేకుండానే దొడ్డి దారిన ఉద్యోగాలు ఇస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పాడేరు మెడికల్ కాలేజీ మరియు ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఏ ఉద్యోగం అయినా భర్తీ చేస్తుంది అని వైసిపి ప్రభుత్వంలో జరిగిన తప్పులు కూటమి ప్రభుత్వం చైయబోధు అని నోటిఫికేషన్ లేకుండా ఇష్టారాజ్యంగా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లు ఇష్టమొచ్చినట్టు వ్యవరిస్తే వారికి బ్లాక్ లిస్ట్ లో పెట్టేవిధంగా ప్రభుత్వాన్ని కోరుతాను అని గిరిజన ప్రాంతంలో వేలాది మంది అర్హత కలిగిన నిరుద్యోగులు ఉన్నారు అని ప్రతి పోస్టు నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసే విధంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పివిటీజి నాయకులు వంతల బాలకృష్ణ బాబురావు అభిరామ్ బన్నీ తోపాటు సాగర సుబ్బారావు బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు శోభకోట సర్పంచ్ పలాస శశిభూషణ్ నాయుడు దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రూ అప్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస

పాడేరు,అక్టోబర్30, ప్రభాతవార్త

ఎఫ్‌పిపిసిఎ చార్జీల పేరిట ప్రజలపై రూ.6,072 కోట్ల భారాన్ని విధిస్తూ ఎపి విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ నేడిచ్చిన ఉత్తర్వును వెంటనే ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పలనరస డిమాండ్ చేసారు. ఇప్పటికే ధరల పెరుగుదల, మరోవైపున ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ఇలా విద్యుత్ భారం మోపడం అమానుషం. ఏనాడో వాడిన కరెంటుకు ఏళ్లు గడిచిపోయాక అదనంగా చార్జీలు చెల్లించాలన్న ఈ ఎఫ్‌పిపిసిఎ (ట్రూఅప్) విధానం మోసపూరితమైనది. ప్రపంచ బ్యాంకు ఆదేశిత విద్యుత్ సంస్కరణల్లోని దుర్మార్గమైన షరతుల్లో ఇది ముఖ్యమైనది. 2022–23లో వాడిన కరెంటుకు ఈ నవంబర్ నెలనుండి 2026 జనవరి వరకు కొన్ని నెలల్లో యూనిట్ కు దాదాపు 83 పైసల వరకూ అదనంగా చెల్లించాలని తాజా ఉత్తర్వు. ఇది విద్యుత్ వినియోగదార్లందరికీ కష్టమే కాదు, నిరుపేదలకు పెను భారం కూడా అవుతుంది. ఉదాహరణకు నెలకు 30 యూనిట్ల కన్నా తక్కువగా వాడేవారు ఇప్పుడు యూనిట్‌కు ఒక రూపాయి తొంభై పైసల చొప్పున చెల్లిస్తుండగా ఇకపై రూ2.73 పైసల చొప్పున చెల్లించాలి. అంటే వారికి 44 శాతం పెరుగనుందన్నారు. అధికారానికి వస్తే 'విద్యుత్ చార్జీలు నియంత్రిస్తాం', 'విద్యుత్ బిల్లుల భారం తగ్గిస్తాం' అని ఉమ్మడి మేనిఫెస్టోలో హామీలిచ్చిన టిడిపికూటమి ప్రభుత్వం తగ్గించడం సంగతలా ఉంచి ఇప్పుడు అమాంతం 44 శాతం పెంపుదలకు పూనుకోవడం దారుణం అప్పలనరస అన్నారు. షార్ట్‌టర్మ్ కొనుగోళ్ళ పేరుతో గత ప్రభుత్వం అనుసరించిన తప్పుడు విధానాన్ని ఈ ప్రభుత్వం కొనసాగించడం గర్హనీయం. మాటతప్పి ప్రజలపై వేసిన ట్రూఅప్ చార్జీల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తోంది. విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసించాలని ప్రజలకు అయన పిలుపు నిచ్చారు.

## మా గ్రామానికి ఉపాధ్యాయులను పంపండి సార్..!

### చౌడేపల్లి జంక్షన్ నుండి వంట్లమామిడి సచివాలయం వద్ద ర్యాలీతో వెళ్లి నిరసన

పాడేరు, అక్టోబర్30, ప్రభాతవార్త



పాడేరు మండలం వంట్లమామిడి పంచాయితీ జోడూరు పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలంటూ ఆ గ్రామస్తులు అలాగే స్కూలు పిల్లలు కలిసి చౌడేపల్లి జంక్షన్ నుండి వంట్లో మామిడి సచివాలయం వరకు ర్యాలీగా వెళ్లి బుదవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాళికి లక్కు ఎస్.చిట్టిబాబు మాట్లాడుతూ జోడూరు గ్రామంలో 28 మంది పిల్లలు ఉన్నారనీ దీనిపై కలెక్టర్ ఎంఆర్ఎస్‌టిసి స్కూల్ మంజూరు చేసి ఉన్నారు ఆ గ్రామంలో అక్టోబర్ 17వ తేదీకి నెల ఒక టీచర్ని డిప్యూటేషన్ వేసినా ఇప్పటికీ ఆ జోడూరు గ్రామానికి రావడం లేదన్నారు. తక్షణమే మా గ్రామంలో ఉపాధ్యాయుని నియమించాలని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వర్షాకాలంలో పిల్లలు చాలా ఇబ్బందులు పడుతూ కిలోమీటర్ల వెళ్లడం రావడం కిలోమీటర్ నర అంటే మూడు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని, దానివల్ల చాలామంది పిల్లలు డ్రాప్స్ అయ్యారని ఆ గ్రామస్తులు పిల్లల తల్లిదండ్రులు ఆవేదం వ్యక్తం చేశారు. దానివల్ల కలెక్టర్, డీఈఓ అర్థం చేసుకుని గ్రామానికి పాఠశాల మంజూరు చేసినప్పటికీ ఉపాధ్యాయుడు రాకపోవడం వల్ల ప్రజలు ఆగ్రహంతో వంట్ల మామిడిలో నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. గ్రామం మహిళలు పెద్దలు కోమటిరావు రాజు,కామేశ్వరరావు, నూకరాజు, రాంబాబు, రాజు ఎస్.అను, రవికుమార్, శాంతి, గ్రామంలో 60 మంది వరకు పాల్గొన్నారు.

## రెండు ఆటోలు ఢీ.. పలువురికి గాయాలు

### తీవ్ర గాయాలైన క్షతగాత్రులను నర్సీపట్నం తరలింపు

కొయ్యూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త



ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ప్రమాదవశాత్తు ఢీ కొనడంతో ఆటోలపై ప్రయాణిస్తున్న పలువురు తీవ్ర గాయాల పాలయ్యారు. మండలంలోని చింతలపూడి హైవేపై కొయ్యూరు నుండి కేడీపేట వైపు వెళ్తున్న ఆటో, కేడీపేట వైపు నుంచి కొయ్యూరు వస్తున్న ఆటో ప్రమాదవశాత్తు ఘనంగా ఢీకొనడంతో ఇందులో ఒక ఆటో బోల్తాపడగా, మరో ఆటో రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో రొబ్బసింగి చెందిన పాగి రత్నకుమారి, పాగి బాబురావు దంపతులకు, అలాగే పాడి మృదుల(4), పాడి సన్యాసిరావు, చాపరాతిపాలెం గ్రామానికి చెందిన గడుతూరి బాబురావు, గడుతురి బుజ్జిబాబు, గడుతూరి లక్ష్మీపార్వతి, రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన రాయవరపు లక్ష్మి, అనిశెట్టి వెంకట పద్మ, పిడతమామిడి గ్రామానికి చెందిన బెటకరి భవాని తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రులను రాజేంద్రపాలెం పిహెచ్సి తరలించి, ప్రధమ చికిత్స అందించి వీరిలో తీవ్రంగా గాయపడిన పాగి రత్నకుమారి, పాగి బాబురావు, పాడి మృదుల, అలాగే రాయవరపు లక్ష్మి, బెటకరి భవానిలను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాజేంద్రపాలెంలో క్షతగాత్రులను సర్పంచ్ పీటా సింహాచలం పరామర్శించారు. ఇదిలా ఉండగా ఒక ఆటోకు కుక్క ఎదురు రావడంతో దానిని తప్పించబోయి ఎదురుగా ఉన్న ఆటోను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తోంది. కాగా కొయ్యూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంచరాత్రుల ఉత్సవాలు విజయవంతం చేయాలి : ధర్మకర్త రమాకుమారి

అనకాపల్లి,అక్టోబర్ 30, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ భూలోకమాంబ, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పంచ రాత్రి ఉత్స వాలను విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి కోరారు. బుధవారం తన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దీపావళి రోజు ఉదయం 11గంటలకి స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, ఉత్సవ కమిటీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, జిల్లాలో గల ఎంపీ, ఎమ్మెల్యేలు, పెద్దలు చేతుల మీదుగా భారీ విద్యుత్ దీపాలంకరణ ప్రారంభోత్సవం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని కోరారు. దీపావళి నుండి నాగులచవితి వరకు జరిగే ఉత్సవాలకు ఇటు తులసి నగర్ శ్రీ భూలోకమాంబ గుడి నుండి మెయిన్ రోడ్డు వరకు, పాతవీధి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి గుడి నుండి దిమిలి రోడ్డు సెంటర్ వరకు భారీ విద్యుత్తు దీపాలంకరణ నిర్వహించడంతో అధిక సంఖ్యలో భక్తులు రావడం అమ్మవారిని, స్వామివారిని దర్శించుకోవడం గత పది సంవత్సరాల నుంచి ఆనవాయితీగా జరుగుతుందని తెలిపారు. ఈ ఏడాది కూడా ఈ ఉత్సవాలు ప్రజలు తిలకించి, దైవ దర్శనం చేసుకోవా ల్సిందిగా కోరారు. చివరి రోజైనా నాగుల చవితి రోజు రెండు దేవాలయాల వద్ద ఆరోజు మధ్యాహ్నం నుండి పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు పోలీసు అధికారుల సహకారంతో జరుగు తుందని అన్నారు. రెండు దేవాలయాల ఉత్సవ కమిటీలతో గోడ పత్రికను, కరపత్రాలను ప్రారంభించారు. ఉత్సవ కమిటీ వారు పిల్లా రామకృష్ణ, ఆడారి శ్రీధర్, ఆడారి పూరి జగన్నాథ్, మల్ల కొండబాబు, అతికినశెట్టి పైడికొండ, కర్రి జానకిరామ్, మల్ల రాజు, వెంకట అప్పారావు, సూరిశెట్టి అశోక్, బిశెట్టి నాగు, ఆడారి నాయుడు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలలో ప్లాస్టిక్ వినియోగం నిషేధం

### పర్యావరణానికి హాని జరిగితే చర్యలు: క్యాంప్ ఫైర్‌కు అనుమతులు తప్పని సరి: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



పాడేరు, అక్టోబర్30,ప్రభాతవార్త

పర్యాటక ప్రాంతాలలో ప్లాస్టిక్ వినియోగం నిషేదించామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పర్యావరణానికి, అడవులకు హాని కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పర్యాటక ప్రాంతాలలో రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశిం చారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, రహదారులు భవనాలు, వైద్య ఆరోగ్య శాఖ, టూరిజం, రవాణా, అటవీశాఖ, ఎక్సైజ్, ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. పర్యాటక సీజన్ ప్రారంభమైందని, పెద్ద ఎత్తున పర్యాటకులు సందర్శిస్తారని చెప్పారు. ఏజెన్సీ ముఖ ద్వారాల వద్ద పర్యాటకుల వాహనాలను, పర్యాటకులను నమోదు చేయాలని సూచించారు. పర్యాటకులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాలు, అటవీ ప్రాతాలలో క్యాంపు ఫైర్ నిర్వహించకూడదన్నారు. నిర్దేశించిన ప్రదేశాలలో క్యాంపు ఫైర్ నిర్వహించడానికి ముందు గా అనుమతులు పొందాలని చెప్పారు. పర్యాటకులు అత్యధికంగా సందర్శించే పర్యాటక ప్రాంతాలలో వాహనాలు పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనధికారకంగా క్యాంపు ఫైరులు నిర్వహిస్తే మహిళా పోలీసులు, వి.ఆర్.ఓలు, పంచాయతీ కార్యాదర్శులు తనిఖీలు చేసి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక ప్రాతాల పరిధిలో గ్రామ స్థాయి, మండల, ఐటిడిఏ, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కమిటీలు పర్యాటక ప్రాంతాలను తనిఖీ చేయాలని చెప్పారు. అక్రమంగా మద్యం విక్రయాలు, బెల్టు షాపులు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేయాలని అన్నారు. పర్యా టకులు ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తే తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకోవాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగకుండా వాహనాల వేగాన్ని నియంత్రించాలని అన్నారు. అటవీ అనుమతులు తీసుకోకుండా అటవీ ప్రాంతాలలోకి పర్యాటకులు ప్రవేశిస్తే కేసులు నమోదు చేయాలని సూచించారు. పర్యాటక ప్రాంతాలలోని వాణిజ్య సంస్థలు, హెూటల్స్, రిసార్టులు, టెంటెడ్ అకామిడేషన్లు యాజమాన్యాలు తప్పని సరిగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యాటకులు అరలీటరు వాటర్ బాటిల్స్ వెంట తీసుకుని రావద్దన్నారు. లీటరు, రెండులీట్ల వాటర్ బాటిల్స్ మాత్రమే వినియోగించాలని సూచించారు. చెక్ పోస్టుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేయాలన్నారు. టెంటెడ్ అకామిడేషన్ల వద్ద రేటు కార్డులు ఏర్పాటు చేయాలని పర్యాటకుల నుండి అధిక వసూళ్ల చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యాటక కేంద్రాల వద్ద గైడ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. గైడ్లకు ముందుగా శిక్షణ అందించాలని పేర్కొన్నారు. పర్యాటకులతో గైడ్లు మర్యాద పూర్వకంగా మెలగాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలియజేసే విధంగా హెూర్డింగ్సు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ (వర్చువల్) జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, పాడేరు డి.ఎఫ్.ఓ, పి.వి. సందీప్ రెడ్డి, డి.ఆర్.ఓ,బి.పద్మావతి, జిల్లా పర్యాటక అధికారి జి.దాసు, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జమాల్ బాషా, వివిద శాఖ అధికారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి లక్ష్యంతో ఎదగండి-సమాజానికి ఉపయోగపడండి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,అక్టోబర్30,ప్రభాతవార్త



విద్యార్థులందరూ మంచి లక్ష్యంతో ఉన్నత స్థితికి ఎదగాలని, సమాజానికి ఉపయోగపడాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ విద్యార్థులకు హితబోధ చేసారు. బుధవారం స్థానిక పరభుత్వ జూనియర్ కళాశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోరి వికాస్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మనసులో చెడు ఆలోచనలు లేకుండా మంచి ఆలోచనలు పెంచుకోవాలన్నారు. జీవితంలో భవిష్యత్తు కోసం మంచి లక్ష్యాన్ని నిర్దేసించుకొని ఉన్నత స్థానాలకు ఎదగడానికి ప్రణాలికాయుతంగా సిద్ధం కావాలని సూచించారు. అదేవిధంగా మంచి ఆరోగ్యం కోసం పౌష్టికాహారం తీసుకోవాలని, చెడు సావాసాల జోలికి వెళ్ళకుండా తగు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఆడ పిల్లలు గుడ్ టచ్, బేడ్ టచ్ గూర్చి అవగాహన పొందాలని, టీనేజ్ అంటే తెలిసీ తెలియని వయసని, ఈ వయసులో అనాలోచిత చర్యలకు పాల్పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. అదేవిధంగా ఆడ పిల్లలు 18సంవత్సాలలోపు వివాహం చేసుకోవద్దని తద్వారా దుష్పరిణామాలు కొని తెచ్చుకోవద్దని హితవు పలికారు. జిల్లాలో పేదరికం వల్లనే బాల్య వివాహాలు జరుగుతున్నాయని, వాటినుండి బయటపడాలంటే అందరూ బాగా చదువుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో గంజాయికి బానిశలవుతున్న వారి సంఖ్య అధికంగా ఉందని, మందుల తయారీలో వినియోగించే గంజాయిని మత్తు పదార్ధంగా వినియోగించడం బాధాకరమని, దానిని అరికట్టే శక్తి యువతకే ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎవరైనా గంజాయి పండించినా, అమ్మినా, వినియోగించినా అధికారుల దృష్టికి తీసుకురావాలని, విద్యార్థులకు దృష్టికి వచ్చిన మత్తు వినియోగదారులను జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఉన్న డి–అడిక్షన్ కేంద్రానికి పంపి వారికి చికిత్సలు అందించే చర్యలు తీసుకోవాలని సూచించారు. డి–అడిక్షన్ కేంద్రంలో డాక్టర్లు ఉత్తమ చికిత్సలు అందిస్తారని, అక్కడ కౌన్సిలర్లు వారికి అవగాహన కల్పిస్తారని తద్వారా అందరూ నిర్మాణాత్మక సమాజం వైపు అడుగులు వేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సూర్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా.జమాల్ భాష, డిఆర్డిఎ పిడి వి.మురళి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.దీనబంధు, డిసిపిఓ టి.సద్దు, డిపిఆర్ఓ పి.గోవింద రాజులు పాల్గొన్నారు.

## ఆపకపోతే పాఠశాలకు హాజరయ్యేదెలా?

### బూదరాళ్ల ఆర్టీసీ బస్సు డ్రైవర్ తీరుపై విద్యార్థుల అసంతృప్తి



కొయ్యూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఆర్టీసీ బస్సు సర్వీస్ పైనే ఆధారపడి ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్తున్న తాము, బస్సు ఆపకపోతే పాఠశాలకు హాజరయ్యేది ఎలా? అని మండలంలోని కాకరపాడుకు చెందిన పలువురు విద్యార్థినీ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మండలంలోని కాకరపాడు నుండి సుమారు 15 మంది విద్యార్థులు ప్రతిరోజు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. నర్సీపట్నం ఆర్టీసీ డిపోకు చెందిన బూదరాళ్ల సర్వీసు వీరికి సమయానుకూలంగా ఉంది. అయితే కొంతమంది ఆర్టీసీ డ్రైవర్లు కాకరపాడులో బస్సు ఆపకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. బుధవారం బూదరాళ్ల బస్సు ఆపకపోవడంతో, బూదరాళ్ళ వెళ్లి తిరిగి వచ్చిన బస్సును ఆపి, విద్యార్థులు, తల్లిదండ్రులు కొంతసేపు నిరసన వ్యక్తం చేశారు.

## జిల్లా ప్రజల జీవితాలు వెలుగులమయం కావాలి: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,అక్టోబర్30,ప్రభాతవార్త



జిల్లా ప్రజల జీవితాలు వెలుగులమయం కావాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆకాంక్షించారు. గురువారం దీపావళి పండగ పురష్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దీపావళి పండుగ జరుపుకుంటా మని, ప్రజలందరూ చెడును వీడి మంచి వైపు పయనించి వారి జీవితాలు వెలుగులమయం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఐటిడి ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ పాడేరు ఐటిడిఐ ఫరిదిలోని ప్రజలందరూ దీపావళి వేడుకలు మంచిగా జరుపుకోవాలని, భారీ శబ్దాలు వచ్చే బాంబులు, ప్రమాదకర మందుగుండు సామాను వినియోగించకుండా పర్యావరణ హితంగా దీపావళి జరుపుకోవాలని సూచిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో చింతూరులో భారీ ర్యాలీ

### జిఓ నెం.3ను పునరుద్దరణ చేయాలని డిమాండ్

చింతూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త



జిఓ నెం.3ను పునరుద్దరణ చేయాలనీ, ఏజెన్సీలో అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఆదివాసీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం చింతూరు లో భారీ ర్యాలీ నిర్వహించారు. చింతూరు ఐటీడిఏ ను ముట్టడించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారించాలని, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ, ఏజెన్సీకి స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు అందజేశారు. ఈ ర్యాలీలో జెఏసి నాయకులు చిచ్చడి మురళి, పులి సంతోష్, సురేష్, సోడే మధు, నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెకు అందజేసిన స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి



నర్సీపట్నం, అక్టోబర్ 30,ప్రభాతవార్త

నర్సీపట్నం మునిసిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, వార్డులో నివసిస్తున్న చిటికల మోహనకృష్ణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.81,800 చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమ య సమాజం, వాటితోనే అత్యుత్తమ అభివృద్ధి సాధ్యం అని అన్నారు. కుటుంబంలో ఒకరు అనారోగ్యానికి గురైతే, కుటుంబం మొత్తం కలత చెందుతుందని ఆమె పేర్కొన్నారు. మీ కుటుంబంలో వ్యక్తి అనారో గ్యానికి గురికావడం నిజంగా బాధాకరం. ఈ సహాయం మిమ్మల్ని త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతుల్ని చేసి మీ కుటుంబసభ్యులతో ఆనందంగా జీవించేందుకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నానని ఆమె అన్నారు. మాజీ ఎంపీటీసీ కొరుప్రోలు శ్రీను, వార్డ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు నాణ్యతను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు



మాకవరపాలెం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం శెట్టిపాలెంలో జరుగుతున్న రోడ్డు పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని శెట్టిపాలెంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు జరుగుతున్న రోడ్డు పనులలో నమూనాలు సేకరించి నాణ్యత పరిశీలించారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యువి ప్రసాద్ డిప్యూటీ ఇంజనీర్ బి యర్రాపాత్రుడు జేఈఈ ఎం.వి.ఆర్ సేసయ్య శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఎర్ర జెండా

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



నక్కపల్లి మండలం ఎన్.నర్సాపురం గ్రామంలో సిపిఎం మండల ద్వితీయ మహాసభలు బుధవారం ప్రారంభమయ్యాయి. ముందుగా పార్టీ జెండాను సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం ఆవిష్కరించారు, అనంతరం ఇటీవల మరణించిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, బి.రాజేష్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.కోటేశ్వరరావు, ఎం.అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగు తున్న ధరలు గురించి పట్టించుకోవడం లేదని దీని కారణంగా పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పెరిగిన ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ధరలు పెరుగుదలకు నిరసనగా నవంబర్ నెలలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. ఎంతో వెనుకబడిఉన్న పాయకరావుపేట నియోజకవర్గం లో గల సమస్యలు పరిష్కారం చేయడానికి సిపిఎం ఈ మహాసభ లో కార్యాచరణ రూపొందించందని తెలిపారు. పేదలకు, దళితులకు,కార్మికులకు, రైతులకు సిపిఎం ఎర్రజెండా అండగా ఉంటుందని తెలిపారు. ఈ మహాసభలో నక్కపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, బి.రాము, ఎం.మహేష్ బాబు,జీ.రమణ, ఎస్.ఎర్రయ్య, ఆర్.కనక, ఆర్.దండుబాబు, వి.అప్పారావు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో ధన త్రయోదశి సామూహిక పూజలు

అనకాపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆశ్వీజ మాసం ధన త్రయోదశి సందర్భంగా ఆలయ మంటపములో సామూహిక మహిళలచే ధనలక్ష్మి పూజ ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు ధనలక్ష్మి పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో. దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ సుజాత, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దాడి జైవీర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొద్ది రోజుల్లో జగనన్న కాలనీకి మంచినీరు

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక జగనన్న కాలనీలో మంచినీటి ట్యాంకు,పైప్ లైన్లు ఏర్పాటు చేసి వారం రోజుల్లో పనులు చేపడతామని దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి చెప్పారు. బుధవారం సాయంత్రం జలజీవన్ మిషన్ పీడీ శివ కేశవ్, ఆర్డబ్ల్యూఎస్ జెఈ నాగభూషణం, ఉపమాక సర్పంచ్ ప్రగడ వీరబాబు స్థలాన్ని పరిశీలించారు.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

పాడేరు,అక్టోబర్30,ప్రభాతవార్త




పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం భాగంగా బుదవారం రాత్రి పాడేరు పోలీసులు అమర వీరులకు కొవ్వొత్తులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఘన నివాళులు అర్పించారు.విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ డి.దీనబంధు,ఎస్ఐ సూర్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్లు సకాలంలో అందజేయాలి : నిర్లక్ష్యం వద్దు ఎండిఓ "దెందుకూరి"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నవంబర్ నెల కు సంబంధించిన పింఛన్లు పంపిణీ కార్యక్రమం విషయంలో ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించవద్దని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ భరోసా తో పాటు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు సంభవించకుండా శానిటేషన్ పనులు పూర్తిచేసి ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని, నీటి నిర్వహణ ప్రదేశాల్లో క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. పంచాయతీలకు సంబంధించిన పలు విషయాలను ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు పూర్తిస్థాయిలో వివరాలను పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. కార్యదర్శులు పివిపి రాజశేఖర్, నర్సింగరావు ,మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ భూలోకమాంబ అమ్మవారి పంచ రాత్రి మహోత్సవములు..

### శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పంచరాత్రుల మహోత్సవములు


అనకాపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త



పట్టణంలోని గవరపాలెం తులసి నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ భూలోకమాంబ అమ్మవారి, పాత వీధి దిమిలి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పంచరాత్రుల మహోత్సవములు గురువారం నుండి పట్టణంలో మొదలు కానున్నాయి. ఉత్తరాంధ్రలో సంచలనాత్మకమైన గత 81 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. దీపావళి రోజు నుండి నాగుల చవితి రోజు వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు ఆఖరు రోజు నాగుల చవితి రోజున భారీ స్టేజీ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తారు ఎలమంచిలి పట్టణంలోని ప్రధాన రహదారి, భారీ కట్ అవుట్‌లతో విద్యుత్ అలంకరణ సుందరముగా తీర్చిదిద్దుతున్నారు. ఉత్తరాంధ్రలో ఎంతో పేరుగాంచిన ఈ ఉత్సవాలలో అమ్మవారిని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించేందుకు ప్రజలు హాజరవుతారు. ఈ ఉత్సవాలలో విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. భూలోకమాంబ అమ్మవారు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలు వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలతో తీర్చిదిద్దారు. ఆఖరు రోజు నాగుల చవితి రోజున భారీ స్టేజ్ ప్రోగ్రామ్ లో నిర్వహిస్తున్నారు . ఈ ఉత్సవాలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఉత్సవ కమిటీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ గురువారం నాడు ప్రారంభిస్తారు. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సీఐ ధనుంజయరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## ఆకట్టుకున్న దీపావళి విద్యార్థుల నమూనా

నక్కపల్లి ,ప్రభాతవార్త



దీపావళిని పర్యావరణహితంగా జరుపుకోవాలి.. పర్యావరణాన్ని పరిరక్షించు కోవడం మనందరి భాధ్యత అని చాటి చెబుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల –గుడివాడలో జిల్లా విద్యా శాఖాధికారి వారి ఆదేశాలు మేరకు ఎస్.ఇ.సి.ఓ భాగంగా దీపావళి పర్వదినాన్ని పురస్కరించు కుని పర్యావరణహితంగా పండుగలను నిర్వహించుకోవాలని, దీపావళి రోజున బాణసంచా కాల్చడం ద్వారా ఏర్పడే పర్యావరణ కాలుష్యం, వాటి పర్యవసానాలు, తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కుంది రూపంలో నమూనాగా ఏర్పాటుకుంది. బాణాసంచా కు బదులుగా క్రొవ్వొత్తులు, నూనె ప్రమిదలు, వాటిని ఉపయోగించటం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుందని తెలియజేసారు. ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పాఠశాల విద్యార్థులతో పీ.డీ. కుందురు రాజు చేయించిన పుస్తకంతో ప్రమిద విన్యాసం చూపరులను ఆకట్టుకుంది. ఇంచార్జ్ హెచ్.ఎం. మహేశ్వరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాలక్ష్మి, శ్రీదేవి, భవాని, వ్యాయామ ఉపాధ్యాయుడు కుందురు రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేటమాలపల్లిలో... పౌర హక్కుల దినోత్సవం



గొలుగొండ అక్టోబర్ 30, ప్రభాతవార్త

భారత రాజ్యాంగాన్ని అనుసరించి ప్రతి పౌరుడు తనకు కల్పించిన హక్కులను సక్రమమైన మార్గంలో వినియోగించుకోవాలని ఆర్ఐ నాగరాజు అన్నారు. గొలుగొండ పంచాయితీ శివారు పేట మాలపల్లిలో ఏర్పాటుచేసిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతూ యువత సక్రమమైన మార్గం ఎంచుకొని రంగా అందిస్తున్న సేవలను అనుసరించి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. వివక్షత లేని సమాజమే రాజ్యాంగం ముఖ్య ఉద్దేశం అని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. అసంఘిక కార్యక్రమాలకు యువత వెంపర్లాడవద్దని పెద్దలకు మార్గంగా నిలిచి మంచి సమాజం నిర్మాణానికి పిల్లల కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చైన్లు, డివిఎంసి కమిటీ సభ్యులు చిట్ల చలపతి, ఏఎస్ఐ దేవుడు, ఎయిమ్ సభ్యులు వీరబాబు స్థానిక పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంటల లక్ష్యాలను పూర్తి చేయాలి : ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త



ఇంకుడు గుంటల లక్ష్యాలను డిసెంబరు నెలాఖ రుకు పూర్తి చేయాలని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వర రావు ఉపాధిహామీ క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. బుధవారం ఉపాధిహామీ కార్యాలయంలో వారాంతపు ఉపాధి హామీ పనులు ప్రగతిపై సమీక్షా సమా వేశం ఏ. పి.ఓ సురేష్ కుమార్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వేతనదారులు సంఖ్యను పెంచాలని, మినీ అమృత సరోవర్ ల పనులు పూర్తి చేయాలన్నారు. ఏ.పి.ఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధిహామీ ద్వారా గడ్డి పెంపక రైతులను గుర్తించాలన్నారు. గోకులాలు పూర్తి కావాలన్నారు. ఏడు రిజిస్టర్లులో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈసమావేశంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు ఏ. పి..ఓ సురేష్ కుమార్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రాజబాబు, టి.ఏ. లు దుర్గా శ్రీను, తులసి తేజస్వని, రామ శ్రీను, వీర వరలక్ష్మి, లోవ కుమారి, రామలక్ష్మి, రాజబాబు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## మత్స్యకార నాయకులతో హెూంమంత్రి "అనిత"

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మండలంలోని ఉన్న మత్స్యకార సంఘ నాయకులతో బుధవారం రాత్రి సమావేశం అయ్యారు. కొద్ది రోజుల్లో జరగబోతున్న మండలంలోని ఉద్దండ పురం, దొండవాక గ్రామ మత్స్యకార సొసైటీ ఎన్నికల విషయమై చర్చించారు. ఎన్నికల్లో రెండు సొసైటీలు టిడిపి ఖాతాలోకి రావాలని ఆదేశించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తోపాటు కురం దాసు నూకరాజు, మత్స్యకార నాయకులు మెరుగు నాగేశ్వరరావు, దేవుళ్ళు, గోసల చిన్న తాతారావు, పిక్కి కొర్లయ్య, తదితరులు ఉన్నారు.

## కిడ్నీ బాధితునికి రూ.5వేలు జే.కే.సిటి ట్రస్ట్ వితరణ

చింతూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త



కూనవరం మండలం భీమవరం గ్రామానికి చెందిన వెంకటకృష్ణయ్య అనే వ్యక్తికి కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా ఆ కుటుంబం ఇబ్బందులకు గురి అవుతున్న విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ బుధవారం తన ఆసుపత్రికి వచ్చిన కిడ్నీ బాధితుడికి వెంకట కృష్ణయ్య దంపతులకు 5000 రూపాయల నగదును అందజేశారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కుటుంబం గడిచేందుకు ఇబ్బందిగా పడుకున్నందుకుగాను తనవంతు సహాయంగా సహాయం అందజేయడం జరిగిందని ఉచితంగా ఆయుర్వేద మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రియాజ్. భవాని తదితరులు పాల్గొన్నారు.

## అడవి నక్కల దాడిలో... ఇద్దరకు గాయాలు

గొలుగొండ అక్టోబర్ 30, ప్రభాతవార్త



ఏఎల్ పురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై అడవి నక్కలు దాడి చేసి గాయపరిచాయి. కృష్ణాదేవిపేట సమీపంలో ఈ దాడి జరిగిందని గాయపడిన లగుడు కొండబాబు, మాకిరెడ్డి రాము తెలిపారు. ప్రాథమిక వైద్యం నిమిత్తం కృష్ణ దేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందించారు. ఈ సమాచారం తెలుసుకున్న ఏ ఎల్ పురం సర్పంచ్ లోచుల సుజాత గ్రామంలో ముందస్తు హెచ్చరికలు చేయించారు. అడవి నక్కలు గ్రామంలో ప్రజలు,పంట పొలాలు వెంట తిరుగుతున్నాయని రైతుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే నక్కల సంచారంపై అధికారులకు కూడా సమాచారం ఇచ్చామని సర్పంచ్ తెలిపారు.



## ఘనంగా సర్దార్ వల్లభాయ్ జన్మదిన వేడుకలు

మాకవరపాలెం అక్టోబర్30, ప్రభాతవార్త

స్వతంత్ర భారతావనిలో 552సంస్థానాలను విలీనం చేసిన ధీరుడు సర్దార్ వల్లాభాయ్ పటేల్ అని తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రాము అన్నారు. ఈ మేరకు బుధవారం ఒకరోజు ముందుగా పాఠశాలలో మాజీ ఉపప్రధాని జన్మదిన వేడుకలు విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు. సర్దార్ జన్మదిన సందర్భంగా నారాయణరావు అనే ఉపాధ్యాయుడు సర్దార్ పటేల్ వేషధారణలో విద్యార్థులకు పటేల్ పట్ల అవగాహన కలిగించారు. సందర్భంగా ఉపాధ్యాయుడు రాము మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని జాతీయ ఐక్యత దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబరు 31వ తేదీన పటేల్ పుట్టినరోజును జాతీయ ఐక్యత దినోత్సవం గా జరుపుకుంటారని విద్యార్థులకు తెలియజేశారు. వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర సమరయోధుడిగా గుర్తించిన భారత ప్రభుత్వం గుజరాత్ రాష్ట్రంలోని నర్మదా నదీ తీరాన 182 మీటర్ల ఎత్తులో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ప్రతిష్టించినట్లు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వన్వంతరి జయంతి కార్యక్రమం.. మధురవాడ ఆయుష్ విభాగం వైద్యాధికారి డా.సుమ

మధురవాడ, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఆయుష్ విభాగం వైద్యాధికారిణి డాక్టర్ సుమ 9వ జాతీయ ఆయుర్వేధ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొనిభగవాన్ ధన్వంతరి జయంతి కార్యక్రమాన్ని డా.సుమ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేద 5వేల సంవత్సరాల చరిత్ర వుందని దీనికి భగవానుడు ధన్వంతరి అని తెలిపారు. గతం వారం రోజులుగా కళాశాలలు ప్రభుత్వకార్యాలయాల్లో ఆరోగ్య శిబిరాలను , ఆయుర్వేదంపై ప్రజల్లో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయుర్వేధ మందులవాడగా ఆయుర్వేధం అంటే ఏమిటి, మందు మొక్కలు వలన ఉపయోగాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో 126వైద్యశాలలను ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ వెల్‌నెస్ సెంటర్లుగా ఉన్నతీకరించారని అందులో భాగంగా మన విశాఖ జిల్లాల్లో మధురవాడవైద్యశాలను కూడా ఆయుష్మాన్‌ఆరోగ్య మందిరంగా పేర్కొన్నారు. సయాటికా, రుమటుయడ్ ఆర్థ్రైటిస్ వంటి వ్యాధులు మధురవాడా అయుర్వేద డిస్పెన్సరీలో ఉచితంగా చికిత్స తో పాటు మందులను కూడా ఉచితంగా ఇస్తారని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంతో... వరి పంటలో తెగుళ్ల నివారణ : ఏవో కే సుధారాణి

గొలుగొండ అక్టోబర్ 30 ప్రభాతవార్త



రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని తద్వారా సాగులో తక్కువ ఖర్చుతో చీడపీడల నివారణ సాధ్యమని మండల వ్యవసాయ అధికారిని కె సుధారాణి అన్నారు. కుమారపురంలో నిర్వహించిన పొలంపిస్తుంది కార్యక్రమంలో వరి పైరుపై ఆశించిన సుడిదోమ నివారణకు ప్రకృతి వ్యవసాయంపై వివరించారు. తూటికాడలతో చుడుదామ నివా రణకు కషాయం తయారీ విధానాన్ని చేసి చూపించారు. ఏవో మాట్లాడుతూ వరి పంటకు చుడిదోమవచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున చెస్ అనే మందు ఒక లీటరునీటిలోక 0.6మందును కలిపి పిచికారి చేయాలన్నారు. తద్వారా చుడు దోమ వ్యాప్తిని నివారించి పంటను కాపాడుకోవచ్చు ఉన్నారు. పంటల ఈ క్రాఫ్టను ప్రతి ఒక్కరు నమోదు చేయించుకోవాలని,ఈక్రాఫ్ ద్వారానే పండిన పంటను కొనుగోలు చేసే అవకాశం ఉందని రైతులకు తెలిపారు. పిఎం కిసాన్ అందని రైతులు నగదు కోసం బయోమెట్రిక్ చేయించుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ పుస్తకంతో గ్రామ సచివాలయలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్దకు వెళ్లాలన్నారు. మాస్టర్ ట్రైనర్ ఎంటి వరలక్ష్మి ఐసిఆర్‌పి వి సత్యవతి వెటర్నరీ అసిస్టెంట్ జోగేంద్ర,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న, కూటమి నాయకులు సేనాపతి వరహాలు బాబు, రేగుబళ్ళ సాంబశివ, పోలిశెట్టి సత్యనారాయణ పల్లా రాజబాబు రైతులు పాల్గొన్నారు.

## నేడు కొవ్వొత్తులతో ర్యాలీ

రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల కేంద్రంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలులో భాగంగా గురువారం ఉదయం ఐక్యతా ర్యాలీ, సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీని సి.ఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాజవొమ్మంగి ఎస్.ఐ నరసింహమూర్తి తెలిపారు.



## కూలిన తాటాకు ఇల్లు

గొలుగొండ అక్టోబర్ 30, ప్రభాతవార్త

మండలంలో మంగళవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి పాత కృష్ణాదేవిపేటలో తాటాకు ఇల్లు కుప్పకూలింది. భారీ వర్షం కొరవడంతో మట్టి గోడలు కావడంతో తాటాకు ఇల్లు రాత్రి సమయంలో కూలిపోయిందని బాధితురాలు జిల్లెడబూడి సింహాచలం తెలిపారు. తనకు వేరే ఆధారం లేదని ఉంటున్న ఇల్లు కూడా కూలిపోవడంతో నిరాశరాలయ్యానని ఆవేదన చెందారు. అధికారులు గుర్తించి ప్రభుత్వం ద్వారా తన ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## ఏ.పి.ఆర్ కళాశాల ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్‌గా సుబ్రమణ్యం

రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ఏ. పి.గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ గా సుబ్రమణ్యం బుధవారం విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ పనిచేసిన ప్రిన్సిపాల్ సలోమీ అక్రమంగా 34 బస్తాలు బియ్యం నిల్వ ఉంచిన విషయంలో సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కె.సింహాచలం ఆదేశాలతో సలోమి నుండి బాధ్యతలను సుబ్రమణ్యం. తీసుకున్నారు.

## ఫైర్ సేఫ్టీ నిబంధనలు మేరకే షాపులు నిర్వహణ



నర్సీపట్నం, అక్టోబర్ 30,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నంలోని దీపావళి మందు గుండు సామాన్లు 36 మందికి అనుమతులు మంజూరు చేశారు పెద్ద చెరువు వద్ద గట్టుపైన 36 షాపులు ఏర్పాటు చేసుకోవడం జరిగింది.నర్సీపట్నం టౌన్ సిఐ గోవిందరాజులు టౌన్ ఎస్ఐ ఉమామహేశ్వర రావు మరియు అగ్నిమాపక అధికారి అప్పలస్వామి దగ్గర ఉండి ఫైర్ అవుట్ పోస్ట్ పెట్టారు .ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఏర్పాటు చేశారు .నర్సీపట్నం పోలీసు వారు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నర్సీపట్నం టౌన్ సిఐ గోవిందరావు మాట్లాడుతూ ప్రజలందరూ కూడా దీపావళి జాగ్రత్తలు తీసుకుంటూ టపాసులు కాల్చుకోవాలని లైసెన్స్ షాపులు వద్ద మాత్రమే దీపావళి సామాన్లు కొనుగోలు చేయాలని ఆయన అన్నారు.ఫైర్ సేఫ్టీ అధికారి అప్పలస్వామి మాట్లాడుతూ ఫైర్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసి తమ సిబ్బందితో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని నేడు రేపు వాటర్ ట్యాంకులు కూడా దగ్గరగా పెట్టి ఎటువంటి అవాంఛనీయ జరగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసామని ఆయన అన్నారు.



## పాఠశాలను యం.ఇ.ఓ తనిఖీ

రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త

ఎర్రంపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను బుధవారం మండల విద్యాధికారి టి.సూరయ్యరెడ్డి ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని చూసారు. విద్యార్థుల పఠనాశక్తిని పరిశీలించారు. యం.ఇ.ఓ టి.సూరయ్య రెడ్డి, ప్రదానోపాధ్యాయురాలు జి.సువర్ణ మణి పాల్గొన్నారు..

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ ఇన్చార్జ్ డా.గంగులయ్య

పాడేరు,అక్టోబర్30, ప్రభాతవార్త



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను విశాఖపట్నం విమానాశ్రయంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి నాదేండ్లకు పూల బొకెను అందజేసి స్వాగతం పలికారు.అల్లూరి జిల్లా లో నెలకొని ఉన్న పలు అంశాలపై మంత్రికి గంగులయ్య వివరించారు.

## దీపావళి బాణసంచా దుకాణాల వద్ద సందడి

రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త

బుధవారం సాయంత్రం దీపావళి సందడి మొదలయింది. రాజవొమ్మంగి, జడ్డంగి గ్రామాల్లో దీపావళి బాణసంచా దుకాణాలు వెలసాయి. సామాగ్రిని కొనుగోలు చేయడానికి జనసందోహంతో పండుగ ఒకరోజు ముందే వచ్చినట్లుగా ఉంది. రకరకాల బాణసంచా సామాగ్రితో ఆకర్షణీయంగా దుకాణాలు ఉన్నాయి.

## పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ

అనకాపల్లి, అక్టోబర్ 30, ప్రభాత వార్త



పోలీసు అమరవీరుల సంస్మరణ దినంను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో వివిధ కార్యక్రమాలు జిల్లా పోలీసులు నిర్వహించారు.సాయంత్రం అనకాపల్లి పట్టణం, రింగ్ రోడ్డు జంక్షన్ నుండి పెరుగు బజార్ వరకు పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ వారికి సంఘీభావం తెలుపుతూ, కొవ్వొత్తుల ర్యాలీని అనకాపల్లి సబ్ డివిజన్ పోలీసులు ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని అనకాపల్లి సబ్ డివిజన్ ఇంచార్జ్ డీఎస్పీ బి.అప్పారావు ప్రారంభించి, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. కొవ్వొత్తుల ర్యాలీ లో పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఉట్టి పడే విధంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీసు అమరవీరులకు జేజేలు, జోహార్లు పలుకుతూ "జయహెూ పోలీస్ అన్నా! "అనే నినాదాలు చేస్తూ విజయవంతంగా ర్యాలీ పూర్తయింది. ఇంతటితో ఈ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు-2024 దిగ్విజయంగా పూర్తయ్యాయి.ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, రూరల్ సర్కిల్ సీఐ అశోక్ కుమార్, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ, చోడవరం ఇన్స్పెక్టర్ అప్పలరాజు, ఎస్సైలు వి.సత్యనారాయణ, డి.శేఖరం, డి.ఈశ్వరరావు, మహమ్మద్ ఆలి షరీఫ్, ఎ.వెంకటేశ్వరరావు, ఏఎస్ఐ మణికుమారి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు స్వామి వారి తిరువీధి సేవ

(నక్కపల్లి, ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామం లో గరుడాద్రి పర్వతంపై వేంచేసి ఉన్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నరకచతుర్దశి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను రాజాధి రాజ వాహనంపై అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా ఆలయంలో ఉదయం, సాయంత్రం నిత్య కార్యక్రమాలు యదావిధిగా జరుగుతాయి. అనంతరం శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులతోనూ నరక చతుర్దశి ఉత్సవంలో భాగంగా నరకాసురుని గడ్డి బొమ్మతోనూ గ్రామ తిరువీధి సేవ అనంతరం నరకాసుర వధలో భాగంగా దహనం కార్యక్రమం నిర్వహించారు.

## వైఎస్సార్ పార్టీకి మేము వ్యతిరేకం కాదు... పార్టీలోనే కొనసాగుతాం

### 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ

ఆరిలోవ, అక్టోబర్ 30, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మేము వ్యతిరేకం కాదని, పార్టీ వీడే ప్రసక్తే లేదని 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆరిలోవ వైసీపీ కార్యలయంలో విలేఖర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా పేదప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారని, ఆయన ఎంతో ప్రతిష్టాత్మకంగా స్థాపించిన పార్టీ వైఎస్సార్ పార్టీ అని, మేము వార్డు ప్రజలు మన్ననలు పొంది వైఎస్సార్ పార్టీలోనే కార్పొరేటర్ గెలిచి ప్రజలకు సేవలు అందిస్తున్నామని, మేము ఏ పార్టీలోకి వెళ్లే ఆలోచన లేదని, అదేవిధంగా పార్టీని విడిచే ప్రసక్తే లేదని సునీతసత్యనారాయణ తెలిపారు. ఈ మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీలోకి వెళ్తున్నామని వచ్చిన వార్తలు అవాస్తవమని అన్నారు. మేము ఈ రోజున కార్పొరేటర్‌గా హోదలో ఉన్నామంటే అది జగన్మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి మాత్రమే కారణమని, వాళ్లకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే వెలగపూడికి వినతి

ఆరిలోవ, అక్టోబర్ 30, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురం గ్రామ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు బుధవారం గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణాబాబుకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సీసీ రోడ్లు, ఇంటి పన్నులు, కరెంటు మీటర్లు అదే విధంగా స్మశానవాటిక చుట్టు ప్రహరీ గోడ నిర్మించాలని వినతిపత్రం ద్వారా ఎమ్మెల్యేకు తెలియజేశారు. గ్రామంలో సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తొందరిలోనే సమస్యలన్నీటిని పరిష్కరిస్తానని సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు. గ్రామ అధ్యక్షులు వంకర బాబురావు, గౌరవ అధ్యక్షులు కాకర గోవింద్, కాంద్రేగుల వెంకటేశ్వరరావు, మరువాడ చిన్నారావుతో పాటు సభ్యులు కలిసి ఎమ్మెల్యేకు దీపావళి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు.

## కూనవరం అటవీ రేంజ్ పరిధిలో పెద్దపులి సంచారం..!

### - ఒకేరోజు రెండు పశువులను హాతమార్చిన పులి - భయంతో భీతిల్లుతున్న గిరిజనగ్రామాల ప్రజలు

కూనవరం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా కూనవరం మండలం బోదునూరు పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తూ బుధవారం రోజున రెండు పశువులపై దాడి చేసి హత మార్చడం జరిగింది. దీంతో సమీప గిరిజన గ్రామాల ప్రజలు భయంతో భీతిల్లుతున్నారు. బోదు నూరు గ్రామ రైతులైన సోడి శ్రీను, తుష్టి జోగయ్యలకు చెందిన ఎద్దులపై దాడి చేసి చంపి వేయడం జరిగింది. మృతిచెందిన పశువులను అటవీ శాఖాధికారులు పరిశీలించి ధృవీకరించడం జరిగింది. ఇందుకు సంబంధించి పూర్తిస్థాయి నిబంధనల ప్రకారం ఆ రైతులకు నష్ట పరిహారాన్ని అందజేయడం జరుగుతుందని డిఎఫ్ఓ తెలిపినట్లు స్థానిక అటవీ శాఖాధికారులు పేర్కొన్నారు. గత 16 రోజులుగా రేంజ్ పరిధిలో పులి సంచరిస్తుండటంతో దాని ఆవాసానికి తరలించేందుకు అటవీ శాఖాధికారులు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తునే ఉన్నారు. అడవిలో కెమెరా ట్రాప్‌లతో దాని కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం కూడా జరిగింది. ఇప్పుడు గిరిజన గ్రామాల సమీపంలోనే సంచరిస్తుంది. దీంతో మండల పరిధిలోని పోలగూడెం, బైరవపట్నం, మెట్ట రామవరం తదితర గ్రామా లకు చెందిన ప్రజలు పులి సంచారంపై ఆందోళనలు చెందుతున్నారు. గిరిజన గ్రామాల ప్రజలు నిత్యం కూలీ పనుల కోసం సమీప గ్రామాలకు వెళ్లి రావడం జరుగుతుంది. ఏది ఏమైనా పెద్ద పులి సంచారం భయంతో మండల ప్రజలు సైతం భీతిల్లుతున్నారు.

# 2న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు రాక

### కొత్తవలస మండలం దెందేరులో పర్యటించనున్న సిఎం చంద్రబాబు -రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు మరమ్మతులకు ఇక్కడినుంచే శ్రీకారం



కొత్తవలస, అక్టోబర్ 30, ప్రభాతవార్త

నవంబర్ 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాలో పర్యటించనున్నారు. గత ఐదేళ్లలో తీవ్రంగా దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులను ఆయన జిల్లానుంచి ప్రారంభించ నున్నారు. దీనిలో భాగంగా ఆయన ఆరోజు ఉదయం 10.30 గంటలకు కొత్తవలస మండలం దెందేరు జంక్షన్ వద్ద పనులకు శ్రీకారం చుడతారు. సుమారు రూ.826 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా గోతులు పూడ్చే పనులను తమ స్వహస్తాలతో ప్రారంభిస్తారు. సిఎం పర్యటించే ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఖరారు చేసారు. ఎమ్మెల్యే లలిత కుమారి, జిల్లా ఎస్పీ, ఇతర అధికారులతో కలిసి బుధవారం శృంగవరపుకోట నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ విస్తృతంగా పర్యటించారు. పలు చోట్ల దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఎల్.కోట మండలం గోల్డ్ స్టార్ జంక్షన్, ఎస్.కోట మండలం తామరాపల్లి, కొత్తవలస మండలంలోని పలు ప్రదేశాలను పరిశీలించారు. సుమారు 13 కిలోమీటర్లు పొడవు ఉన్న కొత్తవలస - సబ్బవరం రహదారి బాగా గుంతలు పడి దెబ్బతినడంతో ఈ రోడ్డును ఖరారు చేశారు. సమీపంలోని సంతపాలెం వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అంతకుముందు శృంగవరపుకోట తాసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. సీఎం పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. రెండో తేదీన సీఎం జిల్లాలో పర్యటించనున్నారని ప్రకటించారు. రోడ్డు మరమ్మతులను ప్రారంభించిన అనంతరం ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్, నేషనల్ హైవే, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులతో సమీక్షిస్తారని, అనంతరం మీడియాతో మాట్లాడతారని వెల్లడించారు. రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిని వివరిస్తూ ఫోటో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, డీఆర్డీఏ పీడీ ఎ.కళ్యాణ చక్రవర్తి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ, ఆర్ అండ్ బి ఎస్ఈ కాంతిమతి, ఆర్డీఓ డి.కీర్తి, కోళ్ల రామప్రసాద్, గొంప కృష్ణ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

### తెలిపిన రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ -చీకటిపై "వెలుగు", చెడుపై "మంచి" విజయానికి ప్రతీక దీపావళి అని పేర్కొన్న మంత్రి -ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు నిండాలని ఆకాంక్షించిన మంత్రి శ్రీనివాస్

విజయనగరం,30అక్టోబర్, ప్రభాతవార్త

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు ప్రజలందరికీ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొలువుదీరిన నూతన ప్రభుత్వం శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో స్వర్ణాంధ్ర సాధన దిశలో రాష్ట్ర ప్రజలందరి మోములలో వెలుగులు నింపే దిశగా పయనిస్తుందని అన్నారు. ఈ దీపావళి నుండి ప్రతి ఇంట్లో దీపం 2 పథకం ద్వారా నిజమైన దీపావళి కాంతులను ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ పంచుతుందన్నారు. మతాబులు, చిచ్చుబుడ్లు, తారాజువ్వల వెలుగు జిలుగులతో, దీపాల కాంతితో, సిరసంపదలతో ఈ దీపావళి ప్రతి ఇంట వెలుగులు నింపాలని, జీవితాలలో సిరిసంపదలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. కారు మబ్బులను దీపాల వెలుగులు పారద్రోలినట్లుగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కష్టాలు తొలగిపోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని, సరికొత్త వెలుగులతో ఉత్తరాంధ్ర ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ పండగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని మంత్రి శ్రీనివాస్ సూచించారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



విజయనగరం,30అక్టోబర్, ప్రభాతవార్త

గంట్యాడ మండలం పెద్దమజ్జిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు ప్రతి గ్రామంలో సభ్యత్వం తీసుకోవడానికి ప్రజలందరూ ఉత్సాహంతో రావడం సంతోష్కరం, అలాగే గ్రామాల్లో 60% పైగా సభ్యత నమోదు చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో నాతోపాటు క్లస్టర్ బూడి అప్పలనాయుడు యూనిట్ ఇంచార్జ్, రాజాన ప్రసాదు,, భూత్ ఇన్చార్జిలు, పార్టీ కోఆర్డినేటర్లు, మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మొదలు వారు పాల్గొన్నారు.

# సాలూరు ఎం.ఎల్.ఎస్ పాయింట్ ఆకస్మిక తనిఖీ

పార్వతీపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



సాలూరు మండల కేంద్రం లోని పౌర సరఫరాల మండల స్థాయి స్టాక్ పాయింట్ (ఎం.ఎల్.ఎస్) ను పార్వతీ పురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోశ్ శ్రీవాస్తవ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసారు. రిజిష్టరులో నమోదైన మేరకు స్టాక్ పాయింట్ లోని సరుకులను పరిశీలించారు. సకాలంలో రేషన్ సరుకులు ప్రజలకు చేరవేయాలని, అందుకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల అధికారులను పిఓ ఆదేశించారు. స్టాక్ రిజిష్టర్లు పక్కాగా ఉండాలని, అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో పౌర సరఫరాలు,రెవిన్యూ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నాప్ కేసులో నలుగురు నిందితుల అరెస్టు

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ -కిడ్నాప్ కేసు మిస్టరీని 48గంటల్లో ఛేదించిన ఎస్.కోట పోలీసులు -తక్షణమే స్పందించిన ఎస్.కోట పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



ఎస్.కోట, 30అక్టోబర్, ప్రభాతవార్త

ఎస్.కోట మండలం కొట్టాం గ్రామంలో అక్టోబరు 28న జరిగిన కిడ్నాప్ కేసులో నలుగురు నిదితులను అరెస్టు చేసినట్లుగా అక్టోబరు 30న ఎస్.కోట పోలీసు స్టేషనులో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వివరాలను వెల్లడించారు. విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం కొట్టాం గ్రామానికి చెందిన దంతులూరి వెంకట సూర్యనారాయణ రాజు అనే వ్యక్తి ఇంటికి అక్టోబరు 28న ఉదయం 5-30 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు పోలీసులమని వచ్చి, విచారణకు తమతో రావాలని బలవంతంగా కారులో తీసుకొని పోయినట్లు, అక్టోబరు 29న ఉదయం 8 గంటల సమయంలో రూ.4 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు, లేకుంటే సూర్యనారాయణ రాజుని చంపేస్తామని బెదిరించినట్లు అతని అల్లుడు కాకర్లపూడి శివ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.కోట పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అక్టోబరు 30న ఎస్.కోట పోలీసు స్టేషనులో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కేసులో కిడ్నాప్ కు పాల్పడిన విశాఖపట్నం సిటీ మధురవాడకు చెందిన (ఎ-1) కసిరెడ్డి రాజు (50 సం.లు) (ఎ-2) కసిరెడ్డి ప్రవీణ్ కుమార్ (26 సం.లు) (ఎ-3) దత్తి వెంకటేష్ (27 సం.లు) (ఎ-4) గాబు కిషోర్ (25 సం.లు) అనే నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఎ-1 కసిరెడ్డి రాజుకి కిడ్నాప్ కు గురైన దంతులూరి వెంకట సూర్యనారాయణ రాజుకు గత 20సం.ల నుండి పరిచయం ఉందని, ఆర్థికంగా బాగున్న సూర్యనారాయణను కిడ్నాప్ చేసి, బెదిరించి లక్షల్లో డబ్బు తీసుకొని, తమ ఆర్థిక అవసరాలు తీర్చుకోవాలని భావించిన కసిరెడ్డి రాజు, తన ఇద్దరు కుమారులు, మరో ఇద్దరి సహాయంతో కిడ్నాప్ వ్యూహ రచన చేశారన్నారు.వారి ప్రణాళికలో భాగంగా అక్టోబరు 28న ఉదయం కారులో కొట్టాం వచ్చి, పోలీసులమని, విచారణకు రావాలని బలవంతంగా తీసుకొని పోయినట్లు, తదుపరి రూ.4 లక్షల కొరకు డిమాండ్ చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.నిందితులు నలుగురు రెండు కారుల్లో కిడ్నాప్ చేసిన సూర్యనారాయణ రాజును తీసుకొని ఎస్.కోట వైపు వస్తుండగా, ఎస్.కోట ఎస్సై భాస్కరరావు పక్కా సమాచారంతో వారిని అరెస్టు చేసి, నేరం చేసేందుకు వినియోగించిన రెండు కార్లను సీజ్ చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడి గురించి గాలింపు చేస్తున్నామని, అతడిని కూడా త్వరలో అరెస్టు చేశామన్నారు. ఈ కేసులో త్వరితగతిన స్పందించి, కిడ్నాప్ మిస్టరీని ఛేధించిన విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్.కోట సిఐ వి.నారాయణ మూర్తి, ఎస్సైలు భాస్కరరావు, గంగరాజు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్.కోట సిఐ వి.నారాయణ మూర్తి, ఎస్సైలు భాస్కరరావు, గంగరాజు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

దీపావళి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ ఒక ప్రకటన జారీచేసారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని జరుపుకుంటారని కలెక్టర్ గుర్తుచేశారు. దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సిరి సంపదలు, విజయాలు కలగాలని, ప్రజల జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి : జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

### పర్యావరణ హితంగా దీపావళి పండుగ జరుపుకోవాలని పిలుపు



విజయనగరం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ ఒక ప్రకటన ద్వారా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమావాస్యనాటి కారు చీకటిని తొలగించడానికి, దీపాలతో వెలుగును నింపడం ఈ పండుగ సంప్రదాయమని, మనలోని అంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించాలన్నది ఈ పండుగ వెనుక ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరి జీవితాల్లో సుఖః సంతోషాలు వెల్లివిరియాలని కోరారు. పర్యావరణ హితంగా దీపావళి జరుపుకోవాలని, ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా, ప్రతీఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఛైర్మన్ సూచించారు.

# నెల్లిమర్ల నియోజక వర్గ మొత్తం ఓటర్లు 2,13,295 మంది




నెల్లిమర్ల, అక్టోబరు 30 ప్రభాతవార్త

నెల్లిమర్ల నియోజక వర్గ మొత్తం ఓటర్ల సంఖ్య 2,13,695 అని నెల్లిమర్ల తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు బుధవా రం విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని వారు తెలిపారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 1,05,674, స్త్రీ ఓటర్ల సంఖ్య 1,08,018, ట్రాన్స్ జెండర్లు 3 అని వారు పేర్కొన్నారు. ఇందులో నెల్లిమర్ల మండల మొత్తం ఓటర్ల సంఖ్య 62,209 అని వారు తెలిపారు. నెల్లిమర్ల మండలానికి సంబంధించి పురుష ఓటర్లు 30,645 మంది కాగా, స్త్రీ ఓటర్లు31,563 మంది, ట్రాన్స్ జెండర్లు ఒక్కరు అని వివరించారు. ఓటర్ల నమోదుకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు, వినతులు ఉన్నా నవంబరు 28వ తేదీ లోగా ఆయా ప్రాంతాల బూత్ లెవెల్ అధికారులకు (బి.ఎల్.ఓ) అందజేయాలని సుదర్శనరావు, జగన్నాధరావు సూచించారు. అలాగే నవంబరు 9,10,23,24 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ నాలుగు రోజులు బిఎల్ఓలు ఆయా ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారని వారు తెలిపారు.

# మార్క్ ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజుకు టిడిపి కౌన్సిలర్ల సత్కారం

నెల్లిమర్ల, అక్టోబరు 30 ప్రభాతవార్త



ఎపి మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజుకు నెల్లిమర్ల నగర పంచాయితీకి చెందిన టిడిపి కౌన్సిలర్లు బుధవారం నగర పంచాయితీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. మార్క్ ఫెడ్ ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సారిగా నెల్లిమర్ల వచ్చిన బంగార్రాజును టిడిపి కౌన్సి లర్లు దుశ్శాలువ కప్పి , పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు లెంక హైమావతి,అవనాపు సత్యనారాయణ, ముడిమంచి లక్ష్మి, మజ్జి అన్నపూర్ణ, నరవ రామలక్ష్మి, కింతాడ కళావతి, పార్టీ నాయకులు లెంక అప్పలనాయుడు, ముడిమంచి లక్ష్మణరావు,మజ్జి ఆదినారాయణ, వానపల్లి వీరభద్రరావు, బయిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, పంచాది కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగ సమస్యలను పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ ధర్నా

గజపతినగరం, అక్టోబరు 30 ప్రభాతవార్త



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ మండల కమిటి ఆద్వర్యంలో బుధవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి నుంచి ఎంఆర్ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కార్యాలయం ఎదుట ధర్నానిర్వహిం చారు. తహసీల్దార్ రత్నకుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.శిరీష మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వంత భవనం లేదని, జూనియర్ కళాశాలలో తాగు నీటి సరఫరాలేదని, మరుగుదొడ్లు కూడా లేవని తెలిపారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు మద్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై నవంబరు 6న నిర్వహించనున్న ఛలోకలెక్టరేట్ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు ఎస్.సోమేష్, మండల నాయకులు జయ, స్వాతి, లక్ష్మి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# ఈమున్సిపాలీటీకాంట్రాక్టర్లుకు అడ్డా -అధికార్లువస్తాసు

### మున్సిపల్ సర్వసబ్యసమావేశంలో సబ్యులు ధ్వజం



బొబ్బిలి:ఆక్టోబర్30ప్రభాతవార్త

బొబ్బిలి మున్సి పాలీటీలో ఎమిజరుగుతుందో ఏమోకాని మున్సి పల్ కాంట్రాక్టులతో అధికార్లు రోజంతా ఆఫీసులో గడపడం పై సబ్యులు శివాలెత్తారు. బుదవారం స్థానిక మున్సి పల్ సర్వసమావేశం లో మున్సి పల్ ఛైర్మన్ సావువెంకటమురలీకృష్ణారావు అద్యక్షతన నిర్వహించారు.మున్సి పల్అధికార్లు టీడిఆర్బాండ్లు 167 ఇచ్చారు దీనిపై ఇటీవల విజలెన్స్ అధికార్లు వచ్చి తనిఖీలు నిర్వహించారు. అధికార్లు ఏమి ఏమిచేసారో ఏమోకాని ఇది మున్సి పాటీకు చెడ్డపేరు కాదా అనిఅదికార్లును నిలదీసారు. అధికార పక్ష కౌన్సి ల్లర్ రాంబర్కి శరత్ మాట్లాడుతూ మున్సి పాలీటీలో పేదవాడు ఒకచిన్న సెడ్వేయాలంటే డబ్బు పడితేనే అనుమతులు అన్నారు.టిడిఆర్ బాండ్లుపై కమీషనర్ రామలక్ష్మి రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ తనిఖీలలో బాగంగా మన బొబ్బిలి వచ్చి తనిఖీలు నిర్వహించారని అన్నారు. చెత్తసేకరణకు అవసరమైన ట్రాక్టర్లు, వాహనాకులు టైర్లు రిప్లేస్చేయడానికి కోటేషణ్వేసామన్నాదనికి మున్సి పల్ వైస్ఛైర్మన్ చెలకాని మురలీకృష్ణరావు మాట్లాడుతూ గతంలతో టెండర్లువేసారు. ఇప్పుడు అంతవేగంగా టెండర్లుఎలా వేసారనిఅన్నారు.. మున్సి పల్ ఆపీసులో కంప్యూటర్లుతదితర పరికరాలు ఎన్నిఉన్నాయో రికార్డులు ఉండావాని అని నిలదీసారు.ప్లైఓవర్బ్రిడ్జి సుందరీకరణకు ఇటీవలే టెండర్లువేసారు. సదరు వ్యక్తిరాకపోతీమళ్ళీటెండర్లు ఎలా పిలిచారు అన్నారు.ఇక్కడ ఏమి జరుగుతొందో ఏమోకాని అధికార్లు కాంట్రాక్టర్లులన్లు బుజాను ఎక్కించుకొంటున్నారు. ఇక్కడ ఆఫీలువియాలు అంతా కాంట్రాకరట్లు చేతులోఉంది . ఇలా గైతే ఎమ్మెల్యే దృస్టిలో పెట్టి మీపై చర్యలుతీసుకొంటమాని రాంబర్కి శరత్ హెచ్చరించారు. వారి అండతోనే ఆఫీసు నడుస్తుందా అన్నిఅన్నారు.ఆపీసుకు మీకు చెడ్డపేరు తెచ్చుకొకండి అన్నారుఈకార్యక్రమంలో మున్సిల్ అధికార్లును సబకు పరిచయం చేసారు.

# అమ్ములమ్మ సేవలకు పలువురు సంతాపం



బొబ్బిలి:ఆక్టోబర్30ప్రభాతవార్త

ఇటీవల వృద్యాప్యంతో మృతిచెందిన శంబంగి అమ్ములమ్మ మృతికి పలువురు సంతాపం తెలియజేసారు. బుదవారం పక్కిగ్రామంలో విశాఖ డెయరీ సీనియర్ డెరెక్టర్ శంబంగి అమ్మ మృతికి సంతామంగా మాజీ మంత్రి బొత్స సత్నారాయణ, విజయనగరంజిల్లా వైసిపి కన్వీనర్ మజ్జిశ్రీనివాస రావు, విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆనందకుమార్, మాజీఎమ్మెల్యే అలజంగి జోగారావు,ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పనాయుడు అన్నబార్యగా శంబంగి కుంబంలో కీలక పెద్దగా కుటుంబంలో అందరు వదినమాటఅక్కడ సభ్యులు మాటగా ఉమ్మడి కుటుంబపెద్దగా గ్రామంలో ప్రజల పెద్దగా విశాఖ డెయిరీ శ్యాత డెయిరెక్టర్గా కొనసాగుతు పలుసేవా కార్యక్రమంలో తప్రతిబాపాటవాలుతో కుటుంబంను తీర్చిదిద్దారిని మాజీమంత్రి ఎమ్మెల్యే బొత్స సత్యానారాయణ కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్సి పల్ ఛైర్మన్సావువెంకట మురశీకృస్ణారావు, శంబంగి వేణుగోపాలనాయుడు,మండల అద్యక్షురాలు శంబంగిలక్ష్మి, కుమారులు సుగుణాకర్ నాగేశ్వరావు,తదిరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ లోకం, మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు వాగ్వాదం

### ఆగ్రహంతో సమావేశం నుంచి వెళ్లిపోయిన ఎంఎల్ఏ - రగడగా మారిన నగర పంచాయితీ సాధారణ కౌన్సిల్ సమావేశం



నెల్లిమర్ల,అక్టోబరు 30 ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయితీ సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఎంఎల్ఏ లోకం నాగమాధవి, టిడిపి నియోజక వర్గ ఇన్చార్జ్, ఎపి మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో ఎంఎల్ఏ లోకం నాగమాధవి మధ్య లోనే సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. కూటమి పార్టీలకు చెందిన ఇద్దరు నేతల మధ్య తీవ్ర స్థాయిలో జరిగిన ఈ ఘర్షణ జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లిమర్ల నగర పంచాయితీకి సంబంధించి బుధవారం ఏర్పాటు చేసిన నెలవార్టీ సాధారణ సమావేశాన్ని కమీషనర్ కె.అప్పలరాజు ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి చైర్పర్సన్ బంగారు సరోజినితో పాటు ఎంఎల్ఏ లోకం నాగమాధవి, ఎపి మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు , కౌన్సిలర్లు హాజరయ్యారు. వేదికపై ఆ ముగ్గురు కూర్చుండగా వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు, సభ్యులు, కమీషనర్ తో పాటు వివిధ శాఖల అధికారులు వేదికకు ఎదురుగా కూర్చున్నారు. ఎజెండాలోని అంశాల వారీగా చర్చ ప్రారంభమయింది. తొలి చర్చ నగర పంచాయితీలోవీధి లైట్ల సమస్య పై ప్రారంభమయింది. ఈ చర్చ జరుగుతుండగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెబుతున్నారు. ఈ క్రమంలో వేదిక పై ఉన్న కర్రోతు బంగార్రాజు జోక్యం చేసుకుని నగరపంచాయితీలో మొత్తం వీధి స్థంభాలు ఎన్ని, ఎన్ని మరమ్మత్తుకు గురయ్యాయి. ఎన్ని రోజుల్లో సమస్యలను పరిష్కరించగలము ? అనే విషయాలపై స్పష్టమైన సమాధానాలను సభ్యులకు తెలపాలని సూచించారు. దీంతో ఎంఎల్ఏ లోకం నాగమాధవి జోక్యం చేసుకుని నగర పంచాయితీలో ఆర్దిక సమస్యలు ఉన్నామని, వాస్తవ పరిస్థితులను తాను చెబుతానని, మీరు ఆగాలని బంగార్రాజును సూచిస్తూ అన్నారు. దీనికి ఆగ్రహించిన బంగార్రాజు సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని, ప్రతి సమస్యలో మీరు జోక్యం చేసుకుని సమీక్ష చేయడమేంటని ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఎంఎల్ఏ లోకం నాగమాధవి అసలు మీకు ఈ సమావేశానికి సంబంధించి ఇన్విటేషన్ (ఆహ్వానం) లేదని ఎలా వచ్చారని, ఏంటి సంబంధమని ప్రశ్నించారు. నా ఆహ్వానంపై మీరు ప్రశ్నించడమేమిటని, తనకు అహ్వానం లేకుండా తాను రాలేదని, చైర్పర్సన్, కమీషనర్ ఆహ్వాన నోటీసు ఇస్తేనే తాను వచ్చానని గట్టిగా బదులిచ్చారు.దీంతో ఘర్షణ తీవ్ర స్థాయి కి చేరడంతో ఆమె వెంటనే లేచి నిలబడి సమావేశాన్ని రద్దు చేసేయాలని చైర్పర్సన్కు సూచిస్తూ వేదిక దిగి వెళ్లిపోయారు. ఎంఎల్ఏ సూచనను పట్టించుకోకుండా చైర్పర్సన్ బంగారు సరోజినిని సమావేశాన్ని యదావిదిగా కొనసాగించారు. ఎజెండాలోని మిగిలిన అంశాలను చర్చించి ఆమోదించారు. ఎంఎల్ఏ నాగమాధవి సమావేశం నుంచి ఆగ్రహంతో అలక బూని వేదిక దిగి వెళ్లిపోయిన పరిస్థితుల్లో ముందు పరిణామాలు ఎలా మారుతాయో చూడాల్సి ఉంది.

# డిఇఓ ఆకస్మిక సందర్శన

గజపతినగరం, అక్టోబరు 30 ప్రభాతవార్త



జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యాల నాయుడు బుధవరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. స్కూల్ ప్రార్ధన సమయంలో హాజరైన విద్యార్థులకు చదువు పట్ల ప్రేరణ కలిగించే విషయాలను బోధిస్తూ పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందితో మాట్లాడారు. పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు ఎస్.విమలమ్మ, సాయి చక్రధర్, పాఠశాల ప్రధానోపాద్యాయుడు ఎం.వెంకటేశ్వరరావు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వరి పంట తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

గజపతినగరం, అక్టోబరు 30 ప్రభాతవార్త

వరి పంటలో సుడిదోమ, కాటుక తెగులు తదితర తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు సూచించారు. మండలంలోని కొత్త బగ్గాం గ్రామంలో బుధవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. వరి పంట పొలాలను పరిశీలించారు. తెగుళ్ల గురించి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. దశపర్ని కషాయం,తటికాడ కషాయం, జిల్లేడు ఆకుల కషాయంలతో కూడా ప్రయోజనం ఉంటుందని అన్నారు. రబీ అపరాలు పంటతో పాటు రాగి పంటను కూడా సాగు చేయడం వల్ల అధిక నికర ఆదాయం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ మహారాజన్, మండల వ్యవసాయాధికారి ధనలక్ష్మి, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న మహిళకు చేయూత

కవిటి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



కవిటి మండపం వీధిలో ఉన్న పొల్లాయి మండల విఘ్నేష్ కుమార్తె కుమారి కడుపులో కాయ తయారై ఆ కాయ క్యాన్సర్ రూపంలో ఉందని తెలుసుకుని, అంతే కాకుండా గర్భసంచి కూడా తొలగించడం జరిగిందని తెలుసుకుని గ్రామ అభివృద్ధి సంఘం ఆ పేద వ్యాధి బాధితురాలికి 26వేలు రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ వ్యాధి బాధితురాలికి ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఉన్నారు. ఈ సహాయ కార్యక్రమంలో పూడి లక్ష్మణరావు, పాండవ శేఖర్, ఆరంగి మధు, పొల్లాయి లక్ష్మణమూర్తి, పొల్లాయి ఉమా, ఆరంగిరాజు, బెందాళం సురేష్, తెప్పల మోహనరావు, పొల్లాయి సింహాచలం, మొగిలిపురి నాగేశ్వరరావు, మొగిలిపురి సీతారాం, గొరకల రామారావు, తెప్పల దశరధ, పొల్లాయి ఉమాపతి, పొల్లాయి ఢిల్లేశ్వరి, మరియు సభ్యులు పాల్గొన్నారు. ఈ ఆర్థిక సహాయం ఆ ఇద్దరు పిల్లలకు అందజేయడం జరిగింది.

## మహాలక్ష్మి అమ్మవారి పాదాలు తాకిన సూర్యకిరణాలు

కంచిలి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



ప్రతిఏటా కార్తీకమాసంలో మహాలక్ష్మీ అమ్మవారి మూలవిరాట్ పాదాలను సూర్యకిరణాలు తాకడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కంచిలి మండలం కర్తలి గ్రామంలో కొలువైన మహాలక్ష్మి అమ్మవారు ఈ చుట్టుప్రక్కల ప్రాంతాలకు చెందిన భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే మహాతల్లి. అందుకే ఈ చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలంతా ఈ అమ్మవారిని భక్తి పరవశంతో కొలుస్తుంటారు. ప్రతి ఏటా కార్తీకమాసంలో వాతావరణం అనుకూలిస్తే సూర్యకిరణాలు నేరుగా అమ్మవారి మూలవిరాట్ యొక్క పాదాలను తాకుతుంది. బుధవారం ఉదయం 6.42 నిమిషాలకు అమ్మవారి పాదాలను తాకింది. ఇది చూడటానికి చుట్టుప్రక్కల నుంచి భక్తులంతా వందలాదిగా తరలి వచ్చి పారవశ్యంతో మునుగుతారు. బుధవారం గ్రామానికి చెందిన వాసాల రమేష్ తన సెల్‌ఫోన్‌తో దృశ్యాన్ని బంధించారు.

## దేశం పార్టీ హాయాంలోనే అభివృద్ధి

కంచిలి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల హాయంలోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి మాదిన రామారావు అన్నారు. బుధవారం కంచిలి మండలం జలంత్రకోట గ్రామంలో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పల్లె గ్రామాలు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం పరిపాలనలో పల్లె గ్రామాలు అభివృద్ధి లేక బోసిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జలంత్రకోట సర్పంచ్ బ్రహ్మ, సంజయ్, హరిబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్జువరంలో ధన్వంతరి జయంతి వేడుకలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



మండలంలో ఇజ్జువరం గ్రామంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఫణిమాధవి ఆధ్వర్యంలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం ధన్వంతరి జయంతి సందర్భంగా ధన్వంతరి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవీన జీవన విధానంలో ఆయుర్వేదంలో ఆరోగ్యకరమైన జీవనశైలి ఉంటుందని తెలిపారు. ఈ ఆయుర్వేద విధానంలో అనేక రకాలైన మొండి వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉంటుందని కావున అందరూ విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులో 38 మంది పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకుని వారికి కావల్సిన మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్.ఓ పద్మావతి, ఆయుష్ యోగ శిక్షకులు చంద్రశేఖర్, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా దీపావళి సంబరాలు

ఆముదాలవలస, అక్టోబర్ 30 ప్రభాతవార్త




రవీంద్రభారతి పాఠశాలలో దీపావళి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్యదీప్తుల దీపావళి. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చేపండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని, దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగణాల దీపముల వరుస దీపావళి అని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ ఎన్.వెంకటేష్ అన్నారు. ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణాసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలను, ఈ పండుగ ప్రతి ఏటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుందని దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశి అని దీన్ని నరక చతుర్దశిగా జరుపుకుంటారని సీజీఎంజీఆర్ వసంత అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల చిన్నారులు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు. చిన్నారుల వస్త్రాలంకరణ, వేషధారణలు, రంగురంగుల రంగవల్లికలు, దీపకాంతులు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

## వరి పంటలకు సస్యరక్షణ చర్యలు అవసరం : ఏఓ

ఆముదాలవలస, అక్టోబర్ 30 ప్రభాతవార్త



ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే వరి పంటలకు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. బెలమాం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఉన్న పంట పొలాలను పరిశీలించారు. వరి పంటలకు తగిన సస్యరక్షణ చర్యలు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పాటించాలని తెలిపారు. వరి పంటకు వాతావరణంలో మార్పుల వలన తెల్లదోమ, నల్లదోమ, చీడపీడలు ఆశించడంతో వాటి నివారణకు బుప్రోఫిజన్ 320 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. దీంతో పాటు వేప నూనె కూడా స్ప్రే చేయాలని తెలిపారు. అనంతరం గ్రామంలో గల రైతు సేవా కేంద్రంలో గ్రామసభను నిర్వహిచారు. రబీ సీజన్‌లో రైతులు పంటలను సాగు చేస్తే తప్పనిసరిగా బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. బీమా నమోదు వలన ప్రకృతి వైపరీత్యాలు కారణంగా పంటలకు నష్టం జరిగితే నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు టి.మాధురి, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పశువుల సంచారంపై చర్యలు తీసుకోండి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:




మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న పశువుల సంచారంపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. రోడ్లపై ఆవులు, పందులు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఇప్పటికే నోటీసులు ఇవ్వడం జరిగిందని, 2వ సారి అపరాధ రుసుం విధించి గోశాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే నాన్‌ప్లాన్ గ్రాంట్ నిధులు మిగిలిన వార్డులకు కేటాయించాలని వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య కోరారు. రత్తకన్నలో నిలిచిపోయిన పనులను కొనసాగించాలని కౌన్సిలర్ చిడిపోతు జగన్ కోరారు. స్మశానవాటిక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, స్మశానవాటిక వరకు వీధిలైట్లు వేయాలని వైస్‌చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి కోరారు. పురుషోత్తపురం రోడ్డునకు నిధులు సరిపోకపోవడంతో అదనంగా కేటాయించాలని కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ కోరారు. 8వ వార్డుకు కూడా నిధులు పెంచాలని కౌన్సిలర్ మధుమూర్తి కోరారు. స్వేచ్ఛావతి నగర్‌లో మున్సిపల్ స్థలంలో అడ్డంగా గోడ నిర్మించారని వాటిని తొలగించాలని కౌన్సిలర్ మధుమూర్తి కోరగా ఇప్పటికే నోటీసు అందించినట్లు కొత్తగా విధుల్లో చేరిన టౌన్‌ప్లానింగ్ అధికారి వినయ్‌ప్రసాద్ చెప్పారు. 11వ వార్డులో 7 రోజులుగా కొళాయి నీరు రావడం లేదని కౌన్సిలర్ ఆశి లీలారాణి అన్నారు. రోజు విడిచి రోజు నీరు అందేలాచర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జ్ ఏఈ కామేష్ చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో ప్రతి వార్డులోను వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు సరఫరా చేయాలని కౌన్సిలర్ మధుమూర్తి కోరారు. ఇనుప విద్యుత్ స్తంభాలు మార్చి సిమెంట్ స్తంభాలు వేయాలని కోరారు. ఇందిరమ్మ స్థల సమస్యను పరిష్కరించాలని కోరారు. పగటిపూట వీధిలైట్లు వెలుగుతున్నాయని కౌన్సిలర్ లీలారాణి చెప్పారు. ఇనుపస్తంభాలు మార్చాలని కోరారు. నాన్‌ప్లాన్ గ్రాంట్ నిధులు అన్ని వార్డులకు కేటాయించాలని కోరారు. సమావేశంలో నూతనంగా విధుల్లో చేరిన ఏఈ సురేష్, మేనేజర్ యాదం అప్పలస్వామి పాల్గొన్నారు.

## ఎల్ఐసి పాలసీలపై బోనస్ పెంచాలి



ఇచ్ఛాపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

ఎల్ఐసిపాలసీలపై బోనస్ పెంచాలని ఏజెంట్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. జిఎస్‌టి రద్దు చేయాలని, కమిషన్ పెంచాలని, క్లా బ్యాక్ క్లాజ్ రద్దు చేయాలని, పాదపద్ధతిలో పాలసీలు కొనసాగించాలని చెప్పారు. ఈ సమావేశంలో శ్రీనివాసరాజు, ఢిల్లేశ్వరరావు, ధర్మరాజు, దివాకర్‌రెడ్డి, తిరుపతిరావు, వెంకటరావు, గిరిబాబురెడ్డి, గోవింద, సూర్యకుమార్, సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ నుంచి హెచ్‌డిఎఫ్‌సి ట్రూ ఆవిష్కరణ

అరసవిల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ఈక్విటీ రీసెర్చ్, బ్రోకింగ్ మరియు ఫైనాన్షియల్ డిస్ట్రిబ్యూషన్‌లలో విశ్వసనీయమైన పేరుగా కంపెనీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తు చేస్తూ తన కొత్త వెల్త్ అడ్వైజర్ ఆఫర్‌ను ప్రారంభిచింది. 20 సంవత్సరాలకు పైగా స్టాక్ బ్రోకర్‌గా మరియు 5.7 మిలియన్లకు పైగా క్లయింట్లు డిజిటల్‌గా మరియు దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 250కి పైగా శాఖలలో విస్తృతంగా చేరుకోవడంతో హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ఇప్పుడు హై నెట్‌వర్త్ కోసం సమగ్ర సంపద సలహా పరిష్కారాలను అందించడానికి తన సేవా పోర్ట్ పోలియోను విస్తరిస్తోంది.

## వేరుశనగ విత్తనాలను విత్తనశుద్ధి చేసుకోవాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



రబీలో రైతులు సాగుచేసే వేరుశనగ విత్తనాలను సాఫ్ అనుమందుతో విత్తనశుద్ధి చేసుకోవాలని టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వి.తిరుమలరావు, మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్.గోవిందరావు తెలిపారు. బుధవారం మండలం చీపుర్లపాడు పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేరుశనగ విత్తనశుద్ధికి కేజీ విత్తనాలకు 3 గ్రాముల సాఫ్ మందును కలుపుకోవాలని రైతులకు సూచించారు. అలాగే రబీ సీజన్‌లో కావల్సిన విత్తనాలను నవంబర్ మొదటి వారం నుంచి రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## శుభ్రం చేసిన మంచినీటి బావి



సంతబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ పరిధిలోని తెనిగిపెంట గ్రామంలో చాలా రోజులుగా నాచు, పూడికపోయిన మంచినీటి బావిని బుధవారం శుభ్రం చేశారు. సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో ముందుగా మోటార్‌తో బావిలోని మురుగునీటిని తోడించి పూడిక తీయించారు. అనంతరం బ్లీచింగ్ చేయించి వాడుకకు సిద్ధం చేయించారు. ఈ కార్యక్రమంను సర్పంచ్ లక్ష్మి అప్పారావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మహేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఝాన్సీ, పంచాయతీ సెక్రటరీ దుంపల శ్రీనివాసరావు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. గ్రామంలో మంచినీటి బావి శుభ్రం చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## మహిళలు ఆర్థిక అక్షరాస్యత సాధించాలి

సంతబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త




మహిళలు ఆర్థిక అక్షరాస్యత సాధించాలని బ్యాంకు సేవాలు చేసుకోవాలని డీసీసీబీ డీజీఎం బసవలింగం అన్నారు. బుధవారం మండలంలోని బోరుభద్రలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తమ బ్యాంకు ద్వారా సీనియర్ సిటిజన్‌కు 10 సంవత్సరాల్లోపు పిల్లలకు ప్రత్యేక డిపాజిట్ పథకం ప్రవేశపెట్టామని దీనిపై 333 రోజులకు 7.7 శాతం ఇస్తామన్నారు. అలాగే వ్యవసాయ రుణాలు తక్కువ వడ్డీకి అందిస్తున్నామని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఉషా శాంతి, సూపర్ వైజర్ రవిచంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ పథకాలను అమలు పర్చినందుకు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

రాజాం, అక్టోబర్ 30 ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను అమలు పరిచే క్రమంలో మొదటిసారిగా మహిళలకు దీపావళి కానుకగా ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు పథకాన్ని అమలు పరిచేందుకుగాను బుధవారం స్థానికచిన్న చెరువు గట్టుపై ఉన్న మహిళలు, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేసే దిశగా అడుగులు వేయడంతో కూటమి ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందని తెలిపారు. సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, లలాగే తల్లికి వందనం, మిగతా పథకాలను అమలు పరిచే విధంగా ప్రయత్నం చేస్తామని తల్పడంతో మహిళా లోకం అంతా చంద్రబాబుకు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ విధంగా ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ప్రజల్లో ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తూ మళ్లీ 2029లో జరగబోయే ఎన్నికల్లో తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మహిళా లోకమంతా నడుం బిగించి గెలిపించే బాధ్యత తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## సివిల్ సర్వీసెస్ క్రీడలలో సత్తా చాటిన వ్యాయామ ఉపాధ్యాయులు


సీతంపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

సివిల్ సర్వీసెస్ క్రీడలలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్తా చాటారు. మన్యం జిల్లా కేంద్రంగా జరిగిన క్రీడా పోటీల్లో ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో వి.ఎ.భాస్కరరావు, 100 మీటర్ల పరుగుపందెంలో విజయం సాధించగా సవర కళ్యాణ్‌కుమార్, ఖోఖో 5, కెఎం 10 కెఎంలో గెలుపొందారు. జనార్ధనరావు డిస్కస్ జావలిన్, షాట్‌పుట్, కబాడీ, వాలీబాల్ పోటీల్లో గెలుపొందారు. టి.ఈశ్వరరావు, జావలిన్, క్రికెట్ పోటీల్లో గెలుపొందారు. బి.శైలజ షాట్‌పుట్, జావెలిన్, ప్రమీల లాంగ్ జంప్, హైజంప్‌లలో విజయకేతనం ఎగురవేశారు. నవంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు విజయవాడలో జరుగు జాతీయ పోటీలకు వీరంతా ఎంపికయ్యారు. సివిల్ సర్వీసెస్ క్రీడలలో గెలుపొంది సీతంపేట ఐటిడిఎ పేరు తెచ్చిన వీరందరికీ ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి గిరిజన సంక్షేమశాఖ డిడి అన్నదొర సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి మంగవేణి, కార్యాలయ సూపరింటెండెంట్ దేశ్ అభినందించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట చర్యలు చేపట్టండి

### వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు అధికారులకు ఆదేశం

కోటబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు పర్యటన నవంబర్ 1న ఉన్న నేపథ్యంలో పటిష్ట చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఆయన బుధవారం నిమ్మాడ తన క్యాంపుకార్యాలయం నుంచి ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్‌తో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. ఇంటింటికి మూడు సిలెండర్లు అందించే ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ పథకానికి శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో మన జిల్లా ఇచ్ఛాపురం మండల ఈదుపురం గ్రామంలో ఉచిత గ్యాస్ సిలెండర్లు పథకం ప్రారంభిచనున్న నేపథ్యంలో ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న విషయంలోను అలసత్వం కానీ, నిర్లక్ష్యం కాని వహించేందుకు వీల్లేదని అన్నారు.

## జాగ్రత్తలు పాటించి దీపావళి జరుపుకోవాలి



### దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించి దీపావళి పండుగ జరుపుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంతి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈసందర్భంగా ఆయన బుధవారం జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పండుగ అందరి జీవితాల్లోను సుఖసంతోషాలు నింపాలని, ఆనందాలు వెల్లు వెత్తాలని, కష్టాలనే చీకట్లు తొలగి వెలుగులు నిండిపోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా పర్యావరణ అనుకూల దీపావళిని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని, ప్రకృతి మనుగడకు విఘాతం కలిగించే విధంగా పండగ చేసుకోవడం ద్వారా సంస్కృతిక ప్రాధాన్యం ఇచ్చిన వారం అవుతామని అన్నారు. పండగ వేళ ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలన్న ధ్యేయంతో మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన జిల్లా ఇచ్ఛాపురం మండలం, ఈదుపురం గ్రామం నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ కార్యక్రమాన్ని ప్రారంభిచనున్నారని ఆయన తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## ఐటిడీఏ ఆస్తులకు కొరవడిన రక్షణ

సీతంపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త




ఐటీడీఏ ఆస్తులకు భద్రత లేకుండాపోయింది. ఆస్తులు కాపాడవల్సిన సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహారించడం పట్ల గిరిజనులు మండిపడుతున్నారు. ఐటీడీఏ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న కలెక్టర్ క్యాంపు కార్యాలయం గత కొంత కాలంగా వినియోగంలో లేకపోవడం దాని సంరక్షణపై అధికారులు దృష్టి సారించకపోవడంతో వాటిలో ఉన్న వస్తువులను ఆకతాయిలు అగ్గి పెట్టేశారు. దీంతో అందులో ఉన్న వస్తువులు కాలిపోయినప్పటికీ అధికారులకు తెలియని పరిస్థితి నెలకొంది. తాజాగా గిరిజన మ్యూజియంలో విలువైన వస్తువులు దొంగల పాలు అయినప్పటికి కనీసం ఐటిడిఎ అధికారులకు తెలియకపోవడం పట్ల గిరిజన సంఘం నాయకులు తప్పు పడుతున్నారు. వరుసగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నప్పటికీ అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడం ఏమిటని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే మ్యూజియంకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. ఏది ఏమైనప్పటికీ ఐటీడీఊ ఆస్తులు ఈ విధంగా అవ్వడం పట్ల అధికారులుతీరును గిరిజనులు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరుతున్నారు.

## ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

హిరమండలం, అక్టోబర్ 30 ప్రభాతవార్త



ప్రతి ఉద్యోగికి 62 సంవత్సరాలు పైబడినచో పదవీ విరమణ తప్పదని హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ పి.రాంబాబు అన్నారు. బుధవారం హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.ఈశ్వర సత్యనారాయణ పట్నాయక్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పెద్దలు ఘనంగా ప్రిన్సిపాల్ పి.ఈ.ఎస్ పట్నాయక్‌ను సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ 38 సంవత్సరాలు సుధీర్ఘంగా కళాశాలలో పని చేసి ఎందరో విద్యార్థులను ఉన్నత ఉద్యోగాల్లో కొలువులు తీర్చేలా తీర్చిదిద్దారని, వృత్తిపట్ల ఎంతో అంకితభావంతో పని చేశారని కొనియాడారు. ఇకైనా ఇంటి పట్టు ఉండి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని వారి కుటుంబ సభ్యులు ఆయనను కోరారు. సురంగి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో న్యూట్రీ గార్డెన్ : సీడీపీఓ

కొత్తూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త



గర్భిణీలు, బాలింతలు, చిన్నపిలలల ఆరోగ్య భద్రతే ప్రధానమ్న ఉద్దేశయంతో ప్రకృతి వ్యవసాయ పదధతిలో న్యూట్రి గార్దెన వేసినట్లు కొత్తూరు ఐసిడిఎస సీడీపీఓ ఉప్పాడ విమలాకుమారి అన్నారు. ఈ మేరకు బుధవారం కొత్తూరు మండలంలో గూనభద్ర గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం వద్ద కొత్తూరు సిడిపిఓ విమలాకుమారి, ఏపిసిఎన్ఎఫ్ డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఎన్ఎఫ్ఏ ముసలయ్యల ఆధ్వర్యంలో న్యూట్రి గార్డెన్ వేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ విమలాకుమారి మాట్లాడుతూ ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రంలో నాణ్యమైన పోషకాలతో కూడిన ఆహారం దొరకుతుందని అలాగే దీనితో పాటు పూర్తిగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ద్వారా పండించిన కూరగాయలు, ఆకు కూరలు తినడం వలన గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు అందించినట్లయితే వారంతా ఆరోగ్యవంతంగా ఉండి వ్యాధి నిరోధక శక్తి పెంచేందుకు ఉపయోగపడుతుందన్నారు. వీటితో పాటు రక్తహీన తగ్గించవచ్చని ఆమె అన్నారు. కావున ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రంలో ఇటువంటి న్యూట్రి గార్డెన్ వేసుకుని గర్భిణీలకు బాలింతలకు సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలతో వారందరికీ ఆరోగ్యం అందించిన వారమవుతామన్నారు. అలాగే ఎన్ఎఫ్ఏ ముసలయ్య మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు వారు జన్మనిచ్చిన వారవుతారని తద్వారా భావి తరాలకు మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రతి అంగన్వాడీ కేంద్రం ఒక వేదికగా తీర్చిదిద్దాలని ఆయన అంగన్వాడీ సిబ్బందికి ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం న్యూట్రి గార్డెన్‌లో వంగ, బెండ, టమాటో, మిరప, తుప్పచిక్కుడు, పొడవుచిక్కుడు, తోటకూర, గోంగూర, కొత్తిమీర, పాలకూర, బీర, ఆనప, ముల్లంగి, క్యారెట్ వంటి పంటలు వేయడం జరిగింది. కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ధనుంజయరావు, సీడీపీఓ విమలకుమారి, సూపర్‌వైజర్ గౌసీ బేగం, మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఎన్ఎఫ్ఏ ముసలయ్య, యూనిట్ ఇన్‌చార్జ్ రవికుమార్, అంగన్వాడీ కార్యకర్త రమణయ్య, అంగన్వాడీ ఆయా కల్యాణి, ఐసీఆర్‌పిలు ముఖలింగం, భూదేవి, బాలకృష్ణ, చిన్నాలతో పాటు పలువురు రైతులు హాజరయ్యారు.

## పాడి రైతుల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

సారవకోట, అక్టోబర్ 30 ప్రభాతవార్త



మండలం కిన్నెరవాడ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల ప్రదర్శన మరియు పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణ కోసం పాడి రైతులకు జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, వైద్యుల సూచన మేరకు సరైన సమయంలో టీకాలు వేయించి, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దేశవాళీ, హైబ్రిడ్ జాతుల పశువుల పెంపకం ద్వారా పాల దిగుబడి పెరగాలని, తద్వారా పాడి రైతులు లాభ పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ వి.జయరాజు, ఏడి లోకనాథం, డాక్టర్ సి.హెచ్.కిషోర్‌కుమార్, పశువైద్య సిబ్బంది, మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

పలాస బ్రాంచ్ (5581)
1-5-740, ఇందిరా చౌక్, పలాస-532221,
శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 8331018729.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1). శ్రీమతి జోగి ముఖి, భర్త: ప్రకాశ్ ముఖి, వెంకటేశ్వర కాలనీ, వార్డు నెం.9, పలాస కాశీబుగ్గ, పలాస మండలం, శ్రీకాకుళం-532222.
(2). శ్రీ. ప్రకాశ్ ముఖి, తండ్రి: జగ్గిలి, వెంకటేశ్వర కాలనీ, వార్డు నెం.9, పలాస కాశీబుగ్గ, పలాస మండలం, శ్రీకాకుళం-532222.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, పలాస బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/నంస్థ 1. శ్రీమతి జోగి ముఖి, భర్త: ప్రకాశ్ ముఖి, 2. శ్రీ. ప్రకాశ్ ముఖి, తండ్రి: జగ్గిలి వారిని బకాయి రూ. 3,64,671.86 (అక్షరాల మూడు లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల డెబ్బై ఒకటి రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 25.07.2024వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 16-10-2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును వార్త (తెలుగు) & ది హన్స్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.19-10-2024 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 25.07.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ.3,64,671.86 (అక్షరాల మూడు లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల డెబ్బై ఒకటి రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా (సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 19.10.2024, ప్రదేశం: పలాస — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# కెప్టెన్లు ఔట్!

## మెగా వేలంలోకి డైనమేట్స్
## స్టార్ ప్లేయర్లు వద్దంటున్న ఫ్రాంచైజీలు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 మెగా వేలానికి సమయం దగ్గరపడుతోంది. ఫ్రాంచైజీలు ఈ నెల 31, సాయంత్రం 5 గంటల లోపు తమ రిటైన్ ప్లేయర్ల లిస్ట్‌లను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు (బిసిసిఐ)కు సమర్పించాల్సి ఉంది. ఈ తరుణంలో కెప్టెన్లు, హేమాహేమీలు, టీ 20 డైనమేట్‌లు నవంబరులో జరిగే వేలంలోకి రానున్నాయి. ఇందుకు అనుగుణంగా ఐపీఎల్ వేలానికి ముందుగా ఆరు ఫ్రాంచైజీలు తమ జట్ల కెప్టెన్లను వదులుకోవాలని భావిస్తున్నాయి. ఈ జాబితాలో పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ టీమ్ కెప్టెన్ శిఖర్ ధావన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కెప్టెన్ డుప్లేసిస్, ఢిల్లీ క్యాపి టల్స్ జట్టు కెప్టెన్ రిషబ్ పంత్, కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్ రాహుల్, గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఉన్నట్లు తెలు స్తోంది. వీరిని ఆయా ఫ్రంచైజీలు వదులుకునేందుకు సిద్ధపడ్డాయి. ఈ ఆరుగులు కెప్టెన్లలో శిఖర్ ధావన్ మినహా మిగిలినవారందరూ త్వరలో జరగబోయే ఐపీఎల్ మెగా వేలంలోకి రానున్నారు. అలాగే సన్ రైజర్స్ హైదరబాద్ ఫ్రాంచైజీలో ఉన్న వాషింగ్టన్ సుందర్‌ను ఆ జట్టులో కొనసాగించే అవకాశం లేదు. అయితే రైట్ టు మ్యాచ్ కార్డు కింద సన్ రైజర్స్ హైదరబాద్ అతడిని కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ మెగా వేలంలో వీరిలో పలువురిని కోట్ల రూపాయలకు కొనుగోలు చేసేందుకు ఇతర ఫ్రాంచైజీలు కూడా సిద్ధపడుతున్నాయి. ఇక పలు ఫ్రాంచైజీలు పేరొందిన టీ20 డైనమేట్‌లు డికాక్, ఇషాన్ కిషన్, చాహల్, మ్యాక్స్‌వెల్, మిచెల్ స్టార్క్, వార్నర్, రబడా లాంటి అంతర్జాతీయ ప్లేయర్లను విడుదల చేయనున్నాయి. కాగా పలుమార్లు ఛాంపియన్‌లుగా నిలిచిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లతో పాటు, గుజరాత్ టైటాన్స్ ఏ ధరకైనా కెప్టెన్లు, టీ20 టైనమైట్లు, హేమాహేమీలైన ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి సిద్ధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అందరి కంటే ముందు మూడు జట్లూ టీమిండియా ఆలౌ రైండర్ వాషింగ్టన్ సుందర్‌ను కొనుగోలు చేసేందుకు పోటీపడుతున్నాయి. ఇక రాయల్స్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు కెప్టెన్‌గా తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని విరాట్ కోహ్లీ ఆ ఫ్రాంచైజీని కోరినట్లు సమాచారం. అయితే ఇందుకు అంగీకరించకపోతే అక్కడ నుండి బయటకు వెళ్లిపోయే అవకాశా ఉన్నాయని, వేలంలోకి వస్తే కోట్లు రూపాయలు కుమ్మరించి కొనుగోలు చేయాలని వివిధ ఫ్రాంచైజీలు ఎదురు చూస్తున్నాయి.



## బంగ్లాదేశ్‌పై దక్షిణాఫ్రికా 575 పరుగుల భారీ స్కోరు

**ఢిలీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికా భారీ స్కోర్ దిశగా దూసుకెళింది. చట్టోగ్రామ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు ఫస్ట్ ఇన్నింగ్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 144. ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 575 పరుగులు చేసింది. టోనీ డి జోర్జి 177 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 106 పరుగులు, వియాన్ ముల్డర్ 105 పరుగులతో సెంచరీ చేసి కదం తొక్కగా, డేవిడ్ బెడింగ్హమ్ 59 పరుగులు, సెణరన్ ముత్తుస్వామి 68 పరుగులు చేసి అర్ధ సెంచరీలతో రాణించాడు. టోనీ, ట్రిస్టన్‌కు టెస్టుల్లో ఇవి తొలి శతకాలు. ఇక ర్యాన్ రికెల్టన్ 12 పరుగులు, ఆడిన్ మార్క్రమ్ 33 పరుగులు చేశాడు. దీంతో దక్షిణాఫ్రికా స్కోరు 575కు చేరింది. కాగా ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా కోల్పోయిన 5 వికెట్లు బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లాం ఖాతాలోకే వెళ్లాయి. తైజుల్ కెరీర్‌లో ఇది 14వ ఐదు వికెట్ల ఘనత. అలాగే బాంగ్లాదేశ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 9 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 38 పరుగులు చేసింది.

షద్మాన్ ఇస్లామ్ ఒక్క పరుగు కూడా చేయకుండానే ఔటయ్యాడు. మహ్మదుల్ హస్సాన్ జోయ్10 పరుగుల్లోనే, జకీర్ హుస్సేన్ 2 పరుగులకు, హుసేన్ మహమూద్ 3 పరుగులతో పేలవ ప్రదర్శ న చేశారు. ప్రస్తుతం క్రీజులో మామ్మునల్ హక్ 6 పరుగులు, నజ్మత్ హుస్సేన్ శాంతో 4 పరుగులతో ప్రస్తుతం క్రీజులో ఉన్నారు.




## వన్డే ర్యాంకింగ్స్‌లో మహిళల సత్తా
### దీప్తికి రెండు, స్మృతికి నాలుగు



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుతంగా రాణించిన భారత్ మహిళా క్రికెటర్లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వన్డే ర్యాంకింగ్స్‌లో సత్తా చాటారు. ఈ మేరకు ఐసీసీ వన్డే బ్యాటింగ్, బౌలింగ్, ఆల్ రౌండర్ ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ మూడు కేటగిరీల్లోనూ టీమిండియా నుండి దీప్తి, స్మృతిలు మాత్రమే టాప్ 10లో చోటు దక్కించుకున్నారు. మూడు వన్డేల సిరీస్‌లో బంతితో మ్యాజిక్ చేసిన ఆల్ రౌండర్ దీప్తి శర్మ రెండో ర్యాంక్ సాధించింది. ఆమెకు 687 పాయింట్లు రావడంతో ఈ ర్యాంక్ వచ్చింది. ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లోనూ అదరగొడుతూ నాలుగో స్థానంలో దీప్తి నిలిచింది. ఇక ఆఖరి వన్డేలో సెంచరీతో చెలరేగిన ఓపెనర్ స్మృతి మంధాన బ్యాటింగ్ విభాగంలో నాల్గవ ర్యాంక్‌కు ఎగబాకింది. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ క్రికెటర్ నాట్ సీవర్ బ్రంట్ అగ్రస్థానం సాధించింది. టీ20 వరల్డ్ కప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ వొల్వార్డ్ రెండో స్థానంలో ఉండగా, శ్రీలంక సారధి చమరి ఆటపట్టు మూడు, స్మృతి నాలుగు స్థానాలు దక్కించుకున్నారు. కాగా ఆలౌ రౌండర్ల జాబితాలో సఫారీ క్రికెటర్ మరినే కాప్ టాప్‌లో ఉంది. విండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూయస్ రెండు స్థానంలోను, నాట్ సీవర్ బ్రంట్ మూడోస్థానంలోను, దీప్తి నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన అమేలియా కేర్ 356 పాయింట్లతో ఆరో స్థానంలో నిలిచింది. న్యూజిలాండ్‌కు ప్రపంచ కప్ కలను నిజం చేసిన కెప్టెన్ సోఫీ డెవినె ఏడో ర్యాంక్‌ను కైవసం చేసుకుంది.

**భారత్ పురుషుల జట్టుకు షాక్**

ఈసారి ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారతన పురుషుల జట్టుకు షాక్ తగిలింది. యశస్వి జైస్వాల్ మినహా మిగిలిన ప్లేయర్లు ర్యాంకులు పడిపోయాయి. బంగ్లాదేశ్‌ను చిత్తు చేయడంలో కీలక పాత్ర పోషించిన దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడ 860 పాయింట్లతో టాప్ ర్యాంక్‌కు చేరాడు. ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్ వుడ్ 847 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇప్పటి వరకూ అగ్ర స్థానంలో ఉన్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా 846 పాయింట్లతో ర్యాంకుల్లో రెండు స్థానాల కిందికి దిగజారాడు. సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 831 పాయింట్లతో రెండు ర్యాంకులను చేజార్చుకున్నాడు. యువ బ్యాటర్ యశస్వి ఒక స్థానం మెరుగుపర్చుకుని మూడో ర్యాంకుకు చేరాడు. రిషబ్ పంత్ 708 పాయింట్లతో ఐదు స్థానాలను కోల్పోయి టాప్ 10 నుండి బయటకు వెళ్లిపోయాడు. ఆలౌరౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, మెహిదీ హాషన్, షకీబ్ అల్ హాసన్, జాసన్ హోల్డర్ టాప్ 5లో కొనసాగుతున్నారు.

## 18% పెరిగిన పసిడి డిమాండ్

**ముంబై, అక్టోబరు 30:** దిగుమతి సుంకంలో కోతతో దేశంలో బంగారానికి భారీగా డిమాండ్ ఏర్పడింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో దేశ వ్యాప్తంగా పసిడి గిరాకీ 18శాతం పెరిగి 248.3 టన్నులకు చేరిందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజిసి) పేర్కొంది.

గత యేడాది ఇదే సమయానికి ఆ మొత్తం 210.2 టన్నులుగా ఉంది. పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కార ణంగా బంగా రానికి డిమాండ్ పెరిగే అవకాశం ఉండడంతో ఈ యేడాది మొత్తం బంగారం గిరాకీ 700 నుంచి 750 టన్నుల మధ్య ఉండొ చ్చని అంచనా. ధన త్రయోదశి కారణంగా గిరాకీ ఏర్పడడంతో మంగళవారం ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.300 పెరిగి రూ.81,400కు చేరు కుంది.

## 11% తగ్గిన వెల్‌స్పన్ నికరలాభం



**ముంబై, అక్టోబరు 30:** వెల్‌స్పన్ ఎంటర్‌ప్రైజెస్ నికర లాభాల్లో క్షీణత నమోదయింది. 11శాతం తగ్గి 61.56 కోట్లుగా ప్రకటించింది. జులై-సెప్టెంబరు కాలంలో అంతకుముందు ఏడాది 69.01 కోట్లు ఆర్జించిన లాభాలు ఈ ఏడాది తగ్గినట్లుఎ క్ఛేంజి ఫైలింగ్‌లో నమోదయింది. మొత్తం రాబడులు మాత్రం పెరిగాయి. 692.65 కోట్లనుంచి 837.92 కోట్లకు పెరిగాయి. వ్యయాలు కూడా 595.61 కోట్లనుంచి 736.33 కోట్లకు పెరిగాయి. కంపెనీ ఆర్డర్‌బుక్ కూడా 15,200 కోట్ల వరకూ ఉందని వివరించింది. అలాగే వెల్‌స్పన్ మిచిగాన్ వాటాను పటేల్ ఇంజినీరింగ్ నుంచి 9.99శాతం వాటాలను కొనుగోలు చేసామని, వీటి విలువ 100 కోట్లకూ ఉంటుందని కంపెనీ వివరించింది. వాటా కొనుగోలు తర్వాత వెల్‌స్పన్ మిచిగాన్‌లో మాతృసంస్థ వాటా 50.10 శాతం నుంచి 60.09శాతానికి పెరిగింది. ఈ ఏడాది నవంబరు ఏడో తేదీ నాటికి ఈ లావాదేవీ పూర్తవుతుందని అంచనా. ఇంజి నీరింగ్ కన్‌స్ట్ర క్షన్ కంపెనీగా ఉన్న మిచిగాన్ మౌలిక వనరు లు, జలవనరు ల్లో మౌలికవన రులు, మురుగు నీటి శుద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నది.




## సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని హెచ్చుతగ్గులు

**ముంబై, అక్టోబరు 30:** దీపావళి ముందు రోజు స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకులకు లోన య్యాయి. సెన్సెక్స్ 450 పాయింట్లు క్షీణిస్తే నిఫ్టీ కూడా 124 పాయింట్ల పడిపోయింది సిప్లా, శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీలు భారీగా దెబ్బతిన్నాయి. నిఫ్టీలో మిడ్‌క్యాప్ సూచి మాత్రం 287 పాయింట్లు పెరిగి 56,538 పాయిం ట్లకు చేరింది. ఫోర్స్‌మోటార్స్ షేర్లు 20శాతం పెరి గాయి. బిఎస్‌ఇలో 1.19శాతం పెరిగి 542.20కి పెరిగాయి. ఇంట్రాడేస్ కనిష్టం నుంచి కోలుకున్నాయి. అయినా చివరికి సెన్సెక్స్ 0.16 శాతం క్షీణించి 80,238.72 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది. నిఫ్టీ 50 సూచి కూడా 0.099 శాతం క్షీణించి 24,442.60 పాయింట్ల వద్ద లావాదేవీలు నిలిపివేసింది. బ్యాంక్ నిఫ్టీ సూచీలు ఎక్కువ నష్టపోయాయి. ఆటో, ఎఫ్‌ఎంసిజి, ఐటి సెక్టార్లు సూచీలు మిశ్రమంగా ఉన్నాయి. స్మాల్‌క్యాప్ సూచీల్లో అధికశాతం మిశ్రమంగానే ట్రేడ్ అయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచి స్వల్పలాభాల్లో నడిచింది. 0.01శాతం పెరిగింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచి మాత్రం 0.30శాతం పెరిగింది. ఇక నిఫ్టీ 50 సూచి బుధవారం సెషన్‌లో ప్రతికూలంగానే ముగి సింది. 24,371.45 పాయింట్లవద్ద ట్రేడింగ్‌ప్రారంభించి 95.4పాయింట్లు క్షీణించింది. నిఫ్టీ చివరకు 24,371.45 పాయింట్ల వద్ద ట్రేడిం గ్ నిలిపివేసింది. ఇకనిఫ్టీ ఫ్యూచర్స్ పరంగా 24,477.7 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ బ్యాంక్‌సూచి బుధవారం చివరకు కాలపరిమితి ముగిసే అవధికి చేరుకోడంతో ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. నాలుగువేల పాయింట్లు క్షీణించిన ఈ సూచి గతంలో ఒకదశలో 54,467 పాయింట్ల వద్దకు చేరింది. అయితే ఇన్వెస్టర్లు మాత్రం మంగళవారం మార్కెట్లు ముగిసాక వెలువడిన ఫలితాల కంపెనీలయిన మారికో, ఎంటార్ టెక్, కాంకర్, వోల్టాస్ కంపెనీలపై ఫోకస్ పెంచారు. ఎల్‌అండ్‌టి, బయోకాన్, టాటా పవర్, డాబర్ కంపెనీలు కూడా బుధవారం తమతమ ఫలితాలను వెల్లడించాయి. అయితే ట్రేడిం గ్‌లో మాత్రం మిశ్రమంగానే కనిపించింది. ఇక ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచి 0.04శాతం పెరిగితే స్మాల్‌క్యాప్ సూచి 1.54శాతంపెరిగింది. మార్కెట్ల తీరుతెన్నులు కొంత స్థిరంగానే కనిపించాయి. సూచీల్లో నిఫ్టీ మీడియా సూచీ 2.34శాతంపెరిగింది. ఎఫ్‌ఎంసిజి 0.92శ్రాతం, హెల్త్‌కేర్‌సూచి 0.30 శాతంమేర పెరిగాయి. ఇక నిఫ్టీ ఆర్థికసేవలు 1.32శాతం, వినియోగరంగ సూచి 1.17శాతం, నిఫ్టీ హెల్త్‌కేర్ 1.10శాతం సూచీలు క్షీణించాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.